అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com


అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 270 | 11-11-2025 మంగళవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00

## నేడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

- పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి
- పోలింగ్ కేంద్రాలకు తరలిన ఎన్నికల సిబ్బంది
- డ్రోన్ల ద్వారా పోలింగ్ కేంద్రాల పర్యవేక్షణ

వివరాలు 2లో..



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. మంగళవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగనుంది. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో మొత్తం 4 లక్షల 1,365 మంది ఓటర్లు ఉన్నారు. 58 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. ఎన్నికల కోసం 407 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

## విద్యారంగానికి పునాదులు వేసిన మౌలానా

### ఆజాద్ జయంతి సందర్భంగా స్మరించుకున్న రేవంత్

:భారత దేశ తొలి విద్యా శాఖ మంత్రిగా పని చేసి దేశ విద్యా రంగానికి పునాదులు వేసిన ఘనత మౌలానా అబుల్ కలాం ఆజాద్‌కే దక్కుతుందని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. మౌలానా జయంతి సందర్భంగా విద్యారంగ ప్రగతికి ఆయన చేసిన సేవలను ముఖ్యమంత్రి స్మరించుకున్నారు. మహనీయుడి జయంతి రోజునే నవంబరు 11న జాతీయ విద్యా దినోత్సవం నిర్వహించుకుంటున్నా మని చెప్పారు.

4 లో..



## ఢిల్లీ ఎర్రకోట వద్ద భారీ పేలుడు

- కారులో పేలుడు పదార్థాలను రిమోట్‌తో పేల్చివేత
- 8మంది మృతి..
- పలువురికి గాయాలు
- ఢిల్లీలో రెడ్ అలర్ట్ ప్రకటించిన పోలీసులు
- ముమ్మరంగా గాలింపు చర్యలు



4 లో..

## ఆస్పత్రికి తీసుకుని వచ్చేసరికే మృతి

### అందెశ్రీ మరణంపై గాంధీ వైద్యుల వివరణ


హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

కవి అందెశ్రీ రణపై గాంధీ వైద్యులు వివరణ ఇచ్చారు. అస్వస్థతకు గురైన ప్రముఖ కవి, రచయిత అందెశ్రీని సోమవారం ఉదయం 7.20 గంటలకు గాంధీ ఆసుపత్రికి తీసుకువచ్చారని వైద్యుడు సునీల్ కుమార్ తెలిపారు. అప్పటికే ఆయన గుండెపోటుతో చనిపోయారని చెప్పారు. 'మా దగ్గరికి వచ్చేటప్పటికే ఆయన చనిపోయి 5 లేదా 6 గంటలు అయినట్లు ఉంది. అందెశ్రీకి 15 సంవత్సరాలుగా రక్తపోటు ఉంది. దీనికి సంబంధించిన మందులను నెలరోజులుగా ఆయన వాడటం లేదని తెలిసింది. 3 రోజులుగా ఆయాసంతో బాధపడుతున్నారు. రాత్రి భోజనం చేశాక మామూలుగానే పడుకున్నారు. ఉదయం వెళ్లి చూస్తే కిందపడి ఉన్నారని కుటుంబ సభ్యులు చెప్పారని సునీల్ కుమార్ తెలిపారు.

## మాయమైన మనిషి అందెశ్రీ

- తిరిగిరాని లోకాలకు వెళ్లిన తెలంగాణ గొంతుక
- అస్వస్థతతో తెల్లవారు జామున కన్నుమూత
- తెలంగాణ గొంతుకగా పాటలతో ఉత్తేజ పరిచిన స్వరం
- తెలంగాణ గీతంగా అందెశ్రీ జయ..జయహే తెలంగాణ
- తీవ్ర విచారం వ్యక్తం చేసిన రేవంత్, కెసిఆర్, చంద్రబాబు
- పోలీస్ లాంఛనాలతో అంత్యక్రియలకు ఆదేశం

2



మనిషిన్నవాడు మాయమై పోయాడు. మానవ్వం ఉన్న చోటుకు తిరిగి రాకుండా పోయారు. పల్లె అన్నీ నేర్పిందన్న ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ కన్నుమూశారు. 64 ఏండ్ల అందెశ్రీ కొతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆదివారం రాత్రి లాలాగూడలోని తన నివాసంలో ఒక్కసారిగా కుప్పకూలి పడిపోయారు.

## మేధో ప్రపంచంలో పూడ్చలేని లోటు

2 లో..

అందెశ్రీ మృతిపై ప్రధాని మోడీ సంతాపం



2 లో..



## అందెశ్రీ మరణం తీరనిలోటు

## నేడు బీహార్‌లో రెండోదశ ఎన్నికలు

### 122 స్థానాలకు రెండో దశలో పోలింగ్

### అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సిద్ధం

పాట్నా, అక్షరకలం ప్రతినిధి

బీహార్‌లో రెండో దశ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. మొదటి దశలో 121 స్థానాల్లో పోలింగ్ జరుగగా.. మిగిలిన 122 స్థానాలకు రెండో దశలో పోలింగ్ నిర్వహించనున్నారు. ఈ దశలో మొత్తం 1302 మంది అభ్యర్థులు తమ భవితవ్యాన్ని పరీక్షించుకోనున్నారు. సుమారుగా 4 కోట్ల మంది ఓటర్లు వారి గెలుపోటములను నిర్ధారించనున్నారు. రెండో దశలో భాగంగా పశ్చిమ చంపారన్, తూర్పు చంపారన్, సీతామర్హి, మధుబని, సుపౌల్, అరేరియా, కిషన్‌గంజ్ తదితర జిల్లాల్లో పోలింగ్ జరుగనుంది. పోలింగ్ నేపథ్యంలో అధికారులు కట్టుదిట్టంగా భద్రతా ఏర్పాట్లు చేశారు.

## అత్యాధునికంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్

- శంషాబాద్ విమానాశ్రయం తరహాలో ఆధునీకరణ
- రూ.715 కోట్లతో రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులు
- స్టేషన్‌లో 26 లిఫ్టులు, 32 ఎస్కలేటర్లు ఏర్పాటు
- ఆధునీకరణ పనులను పరిశీలించిన కేంద్రమంత్రి

వివరాలు 2లో





## జూబ్లీహిల్స్‌లో విచ్చలవిడిగా మద్యం..డబ్బుల పంపిణీ

ఆధారాలతో ఇసికి ఫిర్యాదు చేసిన బిఆర్ఎస్

## ఎమ్మెల్యేల ఫిరాయింపు వ్యవహారం

### గడువులోగా విచారించని స్పీకర్

### మరోమారు సుప్రీం గడప తొక్కిన బిఆర్ఎస్

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై సుప్రీంకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలైంది. ఫిరాయింపు ఎమ్మెల్యే అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన గడువు ముగిసినా, ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఈ పిటిషన్ దాఖలు చే సింది. ఈ పిటిషన్‌ను త్వరగా విచారణకు స్వీకరించాలని అభ్యర్థించింది. ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై జూలై 31న సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయాన్ని బీఆర్ఎస్ తన పిటిషన్‌లో గుర్తుచేసింది. అక్టోబర్ 31వ తేదీ లోపు ఫిరాయింపు ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌ను ఆదేశించిందని తెలిపింది. అత్యున్నత స్థానం ఇచ్చిన గడువు ముగిసినప్పటికీ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని పిటిషన్‌లో పేర్కొంది. దీంతో ఇంకా ఫిరాయింపు నేతలు ఎమ్మెల్యేలుగానే కొనసాగుతున్నారని చెప్పింది. అందుకే మరోసారి అత్యున్నత స్థానాన్ని ఆశ్రయించాల్సి వచ్చిందని చెప్పింది. ఈ విషయంలో ప్రొసీడింగ్స్ ఆలస్యం చేస్తే.. వ్యతిరేకంగా నిర్ణయం తీసుకోవచ్చని సుప్రీంకోర్టు గతంలోనే చెప్పిందని బీఆర్ఎస్ తెలిపింది. ఇంకా ప్రొసీడింగ్స్ ఎవిడెన్స్ స్టేజిలోనే ఉన్నాయని బీఆర్ఎస్ పార్టీ తరపు న్యాయవాదులు తెలిపారు.

# నేడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

### పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి

### పోలింగ్ కేంద్రాలకు తరలిని ఎన్నికల సిబ్బంది

### డ్రోన్ల ద్వారా పోలింగ్ కేంద్రాల పర్యవేక్షణ

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. మంగళవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగనుంది. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మొత్తం 4 లక్షల 1,365 మంది ఓటర్లు ఉన్నారు. 58 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. ఎన్నికల కోసం 407 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఒక్కో పోలింగ్ కేంద్రంలో నాలుగు ఈవీఎంలను ఏర్పాటు చేశారు. కోట్ల విజయ భాస్కర్ రెడ్డి స్టేడియం నుంచి పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలను తరలింపు ప్రక్రియ మొదలైంది. సిబ్బందికి ఈవీఎంలు, పోలింగ్ సామాగ్రిని అధికారులు పంపిణీ చేస్తున్నారు. సాయంత్రం కల్లా పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలు తరలించనున్నారు. 3 వేల మంది పోలింగ్ సిబ్బంది, 2 వేల మంది పోలీసులతో కలిపి మొత్తం 5 వేల మంది పోలీసులు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల విధుల్లో ఉన్నారు. మొత్తం 407 పోలింగ్ కేంద్రాల్లో 226 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించారు. ఆయా ప్రాంతాల్లో 144 సెక్షన్ విధించారు. ఈసారి డ్రోన్ల ద్వారా పోలింగ్ కేంద్రాల పర్యవేక్షణ జరుగనుంది. 103 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోలయ్యాయి.లయ్యాయి. సమస్యత్మక ప్రాంతాల్లో కేంద్ర బలగాలతో భద్రత కట్టుదిట్టం చేయనున్నారు. 45 ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలను ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు 230 మంది రౌడీ షీటర్లను బైండోవర్ చేశారు. ఎంసీసీ నిబంధనలు అతిక్రమించిన 27 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. కాగా.. జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో ఉపఎన్నిక అనివార్యమైంది. బీఆర్ఎస్ నుంచి మాగంటి గోపినాథ్ భార్య మాగంటి సునీత బరిలో ఉండగా.. కాంగ్రెస్ అభ్యర్థిగా నవీన్ యాదవ్, బీజేపీ అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి పోటీలో ఉన్నారు. మూడు ప్రధాన పార్టీల నేతలు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఎలాగైన ఉప ఎన్నికలో గెలవాలని బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తీవ్రంగా కృషి చేశాయి. మరి జూబ్లీహిల్స్ ప్రజలు ఎవరికి పట్టం కట్టనున్నారో చూడాలి.

# మేధో ప్రపంచంలో పూడ్చలేని లోటు

### అందెశ్రీ మృతిపై ప్రధాని మోడీ సంతాపం

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ మృతి పట్ల ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సంతాపం తెలిపారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ప్రధాని స్పందిస్తూ.. అందెశ్రీ మృతి మేధో ప్రపంచంలో పూడ్చలేని లోటన్నారు. ప్రజల పోరాటాలకు, ఆకాంక్షలకు అందెశ్రీ గొంతుకగా నిలిచారని అన్నారు. అందెశ్రీ కుటుంబసభ్యులకు, అభిమానులకు ప్రధాని మోడీ ప్రగాఢ సంతాపం ప్రకటించారు. 'అందె శ్రీ మరణం మన సాంస్కృతిక, మేధో ప్రపంచంలో పూడ్చలేని లోటు. ఆయన ఆలోచనలు తెలంగాణ ఆత్మను ప్రతిబింబిస్తాయి. ఒక గొప్ప కవి, మేధావి అయిన ఆయన, ప్రజల పోరాటాలకు , ఆకాంక్షలకు , అకుంఠిత స్ఫూర్తికి గొంతుకగా నిలిచారు. ఆయన పదాలకు హృదయాలను కదిలించే శక్తి, అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను ఏకం చేసే శక్తి, ప్రజల సాంఘిక హృదయస్పందనకు రూపం ఇచ్చే శక్తి ఉన్నాయి. ఆయన సామాజిక స్పృహను, సాహితీ సౌందర్యంతో మిళితం చేసిన విధానం అద్వితీయం. వారి కుటుంబసభ్యులకు, అభిమానులకు నా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను. ఓం శాంతి' అంటూ ప్రధాన మోడీ తెలుగులో ట్వీట్ చేశారు. కాగా.. ప్రముఖ కవి అందెశ్రీ సోమవారం ఉదయం కన్నుమూశారు. ఇంట్లో కుప్పకూలి పడిపోయిన ఆయనను కుటుంబసభ్యులు గాంధీ ఆస్పత్రికి తరలించగా.. ఆయన అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. అందెశ్రీ మృతిపట్ల రాజకీయ నేతలు, సాహితీ వేత్తలు, ప్రముఖులు సంతాపం తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తదితరులు సంతాపం తెలియజేశారు.

# అత్యాధునికంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్

### శంషాబాద్ విమానాశ్రయం తరహాలో ఆధునీకరణ

### రూ.715 కోట్లతో రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులు

### స్టేషన్‌లో 26 లిఫ్టులు, 32 ఎస్కలేటర్లు ఏర్పాటు

### రైల్వేస్టేషన్ కోసమే ప్రత్యేకంగా 2 సబ్‌స్టేషన్ల నిర్మాణం

### ప్రత్యేకంగా 5 మెగావాట్ల సౌరవిద్యుత్ ప్లాంటు ఏర్పాటు

### ఆధునీకరణ పనులను పరిశీలించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

శంషాబాద్ విమానాశ్రయం మాదిరిగా సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను తీర్చిదిద్దుతున్నామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. అత్యాధునిక సౌకర్యాలతో అధునాతనంగా రూపుదిద్దుకోబోఓతోందని అన్నారు. వచ్చే ఏడాది డిసెంబర్‌లోగా ఆధునీకరణ పూర్తవుతుందని అన్నారు. సోమవారం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులను పరిశీలించిన అనంతరం.. మీడియాతో ఆయన మాట్లాడారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను మెట్రో మార్గంతో అనుసంధానం చేస్తున్నట్లు చెప్పారు. రూ.715 కోట్లతో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులు సాగుతున్నాయి. స్టేషన్‌ను 1.65 లక్షల చ.మీ మేర కొత్తగా నిర్మిస్తున్నాం. ఈ స్టేషన్‌కు నిత్యం 1.97లక్షల ప్రయాణికులు వస్తుంటారు. 2.70లక్షల మంది ప్రయాణికుల అవసరాలకు తగినట్లు నిర్మిస్తున్నాం. నడుస్తున్న రైళ్లు, ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా పనులు చేయాల్సి వస్తోంది. ఈ స్టేషన్‌లో 26 లిఫ్టులు, 32 ఎస్కలేటర్లు ఉంటాయి. రైల్వేస్టేషన్ కోసమే ప్రత్యేకంగా 2 సబ్‌స్టేషన్ల నిర్మాణం జరుగుతోందని కిషన్ రెడ్డి తెలిపారు. 5 మెగావాట్ల సౌరవిద్యుత్ ప్లాంటు కూడా ఏర్పాటు చేస్తున్నాం. వచ్చే ఏడాది డిసెంబర్‌లోపు ప్రధాని మోదీ చేతుల మీదుగా ఆధునిక సికింద్రాబాద్ స్టేషన్‌ను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నాంఅని కిషన్‌రెడ్డి తెలిపారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా పునర్నిర్మిస్తున్నట్లు కిషన్ రెడ్డి ప్రకటించారు. దక్షిణ భారత దేశంలోనే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని ఆయన పేర్కొంటూ.. అమృత్ భారత్ పథకం కింద రూ. 714 కోట్లతో ఈ స్టేషన్‌ను ఆధునీకరిస్తున్నామని, ఇప్పటికే 50 శాతం పనులు పూర్తయ్యాయని ఆయన తెలిపారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ప్రస్తుతం 1,97,000 మంది ప్రయాణికులు రోజువారీగా ఈ స్టేషన్‌కు వస్తున్నారని, ప్రతి గంటకు సుమారు 23 వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నప్పటికీ.. పనుల వేగం తగ్గకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. నూతన నిర్మాణాలలో భాగంగా సౌత్ మెయిన్ బిల్డింగ్, మల్టీ లెవెల్ కార్ పార్కింగ్, ట్రావెలర్ తో కూడిన ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు చకచకా జరుగుతున్నాయని ఆయన వెల్లడించారు. సౌత్ సైడ్ బ్లాక్ నిర్మాణం రాబోయే నాలుగు నెలల్లో పూర్తి అవుతుందని, మొత్తం పునర్నిర్మాణ పనులను 13 నెలల్లో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామని కిషన్ రెడ్డి తెలిపారు. ఈ స్టేషన్‌ను 3 ఎకరాల విస్తీర్ణంలో 3 వేల మంది కూర్చునే విధంగా నిర్మిస్తున్నామని.. ఇది శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ మాదిరిగా అత్యాధునికంగా ఉండనుందని ఆయన పేర్కొన్నారు. నవీకరించబడిన స్టేషన్‌లో 26 లిఫ్ట్‌లు, 32 ఎస్కలేటర్లు అందుబాటులోకి రానున్నాయి. అంతేకాకుండా, రెండు సబ్ స్టేషన్లు, అడ్వాన్స్‌డ్ సెక్యూరిటీ సిస్టమ్, 5 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఎ÷–లాంట్, 5 లక్షల లీటర్ల సీవేజ్ ట్రీట్‌మెంట్ ఎ÷–లాంట్ వంటి సదుపాయాలు ఉండనున్నాయి. రోజుకు 2,70,000 మంది ప్రయాణికులు వచ్చినా సేవలు అందించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వివరించారు.



# మాయమైన మనిషి అందెశ్రీ

### తిరిగిరాని లోకాలకు వెళ్లిన తెలంగాణ గొంతుక

### అస్వస్థతతో తెల్లవారు జామున కన్నుమూత

### తెలంగాణ గొంతుకగా పాటలతో ఉత్తేజ పరిచిన స్వరం

### తెలంగాణ గీతంగా అందెశ్రీ జయ..జయహే తెలంగాణ

### తీవ్ర విచారం వ్యక్తం చేసిన రేవంత్, కెసిఆర్, చంద్రబాబు

### పోలీస్ లాంఛనాలతో అంత్యక్రియలకు ఆదేశం

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

మనిషిన్నవాడు మాయమై పోయాడు. మానవ్వం ఉన్న చోటుకు తిరిగి రాకుండా పోయారు. పల్లె అన్నీ నేర్పిందన్న









ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ కన్నుమూశారు. 64 ఏండ్ల అందెశ్రీ కొతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆదివారం రాత్రి లాలాగూడలోని తన నివాసంలో ఒక్కసారిగా కుప్పకూలి పడిపోయారు. దీంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన గాంధీ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన అందెశ్రీ రచించిన 'జయజయహే తెలంగాణ' పాటను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర గేయంగా గుర్తించింది. 1961, జూలై 18న ఉమ్మడి వరంగల్ జిల్లా మద్దూరు మండలం రేబర్తిలో అంటే ప్రస్తుతం సిద్దిపేట జిల్లాలో ఉన్న రేబర్తిలో అందెశ్రీ జన్మించారు. ఆయన అసలు పేరు అందె ఎల్లన్న. భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేశారు. పాఠశాల చదువు లేకుండానే కవిగా రాణించారు. 'మాయమై పోతున్నడమ్మ మనిషన్నవాడు' అనే పాటతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అశు కవిత్వం చెప్పడంలో దిట్ట అయిన అందెశ్రీ.. ప్రజాకవి, ప్రకృతి కవిగా ప్రసిద్ధి చెందారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. తన పాటలతో ప్రజలను ఉత్తేజితులను చేశారు. తెలంగాణ రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ'తోపాటు ఎన్నో పాటలు రాశారు. కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. 2006లో గంగ సినిమాకు నంది పురస్కారం అందుకున్నారు. 2014లో అకాడమీ ఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ పీస్ డాక్టరేట్, 2015లో దాశరథి సాహితీ పురస్కారం, రావూరి భరద్వాజ సాహితీ పురస్కారం, 2022లో జానకమ్మ జాతీయ పురస్కారం, 2024లో దాశరథి కృష్ణమాచార్య సాహితీ పురస్కరం, లోక్‌నాయక్ పురస్కారం అందుకున్నారు.అందెశ్రీ ఆకస్మిక మృతిపట్ల తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ' రాసిన అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటు అని పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో జయ జయహే తెలంగాణ గేయం కోట్లాది ప్రజల గొంతుకై నిలిచిందన్నారు. అందెశ్రీతో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా సీఎం గుర్తుచేసుకున్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర గీతం కొత్త స్వరాలతో రూపకల్పన చేసుకున్నామన్నారు. తెలంగాణ సాహితీ శిఖరం నేలకూలిందంటూ సీఎం సంతాపం వ్యక్తం చేశారు. కవి,రచయిత అందెశ్రీ మృతి పట్ల ఏపీ సీఎం చంద్రబాబు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మరణ వార్త దిగ్భ్రాంతిని కలిగించిందని అన్నారు. తెలుగు సాహితీ లోకానికి ఇది తీరని లోటు అని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. అందెశ్రీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

అందెశ్రీ మృతి పట్ల స్పీకర్ ప్రసాద్ కుమార్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్‌బాబు సంతాపం వ్యక్తం చేశారు. అందెశ్రీ మృతి పట్ల భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ దిగ్భ్రాంతితి వ్యక్తం చేశారు. రాష్ట్ర సాధన సాంస్కృతిక ఉద్యమంలో అందెశ్రీ పాల్గొన్నారని గుర్తుచేశారు. తన పాటలతో తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారన్నారు. ఆయన మరణం రాష్ట్రానికి తీరని లోటు అని పేర్కొన్నారు. అందెశ్రీ మృతిపట్ల భారత రాష్ట్ర సమితి నేతలు కేటీఆర్, హరీశ్‌రావు సంతాపం వ్యక్తం చేశారు. అందెశ్రీకి పోలీసు లాంఛనాలతో అంత్యక్రియలు జరపాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈమేరకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.

# జూబ్లీహిల్స్‌లో విచ్చలవిడిగా మద్యం..డబ్బుల పంపిణీ

### ఆధారాలతో ఇసికి ఫిర్యాదు చేసిన బిఆర్ఎస్

### చర్యలు తీసుకోవాలన్న ఎమ్మెల్యే హరీష్ రావు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇష్టారాజ్యంగా మద్యాన్ని ప్రవహింపజేస్తూ, విచ్చలవిడిగా డబ్బులు పంపిణీ చేస్తుందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. లక్షకు పైగా చీరలు, మిక్సీ గ్రైండర్లను పంపిణీ చేస్తుందని పేర్కొన్నారు. వీటన్నింటికీ సంబంధించిన ఫొటోలు, వీడియో ఆధారాలను ఎలక్షన్ కమిషన్‌కు సమర్పించామని తెలిపారు. అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్‌ను కోరామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కోడ్ ఉల్లంఘించి డబ్బులు పంపిణీ చేయడంపై హైదరాబాద్ బీఆర్కే భవన్‌లో సీఈవో సుదర్శన్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. కొంతమంది పోలీసులు, ఇతర అధికారులు అధికార పార్టీకి తొత్తులుగా మారిపోయారని విమర్శించారు. వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని అన్నారు. అధికార పార్టీ ఎన్ని ప్రయత్నాలు చేసినా జూబ్లీహిల్స్ ఓటర్లు తెలివైన వారు అని.. తగిన రీతిలో కాంగ్రెస్‌కు బుద్ధి చెబుతారని అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరుగుతున్న అన్ని విషయాలను ఎలక్షన్ కమిషన్ దృష్టికి తీసుకొచ్చామని తెలిపారు. సున్నితమైన పోలింగ్ కేంద్రాల వివరాలను ఈసీకి అందజేసి.. ఆయా బూత్‌ల్లో కేంద్ర బలగాలను పెట్టాలని కోరామన్నారు. ముఖ్యంగా మహిళా పోలీసు అధికారులు, ఆశ, అంగన్‌వాడీ వర్కర్లను నియమించి, లోపలికి వెళ్లే ఓటర్ల ఐడెంటిటీని గుర్తించాలని.. ఆ తర్వాతే వారిని పోలింగ్ బూత్‌లోకి అనుమతించాలని కోరామని తెలిపారు. ఓటర్ ఐడీ గుర్తించకుండా ఓటర్లను పోలింగ్ బూత్‌లకు పంపించకూడదని సూచించారు. మహిళా ఓటర్ల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని ఈసీని కోరామని హరీశ్‌రావు తెలిపారు. చాలావరకు ఫేక్ ఓటర్ ఐడీలను తయారుచేశారని.. దానికి సంబంధించిన వీడియోను ఎన్నికల ప్రధాన అధికారికి సమర్పించామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగం, ఫేక్ ఐడీ కార్డుల వివరాలను ఎలక్షన్ అబ్జర్వర్లకు కూడా అందజేశామని పేర్కొన్నారు. తొత్తులుగా మారిన అధికారులపై తప్పకుండా చర్యలు చేపడతామని సీఈవో హామీ ఇచ్చారని తెలిపారు.అధికారంలోకి వచ్చిన ఈ రెండేండ్లలో కాంగ్రెస్ ఆరు గ్యారంటీలపై రివ్యూ పెట్టలేదని.. ఇవాళ వాటిపై రివ్యూ పెట్టడం ఎందుకు అని హరీశ్‌రావు ప్రశ్నించారు. మొదటి అసెంబ్లీలోనే ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చి మోసం చేశారని ఆయన గుర్తుచేశారు. వాళ్లు అధికారంలోకి వచ్చాక ఎన్నోసార్లు కేబినెట్ సమావేశం జరిగిందని.. అసెంబ్లీ జరిగిందని తెలిపారు. కానీ ఈ ఆరు గ్యారంటీలపై ఏనాడూ రివ్యూ చేయలేదని అన్నారు. ఇప్పుడు ఆరు గ్యారంటీలపై రివ్యూ చేయడం జూబ్లీహిల్స్ ఓటర్లను ప్రభావితం చేయడం కోసమే అని అన్నారు. జూబ్లీహిల్స్‌లో ఓటమి భయంతోనే సీఎం రేవంత్ రెడ్డి మోకాళ్లపై తిరుగుతున్నాడని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి దివాలాకోరు రాజకీయాలు ప్రజలకు అర్థమయ్యాయని అన్నారు. రేవంత్ రెడ్డి ఎన్ని డ్రామాలు ఆడినా కాంగ్రెస్‌ను ఓడించాలని జూబ్లీహిల్స్ ఓటర్లు ముందే నిర్ణయించుకున్నారని వ్యాఖ్యానించారు.

# అందెశ్రీ మరణం తీరనిలోటు

### భౌతిక కాయం వద్ద కిషన్ రెడ్డి నివాళి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ మరణం తెలంగాణ సమాజానికి, సాహితీ లోకానికి తీరని లోటని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో అందెశ్రీతో పాల్గొనే అవకాశం తనకు వచ్చిందని గుర్తుచేశారు. తనతో పాటు పోరుయాత్రలో చాలా సభల్లో ఆయన పాల్గొనేవారని చెప్పుకొచ్చారు. చాలాసార్లు తమ ఇంటికి వచ్చి సమకాలీన అంశాలు, రాజకీయాల పై చర్చించామని గుర్తుచేశారు. అలాగే అందెశ్రీ తనకు సలహాలు కూడా ఇచ్చేవారని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. అందెశ్రీ నివాసానికి కిషన్‌రెడ్డి వెళ్లి ఆయన పార్థీవదేహానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. అందెశ్రీతో తనకు ఉన్న అనుభవాలను గుర్తు చేసుకున్నారు. 'మాయమైపోతున్నడమ్మ మనిషన్న వాడు, జయ జయహే తెలంగాణ' వంటి అద్భుతమైన పాటలను తెలంగాణ ఉద్యమ సమయంలో రాశారని పేర్కొన్నారు. ఆయన పాటలతో లక్షలాది మందిలో స్ఫూర్తి రగిలించారని తెలిపారు. అందెశ్రీ మృతిని తెలంగాణ సమాజం, కవులు, కళాకారులు జీర్ణించుకోలేకపోతున్నారని చెప్పుకొచ్చారు. అనేక విషయాలను ముక్కుసూటిగా చెప్పే గొప్ప వ్యక్తిత్వం అందెశ్రీదని పేర్కొన్నారు.

# అందెశ్రీ మృతి పట్ల పలువురు సంతాపం

### సాహితీ లోకానికి తీరని లోటని వెల్లడి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ మృతిపట్ల సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన అకాల మరణం బాధాకరమన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. అందెశ్రీ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. అందెశ్రీ అకాల మరణం పట్ల మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సంతాపం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ' రచయిత మృతి చాలా బాధాకరమన్నారు. తెలంగాణ సాహితీ లోకానికి, రాష్ట్రానికి తీరని లోటన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. ఆయన పవిత్ర ఆత్మకు భగవంతుడు శాంతి చేకూర్చాలని ప్రార్థించారు. అందెశ్రీ అకాల మరణం పట్ల మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణంపై ప్రగాఢ సంతాపం ప్రకటించారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో కవిగా మహోన్నతమైన పాత్రను నిర్వర్తించారు. అంతేకాకుండా తెలంగాణ ధూంధాం కార్యక్రమ రూపశిల్పిగా తెలంగాణ 10 జిల్లాల్లోని ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని కలిగించారు. 2014లో తెలంగాణ ప్రభుత్వం భారత అత్యున్నత పురస్కారానికి అందెశ్రీని ప్రతిపాదించింది. 'మాయమై పోతున్నడమ్మా మనిషన్నవాడు', తెలంగాణ రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ'ను రాసిన అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ లోకానికి తీరనిలోటన్నారు. వారి కుటుంబ సభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. అందెశ్రీ మృతి పట్ల ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సంతాపం వ్యక్తం చేశారు. సాహితీ వనంలో మహా వటవృక్షం కూలిందన్నారు. అందెశ్రీ మరణం పట్ల మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్క, వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, కొండ సురేఖ, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, కేంద్ర మంత్రి బండి సంజయ్, టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌండ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అందెశ్రీ హఠాన్మరణం పట్ల మంత్రి శ్రీధర్ బాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలంగాణ సమాజానికి, సాహితీ లోకానికి ఇది ఎప్పటికీ పూడ్చలేని లోటన్నారు. మలిదశ ఉద్యమ కెరటమై, రాష్ట్ర సాధన ఆకాంక్షను కోట్లాది ప్రజలు గుండెల్లో బలంగా నిలిపిన చారిత్రక గీతాన్ని అందించారని చెప్పారు. ఆయన కలం నుంచి జాలువారిన ప్రతి పదం తెలంగాణ చరిత్రకు నిలువెత్తు సాక్ష్యమన్నారు. ఆయన సాహితీ సంపద, జయ జయహే తెలంగాణ గీతం ఉన్నంత వరకు అందెశ్రీ మన గెండెల్లో చిరస్మరణీయంగా ఉండి పోతారని చెప్పారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# బీహార్‌లో రెండోదశ పోలింగ్

### పలు పార్టీలకు చావోరేవోగా పోరు

### పలు ప్రాంతీయ పార్టీలు ఉనికి చాటుకునే యత్నం

### ఎంఐఎం కూడా ప్రభావం చూపే ప్రయత్నం

పాట్నా, అక్షరకలం ప్రతినిధి

బీహార్ ఎన్నికలలో రెండవ దశ ఓటింగ్ కొన్ని ప్రాంతీయ పార్టీలకు చావోరేవోగా మారాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. వాస్తవానికి బీహార్ రెండవ దశ ఎన్నికల్లో అనేక అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఇక్కడ పోటీలో ఉన్న చిన్న పార్టీల విజయ అవకాశాలు ఏకంగా ఎన్నికల ఫలితాన్ని మార్చే అవకాశం ఉందని చెబుతున్నారు. పెద్ద పార్టీల వ్యూహాల మధ్య, హిందుస్తానీ అవామ్ మోర్చా, వికాస్‌షీల్ ఇన్సాన్ పార్టీ, రాష్ట్రీయ లోక్ మోర్చా, ఎంఐఎం వంటి పార్టీలు తమ ఉనికిని నిరూపించుకోడానికి విశేషంగా ప్రయత్నిస్తున్నాయి. బీహార్ రెండవ దశ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ మాజీ ముఖ్యమంత్రి జితన్ రామ్ మాంఝీకి చెందిన హిందుస్తానీ అవామ్ మోర్చాకు చాలా కీలకం. ఆ పార్టీ ఇమామ్‌గంజ్, బారాచట్టి, టికారి, అత్రి, సికంద్ర, కుటుంబ నియోజకవర్గాలలో పోటీ చేస్తోంది. ఈ ప్రాంతాలలో ఊంఓ కు బలమైన పట్టు ఉంది. మాంఝీ కోడలు దీపా మాంఝీ ఇమామ్‌గంజ్ నుంచి, ఆయన వదిన జ్యోతి మాంఝీ బారాచట్టి నుంచి పోటీ చేస్తున్నారు. ఎన్నికల్లో పార్టీ విజయం సాధించి ఔఅంలో తన స్థానాన్ని నిలబెట్టుకోవడంపై పార్టీ ప్రత్యేక దృష్టిసారించింది. ఈ ఎన్నికల్లో సాధించే స్థానాలతో భవిష్యత్ రాజకీయాల్లో గొప్ప పాత్ర పోషించవచ్చని పార్టీ ఆశిస్తోంది. రెండవ దశ ఓటింగ్ వికాస్‌షీల్ ఇన్సాన్ పార్టీ అధినేత ముఖేష్ సాహ్నికి రాజకీయంగా కీలకమైనదిగా భావిస్తున్నారు. సాహ్నికి మహా కూటమి ఉప ముఖ్యమంత్రి పదవిని హామీ ఇచ్చింది. కాబట్టి ఆయన పార్టీ పనితీరు ఈ స్థానాన్ని దక్కించుకునే అవకాశాల తో నేరుగా ముడిపడి ఉందని రాజకీయ వర్గాలు పేర్కొన్నాయి. వీఐపీ దాదాపు 15 స్థానాల్లో పోటీ చేస్తోంది. సాహ్ని మొదట్లో 40 నుంచి 50 సీట్లు డిమాండ్ చేశారు. పార్టీకి నిషాద్ కమ్యూనిటీలో గణనీయమైన పట్టు ఉంది,

# 40 రోజుల పాటు నిలిచిపోయిన ప్రభుత్వ కార్యకలాపాలు

## షట్‌డౌన్ నుంచి బయటపడే దశలో అమెరికా

వాషింగ్టన్,

అమెరికాలో నెలకొన్న ప్రభుత్వ షట్‌డౌన్ మేఘాలు వీడిపోనున్నాయి. దీనికి అనుకూలంగా ఆ దేశ సెనెట్ ఓటింగ్ జరిగింది. కొందరు డెమోక్రాట్లు కూడా అనుకూలంగా ఓటు వేయడంతో 40 రోజుల పాటు నిలిచిపోయిన ప్రభుత్వ కార్యకలాపాలు తిరిగి ప్రారంభం కానున్నాయి.



అమెరికా ప్రభుత్వానికి నిధుల విడుదలకు సంబంధించిన బిల్లులపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, కాంగ్రెస్‌కు మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో మొదలైన షట్‌డౌన్ ఆదివారం నాటికి 40వ రోజుకు చేరుకుంది. దేశవ్యాప్తంగా విమాన సేవలకు అంతరాయం కలగడంతో ఈ ప్రతిష్టంభనను తొలగించడానికి సెనెటర్లు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా షట్‌డౌన్ ముగించే దిశగా తొలిఅడుగు పడింది. ట్రంప్, రిపబ్లికన్లు ప్రతిపాదించిన ఓ డీల్‌కు కొందరు డెమోక్రాట్లు సానుకూలంగా స్పందించారు. చివరి నిమిషంలో టెక్సాస్ సెనెటర్ జాన్ కార్నిన్ ఓటుతో తీర్మానానికి అనుకూలంగా 60 ఓట్లు వచ్చాయి. సెనెట్‌లో రిపబ్లికన్ సభ్యుల సంఖ్య 53 కాగా.. డెమోక్రాట్ల సంఖ్య 45, ఇద్దరు స్వతంత్రులు ఉన్నారు. అక్కడ బిల్లు ఆమోదం పొందాలంటే 60 ఓట్లు రావాలి. ఇప్పుడు కనీసం ఎనిమిది మంది డెమోక్రాట్లు మద్దతు ఇచ్చారు. అమెరికాలో షట్‌డౌన్ మొదలైతే ఎంతకాలం కొనసాగుతుందో చెప్పలేం. 1981 నుంచి అక్కడి ప్రభుత్వం 15 సార్లు మూతపడింది. 2018-19 మధ్య దాదాపు 35 రోజులపాటు మూతపడగా.. అప్పటికి అదే సుదీర్ఘ షట్‌డౌన్. ట్రంప్ హయాంలో ప్రభుత్వ సేవలు నిలిచిపోవడం ఇది మూడోసారి. ఇప్పుడు తాజా షట్‌డౌన్‌కు తెరపడే దిశగా అడుగులు పడ్డాయి.

# దక్షిణాఫ్రికాలు జి20 సదస్సు బహిష్కరణ

## అమెరికా ప్రకటనపై మండిపడ్డ సౌతాఫ్రికా ప్రభుత్వం

వాషింగ్టన్,

దక్షిణాఫ్రికాలో నిర్వహించనున్న జీ20 సదస్సును బహిష్కరిస్తున్నట్టు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడం సంచలనంగా మారింది. అమెరికా తరపున ఒక్క అధికారి కూడా జీ20 సదస్సుకు హాజరు కాబోరని ట్రంప్ ప్రకటించడంపై దక్షిణాఫ్రికా ప్రభుత్వం మండిపడింది. ట్రంప్, అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో చేసిన విమర్శలపై దక్షిణాఫ్రికా ప్రభుత్వం, పాలక పార్టీ ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ ఆగ్రహం వ్యక్తం చేశాయి. 'అమెరికా నాయకులు చేసిన ప్రకటనలు పూర్తిగా అవాస్తవాలు. వారిది సామ్రాజ్యవాద జోక్యం. దక్షిణాఫ్రికాలో జాతి వివక్ష లేదు. వర్ణవివక్ష సృష్టించిన అసమతుల్యతలను పరిష్కరించడానికే దక్షిణాఫ్రికా చట్టాలు పని చేస్తాయి. సామ్రాజ్యవాద సరసాలను మేము సరదాగా తీసుకోము. అమెరికా పాల్గొనకపోయినా సమ్మిట్ కొనసాగుతుంది. ట్రంప్ వాదనలు, కట్టుకథలను మేము తిరస్కరిస్తున్నాము. మా సార్వభౌమాధికారం పట్ల ట్రంప్ యంత్రాంగానికి ఎలాంటి గౌరవమూ లేదు. వారు మమ్మల్ని అమెరికా ఉపదేశం అని భావిస్తున్నారు' అంటూ ఏఎన్‌సీ సెక్రటరీ జనరల్ ఫికిలే ముబాలులా విమర్శించారు. క్షిణాఫ్రికా ప్రభుత్వం శ్వేత జాతి రైతులతో క్రూరంగా వ్యవహరిస్తోందని ఆరోపించిన ట్రంప్ జీ20 శిఖరాగ్ర సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు (÷ానీబీబిత ం÷బిసతిఇజీ ÷ుసబీపూ బబిజీబిువునిబి). నవంబర్ 22-23 తేదీల్లో దక్షిణాఫ్రికా వేదికగా ఈ సదస్సు జరగబోతోంది. ఆఫ్రికానెర్ కమ్యూనిటీ (దక్షిణాఫ్రికాలోని శ్వేతజాతి రైతులు)పై హింస, దాడులు, భూములు, పొలాల స్వాధీనం చేసుకోవడం వంటి చర్యలకు పాల్పడుతున్న వారికి దక్షిణాఫ్రికా ప్రభుత్వం మద్దతు ఇస్తోందని ట్రంప్ ఆరోపించారు. అలాంటి దేశంలో జీ20 సదస్సు జరగడం అవమానకరమని, ఆ సదస్సుకు అమెరికా తరపు నుంచి ఎవరూ హాజరుకాబోరని ట్రంప్ స్పష్టం చేశారు.

# కేరళలో కూలిన వాటర్ ట్యాంకర్

## ఆయా ప్రాంతాల్లో పలు ఇళ్లలోకి చేరిన నీరు

## హఠాత్ పరిణామంతో భయాందోళనలో ప్రజలు

కొచ్చి,

కేరళ వాటర్ అథారిటీ ఫీడర్ ట్యాంక్ సోమవారం తెల్లవారుజామున ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో ఆయా ప్రాంతాల్లో పలు ఇళ్లలోకి నీరు చేరింది. నీటి తాకిడికి పలు ఇళ్లు కూలిపోయాయి. దీంతో అనేక ఇళ్లు వరదలో చిక్కుకున్నాయి. ఈ హఠాత్ పరిణామంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. నీరు ఉధృతంగా రావడంతో పలు ఇళ్ల పైభాగాలు కూలిపోయాయని.. అనేక వాహనాలు నీటిలో కొట్టుకుపోయాయని అధికారులు పేర్కొన్నారు. కేరళలోని తమ్మనం అనే ప్రాంతంలో ఉన్న కేడబ్ల్యూఏ నీటి ట్యాంక్ కూలడంతో 1.38 కోట్ల లీటర్ల నీరు ఒక్కసారిగా జనావాసాలపై గుమ్మరించి నట్లు పడిపోయింది. తెల్లవారుజామున 2 గంటలకు కేడబ్ల్యూఏ ఫీడర్ పంప్ హౌస్‌లోని వాటర్ ట్యాంక్‌లో కొంత భాగం కూలిపోవడం తో ఈ సంఘటన జరిగినట్లు అధికారులు పేర్కొన్నారు. స్థానికంగా ఉన్న ఇళ్లల్లోకి భారీగా నీరు చేరడంతో అనేక ఎలక్ట్రిక్ పరికరాలు, ఫర్నిచర్ దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. సమీపంలోని ఆరోగ్య కేంద్రంలోకి నీరు చేరడంతో పెద్ద మొత్తంలో మందులు, వైద్య పరికరాలు పాడైనట్లు అధికారులు తెలిపారు. ఈ ట్యాంక్‌ను 50 ఏళ్ల క్రితం నిర్మించారని.. దీనినుంచి కొచ్చి, త్రిపునితుర ప్రాంతాలకు నీరు సరఫరా అవుతుందని ఎర్నాకుళం ఎమ్మెల్యే వినోద్ వెల్లడించారు. వరద వల్ల ప్రభావితమైన ప్రజలకు నష్టపరిహారం చెల్లించాలని కేడబ్ల్యూఏను కోరారు. కొచ్చి, ఇతర ప్రాంతాలకు నీటి సరఫరా కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు కేడబ్ల్యూఏ అధికారులు తెలిపారు.

# మరోమారు పెరిగిన బంగారం ధరలు

## 24 క్యారెట్ల బంగారం ధర 1, 23, 220కి చేరిక

హైదరాబాద్,

ఇటీవలి కాలంలో వరుసగా తగ్గుతూ వస్తున్న బంగారం ధర సోమవారం మళ్లీ పెరిగింది. తీసుకుంది. 10వతేదీ ఉదయం 9 గంటల తర్వాత బంగారం ధర భారీగా పెరిగింది. హైదరాబాద్ బులియన్ మార్కెట్లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1, 23, 220కి చేరింది. గతంతో పోల్చుకుంటే దాదాపు రూ.1200 పెరిగింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 1, 11, 950కి చేరింది. నిన్నటితో పోల్చుకుంటే దాదాపు రూ.1100 పెరిగింది.ఇటీవల ధర బాగా తగ్గడంతో కొనుగోళ్లు పెరగడమే ఈ పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. ఇక, ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 1, 23, 370కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 1, 13, 100కి చేరుకుంది.ఇక వెండి ధరల్లో కూడా భారీ పెరుగుదల నమోదైంది. కేజీకి 2,500 రూపాయల మేర వెండి ధర పెరిగింది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ. 1, 67, 000గా ఉంది. ఇక, ఢిల్లీలో కిలో వెండి ధర రూ.1, 55, 000గా ఉంది. పైన పేర్కొన్న బంగారం, వెండి రేట్లు ఎప్పటికప్పుడూ మారుతుంటాయి. కాబట్టి వీటిని కొనుగోలు చేసే సమయంలో మళ్లీ ధరలు మిాక్షించుకోవాల్సి ఉంటుంది.

# బీహార్ నాడి ఎవరికి అనుకూలం

## తేజస్వీ పాచిక పారేనా ప్రశాంత్ కిశోర్ ప్రభావం చూపేనా తీర్పు ఇవ్వనున్న బీహార్ జనతా



పాట్నా,

మూడున్నర దశాబ్దాల క్రితం మండల్ ఉద్యమంతో ప్రభవించిన నాయకద్వయం లాలూప్రసాద్ యాదవ్, నితీశ్‌కుమార్ ల హవా దగ్గర పడుతోంది. బీహార్‌లోనూ రాజకీయాలు మారుతున్నాయి. లాలూ తనయుడు తేజ్వీ యాదవ్ సైతం రాజకీయాలను ప్రభావితం చేసే దశకు చేరుకున్నారు.



ఒకప్పుడు లాలే, నితీశ్‌లు 'బ్రదర్స్ బిహారీ'గా సుప్రసిద్ధమయ్యారు. అయితే పరస్పరం పూర్తిగా భిన్నమైన వ్యక్తిత్వం, భిన్నమైన రాజకీయ ఆలోచనలు వారిలో ఉండేవి. తొలి జనప్రియ నాయకుడుగా అధికార అందలాలు ఎక్కిన లాలూప్రసాద్ యాదవ్ అన్నిరకాల గడ్డి కరిచారు. దీంతో భార్య రబ్రీదేవీని గద్దెపై కూచోబెట్టారు. అద్వానీని అరెస్ట్ చేసి ప్రచారంలోకి వచ్చారు. అయితే గడ్డిదాణా కేసుతో పాటు, అనేక కేసుల్లో జైలుజీవితం గడిపి ప్రస్తుతం వయసుమీద పడడంతో ఇంటికే పరిమితం అయ్యారు. దీంతో ఇప్పుడు శారీరకంగా బలహీనుడుయ్యారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొనలేక పోయారు. పార్టీ బాధ్యతలను పూర్తిగా కుమారుడు తేజస్వి యాదవ్‌కు అప్పగించారు. తేజస్వి నవతరం నాయకుడుగా యువతో మంచి ఫాలోయింగ్ దక్కించుకున్నారు. అయితే తండ్రిలో ఉన్న జన సమ్మోహన శక్తి ఈ యువనేతలో కానరాదు. అనేక ఉచిత పథకాలకు తోడు కాంగ్రెస్ కూటమిలో ఉంటూ అధికార పగ్గాలు అందుకోవాలని ఉవ్విళ్లూరుతున్నారు. 1970 దశకంలో జయప్రకాష్ నారాయణ్ నాయకత్వంలో జరిగిన విద్యార్థి యువజన ఉద్యమం నుంచి పుట్టుకు వచ్చిన నాయకుడు నితీశ్‌కుమార్. ఆయనా ఇప్పుడు వృద్ధాప్య సంబంధిత అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ ఇద్దరూ ఒకప్పుడు కలసి రాజకీయాలు చేశారు. తరవాత విడివడి ఎవరి దారి వారు చూసుకున్నారు. ఇకపోతే బిహార్ ప్రజలను ఆకట్టుకోగల సమర్థ నాయకత్వం బిహార్‌లో బీజేపీకి లేదు. దీంతో ఇక్కడ బిజెపి ఒంటరిగా అధికారం దక్కించుకునే పరిస్థితి లేదు. దీంతో నితీశ్ నీడ ఎదుగుతూ వస్తోంది. భారత జాతీయ కాంగ్రెస్ బీహార్‌లో పూర్తిగా తుడిచి పెట్టుకుపోయిందనే చెప్పాలి. ఇప్పుడు ఈ పార్టీ దాదాపు అచేతన స్థితిలో ఉన్నది. ఇక యువ నాయకుడు ప్రశాంత్ కిశోర్ బిహారీలను విశేషంగా ఆకట్టుకుంటున్నారు. జన్ సురాజ్ పార్టీతో ఈ వ్యూహకర్త ఎలాంటి అలజడి సష్టిస్తారా అన్నది చూడాలి. అయితే కులమే నిర్ణయాత్మక అంశంగా ఉన్న బిహార్ రాజకీయాలలో ఈ యువనేత జయపతాక ఎగురవేయగలడా? సంప్రదాయ అధికార నిర్మాణాలు, సామాజిక నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే ఈ కొత్త నేత బిహార్ సమాజంలో మౌలిక మార్పులు తీసుకువస్తానని వాగ్దానం చేస్తున్నారు.ప్రజా జీవితంలో నైతిక విలువలకు నిబద్ధమైన నేతగా పేరుపొందిన నితీశ్‌కుమార్ ఇప్పుడు తన రాజకీయ మనుగడను కాపాడుకోవడంపైనే దృష్టి పెట్టారు. సైద్ధాంతిక విశ్వాసాల స్థానంలో అవకాశవాద రాజకీయాలు ప్రబలిపోయాయి.







బిహార్‌లో సుదీర్ఘకాలంగా ముఖ్యమంత్రిగా ఉన్న నితీశ్ జోలికి ఏ విధంగానూ పోయేందుకు బీజేపీ సాహసించడంలేదు. బహిరంగంగాను, అంతర్గతంగాను సీనియర్ నాయకుడుగా ఆయన్ని గౌరవిస్తోంది. బిహార్‌లోని బీజేపీ శ్రేణుల్లో పాతకాలం నాటి అగ్రకులాల ఆధిపత్యం ఇప్పటికీ బలీయంగా ఉన్నది. 2015లో బీజేపీ బిహార్ అసెంబ్లీ ఎన్నికలలో సొంతంగా అన్ని స్థానాలకూ పోటీ చేసింది. మోదీ హవా ఉధృతంగా ఉన్న ఆ కాలంలో కూడా బీజేపీ చెప్పుకోదగ్గ ఫలితాలు సాధించలేకపోయింది. 2024 సార్వత్రక ఎన్నికలలో సొంతంగా మెజారిటీ సాధించలేకపోవడంతో నితీశ్‌కుమార్‌ను బీజేపీ ఏమీ చేయలేకపోతోంది. సంకీర్ణ రాజకీయ ధర్మాన్ని అనుసరిస్తోంది. తనకు మద్దతు నిచ్చిన ప్రతి పార్టీ పట్ల సానుకూల వైఖరితో వ్యవహరించడాన్ని బీజేపీ అలవరచుకున్నది.

2029 సార్వత్రక ఎన్నికలకు ఇంకా వ్యవధి ఉన్నప్పటికీ ప్రస్తుత దశలో నితీశ్‌ను తొలగించడం శ్రేయస్కరం కాదని బీజేపీ భావిస్తోంది. మొత్తంగా ఇప్పుడు త్రిముఖ పోటీ జరుగుతోంది. మంగళవారం తుదిదశ ఎన్నికలు జరుగున్నాయి. ప్రజలు ఎవరిని ఆదరిస్తారో..ఎవరిని తిరస్కరిస్తారో 14న తేలనుంది.

# అందెశ్రీమృతికి మంత్రుల సంతాపం

## తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు



హైదరాబాద్,

ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ ఆకస్మిక మృతిపై తెలంగాణ మంత్రులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో అందెశ్రీ కీలక పాత్ర పోషించారని వారు కొనియాడారు. ఈ మేరకు మంత్రులు ఓ ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర గీత రచయిత, ప్రముఖ ప్రజాగాయకుడు అందెశ్రీ అకాల మరణంపై తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. అందెశ్రీ హఠాన్మరణంపై మంత్రి సంతాపం వ్యక్తం చేశారు. తెలంగాణ సమాజానికి, సాహితీ లోకానికి ఇది ఎప్పటికీ పూడ్చలేని లోటని పేర్కొన్నారు. మలిదశ ఉద్యమ కెరటమై, రాష్ట్ర సాధన ఆకాంక్షను కోట్లాది ప్రజల గుండెల్లో బలంగా నిలిపిన చారిత్రక గీతాన్ని అందించిన మహనీయుడు అందెశ్రీ అని కొనియాడారు. ఆయన కలం నుంచి జాలువారిన ప్రతి పదం, తెలంగాణ చరిత్రకు నిలువెత్తు సాక్ష్యమని తెలిపారు. ఆయన సాహితీ సంపద, ముఖ్యంగా జయ జయహే తెలంగాణ గీతం ఉన్నంత వరకు అందెశ్రీ మన గుండెల్లో చిరస్మరణీయులుగా నిలిచిపోతారని కొనియాడారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర గీత రచయిత, ప్రముఖ ప్రజాగాయకుడు అందెశ్రీ అకాల మరణంపై తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. తెలంగాణ ఆవిర్భావంలో ఆయన రచనలు, గానం కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణను రాసిన అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటు అని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు.ప్రముఖ కవి రచయిత, తెలంగాణ రాష్ట్ర గీతం సృష్టికర్త అందెశ్రీ మరణంపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ మృతిపై తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అందెశ్రీ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు మల్లు భట్టి విక్రమార్క ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ మృతిపై తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తీవ్ర దిగ్బాం÷-రతి వ్యక్తం చేశారు. తనకు అత్యంత ఆప్తుడని.. ఆయన అకాల మరణం వ్యక్తిగతంగా తనను తీవ్రంగా కలచివేసిందని తెలిపారు. 'జయ జయహే తెలంగాణ' అని ముక్కోటి గొంతుకైన అందెశ్రీ స్వరాష్ట్ర సాధనలో, జాతిని జాగృతం చేయడంలో వారి కృషి చిరస్థాయిగా నిలిచి ఉంటుందని ప్రశంసించారు. ఆయన మరణం యావత్ తెలంగాణ సమాజానికి తీరని లోటని అన్నారు. తీవ్ర విషాదంలో ఉన్న వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అందెశ్రీ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ ఆకస్మిక మృతిపై మంత్రి వాకిటి శ్రీహరి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అందెశ్రీ మరణం తెలంగాణ సాహిత్య లోకానికి తీరని లోటని తెలిపారు. అందెశ్రీ పాటతో తెలంగాణ చరిత్ర, ప్రత్యేక రాష్ట్ర అవసరాన్ని నొక్కి చెబుతూ ఉద్యమాన్ని తీవ్రతరం చేశారని గుర్తుచేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించడంలో ఆయన పాత్ర కీలకమైనదని ఉద్ఘాటించారు. అందెశ్రీ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి మంత్రి వాకిటి శ్రీహరి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రముఖ కవి, గాయకుడు అందెశ్రీ మరణంపై ఢిల్లీలోని తెలంగాణ భవన్ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. జయ జయహే తెలంగాణ ఉద్యమ గీతా రచయిత అందెశ్రీ మరణం తెలంగాణకు తీరని లోటు అని జితేందర్ రెడ్డి పేర్కొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# జనుల దృష్టి మరల్చవలెను.

'మహారాజా..! నూరు మాయోపవేషాలతోనైనా జనుల దృష్టి మరల్చవలెను. శత్రువు లోభి అయితే ఆశ చూపి వశం చేసుకోవలెను. సమ బలుడైతే నిందలు మోపో.. మోసం చేసో కడతేర్చవలెను' అని సలహాలు ఇస్తాడు కణికుడు. మహాభారతంలో రాజ ధర్మానికి కూటనీతి జోడించిన కుటిలుడే ఈ కణికుడు. ధృతరాష్ట్రునికి సలహాదారుడు. ద్వాపరయుగంలోనే దుర్మార్గ రాజకీయాలకు ఆద్యుడు.కేకే సర్వే అయితే టీఆర్ఎస్‌కు 55.2 శాతం ఓటు షేర్ వచ్చింది. కాంగ్రెస్ పార్టీ 37.8 వద్ద ఆగిపోయింది.ండు పార్టీల మధ్య 17.5 శాతం ఓట్లు తేడా ఉన్నదని విశ్లేషించింది. చాణక్య, బిలియన్ కనెక్ట్ మైనారిటీ, వోటా మీడియా హౌజ్, పీపుల్స్ ఇన్‌సైట్, కోడ్‌మో కనెక్టింగ్ తదితర సర్వేలలో బీఆర్ఎస్ పదేండ్ల పాలనను ప్రజలు సంపూర్ణంగా ఆమోదించారు.

ప్రముఖ తెలుగు మీడియా హౌజ్‌లు చేసిన సర్వేలలో తమ జీవితాల్లో వెలుగులు పూయించి, బిడ్డల భవిష్యత్తుకు కొండంత భరోసా ఇచ్చిన కేసీఆర్ హయాంను పదే పదే తలచుకుంటున్నారు.ఇప్పుడున్నది కలియుగం. కాలమానం ఎట్లున్నా చలనశీలనమే దాని ధర్మం. కాలగతిలో సర్వం అంతర్ధానమైపోయినా.. కణిక నీతి ఒకటే అప్‌డేటెడ్ వెర్షన్‌తో రాజకీయాల్లోకి చొరబడుతూనే ఉన్నది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేండ్లయితున్నది. 'ఈ రెండేండ్ల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసింది?' సమాధానం చెప్పమని చాట్ బాట్ గ్రోక్ ఐని గోకిన. ఎందుకంటే ఈ మధ్య ఎవరికి, ఏ డౌటనుమానం వచ్చినా జనం ముందుగా గ్రోక్ ఐనే గోకుతున్నరు. నీ సవాల్‌కు నిర్దిష్టమైన జవాబు నా దగ్గర లేదని గ్రోక్ ఐ నోరెళ్లబెట్టింది. కానీ , జూబ్లీహిల్స్ రహీంబాయ్ నోరు తెరిచిండు. 'దో సాల్ సే చల్రా కాంగ్రెస్ కే జూటాబాదీ'. టకున ప్రతిస్పందించిండు.నాణేనికి మరో కోణం ఉంటుంది. కొలువు కూటం మీదకి వచ్చిన పాలకులు ఇచ్చిన హామీలు కాలగమనంలో ఆసాంతం మృగ్యమవుతున్నయని అనుకున్నప్పుడు, ప్రజలు తమ ఆశలు, ఆకాంక్షలను మరింత బలంగా ప్రకటించే ప్రయత్నం చేస్తారు. అదీ విఫలమై.. అంతిమంగా జన సామాన్య విన్నపాలకు విలువ లేదని అంచనాకు వచ్చినప్పుడు కొలువు పీఠం కాళ్లు విరిచి అవతల పారేయాలనుకుంటారు. అదునుకు దొరికే ఆయుధం కోసం వేచి ఉంటారు. ఆ ఎదురుచూపుల్లో గుండెలు రగులుతాయి. సంఘర్షణలో అగ్గి రవ్వలు ఉద్భృతమవుతాయి. ఒత్తిడికి ఆయుధం మరింత పదునెకుతుంది. నిజానికి తెలంగాణ ప్రజల మానసిక పరిస్థితి ఇదే.ఒక్క అవకాశం అని నిట్టనిలువునా ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం మీద సాధ్యమైనంత వేగంగా వేటుకు సిద్ధమై ఉన్నారు. అటువంటి సందర్భం జూబ్లీహిల్స్ ఓటర్లకు వచ్చింది.మహిళలకు నెల నెలా రూ.2500 ఇస్తామన్నారు. ఆడబిడ్డల పెళ్లికి తులం బంగారం. వనితలకు సూటీలు, నిరుద్యోగులకు భృతి, అవ్వాతాతలకు రూ.4 వేల పింఛన్ అని రేవంత్ రెడ్డి ఓ పక, భట్టి విక్రమార ఇంకోపక సంతకం పెట్టి హామీ పత్రం ఇచ్చింన్రు. అదే అసలు సిసలైన బాండ్ పేపర్ అనుకొమ్మని నమ్మబలికిన్రు. జనం నిజమని నమ్మిన్రు. పాడి బర్రె తీరు కేసీఆర్‌ను కాదనుకొని కాంగ్రెస్‌కు ఓటేసిన్రు. రేవంత్ అధికారంలోకి వచ్చి 23 నెలలు అవుతున్నది. తులం బంగారం లేదు, తూటు గవ్వలేదు. ఆఖరికి ఇంటి ముందు పేరుకపోయిన మురికి మోరి, ఇంటి వెనక నిండిన చెత్తకుండీని శుభ్రం చేయించే సత్తా కూడా లేని నిత్య దరిద్రం. కనీసం కేసీఆర్ చేసిన అభివృద్ధిని కూడా కొనసాగించలేని నిస్సహాయ పాలన. రెండేండ్లుగా చూసీ చూసీ జనం విసిగిపోయారు.కేసీఆర్ హయాంలో వ్యాపారవేత్తల కలల ప్రపంచం హైదరాబాద్. ఒక నిమిషం కూడా అంతరాయం లేని విద్యుత్ ఐలాండ్. నలుదికుల నుంచి నాలుగు పవర్ స్టేషన్‌లతో ప్రతిష్ఠాత్మక విద్యుత్ వ్యవస్థ. కనీసం తన సభలోనైనా విద్యుత్తు అంతరాయం లేకుండా చూసుకోలేని దౌర్భాగ్యం ఇప్పటి పాలకులది. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో వాటికన్ సిటీతో పోటీ. మూసీకే మిషన్లు పెట్టి మురికిని కడిగేసిన సుపరిపాలన కేసీఆర్‌ది. గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా దాదాపు 8500 స్వచ్ఛ ఆటో టిప్పర్లతో రోజుకు 7.5 వేల టన్నుల చెత్తను ఎత్తిపోశారు. పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ కట్టి, పది లక్షల సీసీ కెమెరాలతో పర్యవేక్షిస్తే.. హైదరాబాద్ మహా నగరం ప్రపంచంలోనే అత్యంత సురక్షిత నగరంగా నిలబడ్డది. ఇవాళ కమాండ్ సెంటర్ ఉంది కానీ, దాని మీద పోలీస్ కమాండ్ లేదు. సీసీ కెమెరాలను పక్కకు తోసి రేవంత్‌రెడ్డి తెరమీదికి వచ్చారు. మసక బారిన చీకట్లో హంతక ముఠాలు చొరబడ్డాయి. నడిరోడ్డు మీదనే కత్తులు కోలాటం చేస్తున్నాయి. పట్టపగలు హత్యలు జరుగుతున్నాయి. నేరగాళ్లు వ్యాపారుల కణతలకు తుపాకులు పెట్టి డబ్బు వసూలు చేస్తున్నారు. ఇండ్ల మీద పడి దొంగలు దోచుకుంటున్నారు.తమ మనోఫలకం మీద పైలంగా దాచుకున్న కేసీఆర్ పదేండ్ల అభివృద్ధిని, ఇప్పుడు కండ్లారా చూస్తున్న ఈ రెండేండ్ల విధ్వంసాన్ని జనులు సరిపోల్చి చూస్తున్నారు. రెండు ప్రభుత్వాల తీరును బేరీజు వేసుకున్నారు. ఎకడ పోగొట్టుకున్నారో తేల్చుకున్నారు. పోగొట్టుకున్న చోటనే వెతుకోవాలని నిర్ధారించుకున్న రు. అందుకే బీఆర్ఎస్ సభ పెడితే జనం పోటెత్తుతున్నారు. కేటీఆర్ గొంతువిప్పితే చప్పట్లు చరుస్తున్నారు. ఆయన అడుగులు వేస్తే జనం చెయ్యెత్తి జై కొడుతున్నారు. జై కేసీఆర్ అని నినదిస్తున్నారు. జూబ్లీహిల్స్ బస్తీలలో ఎక్కడ చూ సినా కనిపిస్తున్న యథార్థ దృశ్యాలివి. జనాభిమానాన్ని అంచనా వేయడానికి కష్టపడి సర్వే లు కూడా చేయనవసరం లేదు. జూబ్లీహిల్స్ బస్తీల పొంటి అకడకడా జనంతో ముచ్చటిస్తే చాలు నాడి తెలిసిపోతున్నది. పేదవర్గాల ప్రజలు కేసీఆర్ వెనుక సమీకృతమై ఉన్న సదృశ్యం స్పష్టంగా కనిపిస్తున్నది. రెండేండ్ల విధ్వంసంతో దుంప నాశనమైన సగటు ప్రజా జీవనం నిలువుటద్దంలో బయల్పడుతున్నది.ఇటీవలి కాలంలో ఒక డజన్‌కు పైగా స్వతంత్ర సర్వేలు, ప్రైవేటు, ప్రభుత్వ సర్వేలు బయటకు వచ్చాయి. ప్రతి సర్వే కూడా కారుదే జోరని విశ్లేషించింది. పురుష ఓటర్లను మించిన ఆధిక్యత మహిళా ఓటర్లలో కనిపించింది. మహిళా ఓటర్ల కంటే మైనార్టీలది ఆధిపత్యమని అన్ని సర్వేల్లోనూ వ్యక్తమైంది.కేకే సర్వే అయితే టీఆర్ఎస్‌కు 55.2 శాతం ఓటు షేర్ వచ్చింది. కాంగ్రెస్ పార్టీ 37.8 వద్ద ఆగిపోయింది. రెండు పార్టీల మధ్య 17.5 శాతం ఓట్లు తేడా ఉన్నదని విశ్లేషించింది. చాణక్య, బిలియన్ కనెక్ట్ మైనారిటీ, వోటా మీడియా హౌజ్, పీపుల్స్ ఇన్‌సైట్, కోడ్‌మో కనెక్టింగ్ తదితర సర్వేలలో బీఆర్ఎస్ పదేండ్ల పాలనను ప్రజలు సంపూర్ణంగా ఆమోదించారు. ప్రముఖ తెలుగు మీడియా హౌజ్‌లు చేసిన సర్వేలలో తమ జీవితాల్లో వెలుగులు పూయించి, బిడ్డల భవిష్యత్తుకు కొండంత భరోసా ఇచ్చిన కేసీఆర్ హయాంను పదే పదే తలచుకుంటున్నారు.యుద్ధ ఫలితం తనకు వ్యతిరేకమని కాంగ్రెస్‌కు తేలిపోయింది. దాంతో కణిక నీతి అప్‌డేటెడ్ వెర్షన్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం జనంలోకి చొప్పించింది. ఆరు గ్యారెంటీల మాదిరి మాయ చేసి మభ్యపెట్ట చూస్తున్నది. తొలుత బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత కన్నీళ్లను ఎగతాళి చేశారు.ఆమె బిడ్డలపై పోలీసులను ప్రయోగించి భయపెట్ట చూశారు. నామినేషన్ పత్రాలు చెల్లకుండా చేయడానికి సర్వశక్తులొడ్డారు. అవి అసాధ్యం కావడంతో అజారుద్దీన్‌ను తెరమీదికి తెచ్చారు. మంత్రి పదవి ఇచ్చారు. మైనారిటీ సంక్షేమం కోసమే మంత్రి పదవి అని నమ్మబలికారు. కాంగ్రెస్‌తోనే ముస్లింలకు ఇజ్జత్ అన్నారు. అవీ తేలిపోయాయి. మరో ప్రయత్నంగా మాగంటి గోపీనాథ్ కుటుంబం మీద పడ్డరు. ఆయన వృద్ధ తల్లిని రోడ్డుమీదకి తీసుకొచ్చిన్రు. కొడుకు మరణంలో దోషం ఉందని గాంధీ భవన్ నుంచి తెచ్చిన స్క్రిప్ట్ చదివించిన్రు. మభ్యపెట్టి కుటుంబాలను విడగొట్టే సామాజిక కేళిలో కాంగ్రెస్‌ది ఆరితేరిన చెయ్యే. కానీ, కాంగ్రెస్ వేస్తున్న ప్రతి కూటపు ఎత్తులను జూబ్లీహిల్స్ బహుజన ఓటర్లు, మైనారిటీ ప్రజలు పసిగట్టిన్రు. యుద్ధ భీరుని చేతి కత్తి గుంజుకొని యుద్ధం చేసే వీరునికే అందించాలనే ఆలోచనకు వచ్చిన్రు. నవంబర్ 11 మోకా కోసం ఎదు రుచూస్తున్నారు. కారు గుర్తుకు ఓటు వెయ్యాలని సిద్ధమైన్రు. సారు.. కారు.. మళ్లీ జోరు.. అని నినదిస్తున్నరు.

# మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది...- మెదక్ ఎమ్మెల్యే రోహిత్...







మెదక్, నవంబర్ 10 ( అక్షర కలం కలం):-

మత్స్యకారుల ఆర్థికఅభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు అన్నారు. సోమవారం మెదక్ మండలం కొంటూరు చెరువులో చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ 35వేల కోట్లు రుణమాఫీ చేసి రైతులను ఆదుకున్నామన్నారు. ఇందిరమ్మ ఇళ్ళు, గృహ లక్ష్మి, మహాలక్ష్మి పథకాలు ప్రజలకు ఉపయోగపడుతున్నాయన్నారు. ఎంతగానో ప్రజల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మత్స్యకారుల సంక్షేమంలో భాగంగా వారికి ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు.మత్స్యకారుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం చేపట్టినటువంటి 100 శాతం రాయితీ తో చేపపిల్లల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మండలం కోంటూర్ పెద్ద చెరువులో 1,84,500 చేప పిల్లలు విడుదల చేసినట్టు చెప్పారు. అర్హులైన ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తామన్నారు. నిర్మాణం లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో మాట్లాడారు. జిల్లాలోని (309) మత్స్య పారిశ్రామిక సహకార సంఘములలో గల (16,820) సభ్యులకు జీవనోపాది కలుగుట వలన వారి యొక్క జీవన ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి మల్లేశం, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు ఎం రామకృష్ణ, అధ్యక్షులు ఎల్ల బోయిన ప్రశాంత్, డైరెక్టర్ జి దేవేందర్, జి అంజయ్య, సంబంధిత ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగానికి పునాదులు వేసిన మౌలానా

## ఆజాద్ జయంతి సందర్భంగా స్మరించుకున్న రేవంత్

హైదరాబాద్, ( అక్షర కలం కలం):-

:భారత దేశ తొలి విద్యా శాఖ మంత్రిగా పని చేసి దేశ విద్యా రంగానికి పునాదులు వేసిన ఘనత మౌలానా అబుల్ కలాం ఆజాద్‌కే దక్కుతుందని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. మౌలానా జయంతి సందర్భంగా విద్యారంగ ప్రగతికి ఆయన చేసిన సేవలను ముఖ్యమంత్రి స్మరించుకున్నారు. మహనీయుడి జయంతి రోజునే నవంబరు 11న జాతీయ విద్యా దినోత్సవం నిర్వహించుకుంటున్నా మని చెప్పారు. సెంట్రల్ అడ్వైజరీ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ చైర్మన్‌గా, వయోజన అక్షరాస్యత, సార్వత్రిక ప్రాథమిక విద్య, 14 సంవత్సరాల్లోపు బాలబాలికలందరికీ నిర్బంధ ఉచిత విద్య, వృత్తి శిక్షణలతో పాటు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఏర్పాటు వంటి విభిన్న విధానాలతో దేశంలో విద్యారంగాభివృద్ధికి ఆజాద్ ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. మౌలానా ఆజాద్ స్ఫూర్తితో విద్యా రంగంలో రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. అందులో భాగంగానే గ్రామీణ, నిరుపేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో నాణ్యమైన ఉచిత విద్య అందించేందుకు ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నట్లు వివరించారు. ఐటీఐలను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆధునిక సాంకేతిక కేంద్రాలుగా అప్ గ్రేడ్ చేశామని తెలిపారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుతో పాటు ఉపాధ్యాయులు, లెకర్చర్ల నియామకంతో రాష్ట్రంలో విద్యాభివృద్ధికి పాటుపడుతున్నామని పేర్కొన్నారు. జాతీయోద్యమంలో పాల్గొనడంతో పాటు అఖిల భారత కాంగ్రెస్ కమిటీకి అధ్యక్షునిగా ఆజాద్ ఎనలేని సేవలు అందించారని సీఎం కొనియాడారు. ఖిలాఫత్ ఉద్యమములో పాల్గొని బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకముగా పోరాడారని గుర్తు చేశారు. జాతీయోద్యమములో హిందూ ముస్లిం ఐక్యతను కోరుకొని దేశ విభజనను వ్యతిరేకించాడని తెలిపారు. స్వాతంత్యం÷-ర అనంతరం మైనారిటీలకు గొంతుకగా నిలిచారని పేర్కొన్నారు.

# ఢిల్లీ ఎర్రకోట వద్ద భారీ పేలుడు

## కారులో పేలుడు పదార్థాలను రిమోట్‌తో పేల్చివేత

## 8మంది మృతి..పలువురికి గాయాలు

## ఢిల్లీలో రెడ్ అలర్ట్ ప్రకటించిన పోలీసులు

## ముమ్మరంగా గాలింపు చర్యలు

న్యూఢిల్లీ, ( అక్షర కలం కలం):-

దేశ రాజధాని దిల్లీలో భారీ పేలుడు సంభవించింది. ఎర్రకోట మెట్రో స్టేషన్ గేట్ నంబర్ 1 వద్ద పార్కింగ్ స్థలంలో నిలిపి ఉంచిన ఓ కారులో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 8 మంది మృతి చెందగా 24 మంది గాయపడ్డారు. క్షతగాత్రులను స్థానిక ఎల్ఎన్‌జేపీ ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతుల సంఖ్య పెరిగే ప్రమాదం ఉంది. పేలుడు ధాటికి మృతదేహాలు ఛిద్రమయ్యాయి. సోమవారం సాయంత్రం 6.55 గంటలకు పేలుడు సమాచారం అందినట్లు అగ్నిమాపక శాఖ ప్రకటించింది. ప్రమాదం అనంతరం ఏడు అగ్నిమాపక వాహనాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. పేలుడు నేపథ్యంలో దిల్లీలో పోలీసులు హైఅలర్ట్ ప్రకటించారు. దిల్లీ పోలీసు విభాగానికి చెందిన ప్రత్యేక దర్యాప్తు బృందం సహా క్లూస్ టీమ్ ఘటనా స్థలికి చేరుకున్నాయి. ప్రమాదం అనంతరం స్థానికంగా భీతావహ వాతావరణం నెలకొంది. పేలుడు ధాటికి చుట్టుపక్కనే ఉన్న పలు కార్లు, ద్విచక్ర వాహనాలు ధ్వంసమయ్యాయి. కారులో ఉంచిన పేలుడు పదార్థాలను దూరం నుంచి ఎవరైనా రిమోట్ కంట్రోల్ సాయంతో పేల్చి ఉంటారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే, ప్రతి సోమవారం దిల్లీలోని పర్యాటక ప్రదేశాలు, మార్కెట్లకు సెలవు కావడంతో ప్రమాదం తీవ్రత తక్కువగా ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ పేలుడు జరిగినప్పుడు నేను గురుద్వారా వద్ద ఉన్నాను. భారీ శబ్దం వినిపించింది. అదేంటో మాకు అర్థంకాలేదు. అంత పెద్దగా వినిపించింది. ఆ వాహనానికి సమీపంలో ఉన్న మరికొన్ని వాహనాలూ పూర్తిగా దగ్ధమయ్యాయఅని ఓ ప్రత్యక్ష సాక్షి వెల్లడించారు. పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. 7 ఫైరిరజన్ల సహాయంతో మంటలను ఆర్పే ప్రయత్నం చేస్తున్నారు. ఢిల్లీ స్పెషల్ పోలీస్ ఫోర్స్ కూడా ఘటనా స్థలికి చేరుకుంది. పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. దిల్లీ పోలీసు విభాగానికి చెందిన ప్రత్యేక దర్యాప్తు బృందం సంఘటనా స్థలానికి చేరుకుంది. --------------

# శివ సీక్వెల్ ఆలోచన లేదు

## కేవలం నాగార్జునను దృష్టిలో పెట్టుకని తీసా

## డైక్టర్ రామ్‌గోపాల్ వర్మ స్పష్టీకరణ

హైదరాబాద్,







:టాలీవుడ్ మూస ధోరణిని మార్చిన చిత్రాల్లో 'శివ' ఒకటి. టెక్నికల్‌గానూ ట్రెండ్ సెట్ చేసింది. ఆ మూవీ ఈ నెల 14న రీ రిలీజ్ కానున్న సందర్భంగా నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ సీక్వెల్‌పై ప్రశ్నించగా స్పందించారు. 'మళ్లీ 'శివ' తెరకెక్కించాల్సి వస్తే ఎవరితో తీస్తారు?' అని అడగ్గా.. 'శివ' కేవలం నాగార్జున కోసమేనని, ఆయన్ను తప్ప మరొకరని ఊహించుకోలేనన్నారు. 'ఒకవేళ సీక్వెల్ చేయాల్సి వస్తే నాగచైతన్య, అఖిల్‌లో ఎవరిని హీరోగా తీసుకుంటారు?' అన్న ప్రశ్నకు ఎవరూ కాదని సమాధానమిచ్చారు. శివ' విడుదలై 36 ఏళ్లైనా ఇంతటి ప్రేక్షకాదరణ దక్కుతుందని ఎప్పుడూ అనుకోలేదని నటుడు నాగార్జున అన్నారు. ఇదంతా చూస్తుంటే నమ్మశక్యంగా లేదు. నాకు ఇదో కొత్త అనుభూతి. వర్మ అప్పట్లో ఎంత ఇష్టపడి ఈ సినిమాని తెరకెక్కించాడో.. ఇప్పుడు రీ రిలీజ్ కోసం అంతే ప్రేమతో ఆర్నెల్లుగా వర్క్ చేశాడని అన్నారు. ఆయనకు ఎప్పటికీ నేను కృతజ్ఞుడిని. 'శివ' విడుదలైన రోజుల్లో.. చాలామంది అందులోని సౌండ్ గురించి మాట్లాడారు. అధునాతన సాంకేతిక సాయంతో దానిని ఇప్పుడు మరింత అద్భుతంగా మార్చాం అని నాగార్జున తెలిపారు. ఏ సినిమాలోనూ హీరో టెన్షన్ పడే సన్నివేశాలు ఉండటం లేదు. ఇంట్రడక్షన్ సీన్/సాంగ్‌తోనే ఏదైనా చేసేస్తాడని చెప్పకనే చెబుతున్నారు. 'శివ'లో కథానాయకుడు సాధారణ వ్యక్తి. అలా ఉంటేనే హీరోయిజం ఎలివేట్ అవుతుంది. ఇలాంటి ప్రయత్నాలు ఎవరూ చేయట్లేదు కనుక మళ్లీ 'శివ'కు మీరు కనెక్ట్ అవుతారని ఆర్జీవీ ఆశాభావం వ్యక్తం చేశారు.

# మహేశ్‌బాబు సినిమాలో శృతి పాట



హైదరాబాద్,

మహేశ్‌బాబు హీరోగా రాజమౌళి తెరకెక్కిస్తున్న క్రేజీ ప్రాజెక్టు 'ఎస్ఎస్ఎంబీ 29' వర్కింగ్ టైటిల్. ఈ సినిమా తొలి వేడుకను రామోజీ ఫిల్మ్ సిటీలో ఈ నెల 15న భారీ స్థాయిలో నిర్వహించనున్న సంగతి తెలిసిందే. టైటిల్‌ని ప్రకటించడంతో పాటు ఇంకా ఏవేం సర్‌ప్రైజ్‌లు ఇస్తారా? అని సినీ ప్రియులంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా.. ఎవరూ ఊహించని అప్‌డేట్ వచ్చింది. ఈ చిత్రంలో తాను పవర్‌ఫుల్ పాట పాడినట్లు నటి శ్రుతి హాసన్ తెలిపారు. కీరవాణి సంగీత దర్శకత్వంలో పాడటం ఆనందంగా ఉందంటూ పోస్టు పెట్టారు. ఆయనతో కలిసి దిగిన ఫొటోను పంచుకున్నారు.

# యూపి స్కూళ్లలో వందేమాతరం తప్పనిసరి

## పిల్లలకు దేశభక్తి అలవాటు చేయాలన్న యోగి

లక్నో,

ఉత్తర్ ప్రదేశ్‌లో యోగి సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఆ రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థల్లో ఇకమీదట వందేమాతరం గేయాన్ని తప్పనిసరిగా ఆలపించాలని సీఎం యోగి ఆదిత్యనాథ్ సోమవారం తెలిపారు. ఈ మేరకు గోరఖ్‌పూర్‌లో 'ఏక్తా యాత్ర పేరిట నిర్వహించిన సామూహిక వందేమాతరం కార్యక్రమంలో ఆయన ఈ ప్రకటన చేశారు. ఇలా ప్రతీ పాఠశాలలో జాతీయ గేయాన్ని పాడటం ద్వారా.. పిల్లలకు చిన్ననాటి నుంచే దేశభక్తితో పాటు జాతీయ గేయంపై గౌరవభావం వంటివి అలవడతాయన్నారు. వందేమాతరంను వ్యతిరేకించే వారు దేశ ఐక్యత, సమగ్రతను అవమానించినట్టేనని ఈ సందర్భంగా యోగి అన్నారు. దేశంలో నివసించే ప్రతి పౌరుడూ విధేయతగా, ఐక్యత కోసం పనిచేయాలని కాంక్షిస్తున్నట్టు ఆయన చెప్పారు. కులం, ప్రాంతం, భాషల పేరుతో సమాజాన్ని విభజించే వంటి అంశాలను గుర్తించి ఎప్పటికప్పుడు వాటిని వ్యతిరేకించాలని యోగి సూచించారు. ఇలాంటి విభజనలు కొత్త జిన్నాలను సృష్టించే కుట్రలో భాగమని అని ఆయన చెప్పుకొచ్చారు. దేశంలో నూతన జిన్నాలకు తెరలేపకుండా అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. భారత స్వాతంత్య ఉద్యమ సమయంలో ఎందరికో స్ఫూర్తి రగిలించిన 'వందేమాతరం' గేయాన్ని 1875 నవంబర్ 7న బంకిం చంద్ర ఛటర్జీ రచించారు. ఇది తొలిసారిగా 'ఆనంద్‌మఠ్' నవలలో ప్రచురితమైంది. ఈ గేయానికి 2025 నవంబర్ 7 నాటికి 150 వసంతాలు పూర్తయ్యాయి.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

స్పోర్ట్స్



# సిరీస్ నెగ్గిన సూర్య సేన

## భారత్, ఆస్ట్రేలియా చివరి టీ20 రద్దు

భారత్, ఆస్ట్రేలియా జట్ల మధ్య కీలకంగా మారిన చివరిదైన ఐదవ %ు%20 మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. ఈ టీ20 మ్యాచ్‌లో కేవలం 4.5 ఓవర్ల ఆట మాత్రమే జరిగింది. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఇండియా ఓపెనర్లు 4.5 ఓవర్లలో 52 పరుగులు చేసి దూకుడు కొనసాగించారు. కానీ గబ్బాలో వర్షం కురవడంతో మ్యాచ్ మొదట తాత్కాలికంగా నిలిపివేశారు. ఎంతకీ వర్షం తగ్గకపోవడం, కొన్ని ఓవర్లపాటు సైతం నిర్వహించే అవకాశం లేకపోవడం.. చాలా సమయం వృథా కావడంతో 5వ టీ20 మ్యాచ్ రద్దు చేస్తున్నట్లు అంపైర్లు ప్రకటించారు. దీంతో ఆస్ట్రేలియాతో జరిగిన ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను భారత్ 2-1 తేడాతో కైవసం చేసుకుంది.బ్రిస్బేన్‌లోని చారిత్రాత్మక గబ్బా స్టేడియంలో సిరీస్‌లో కీలకమైన 5వ %ు20×% మ్యాచ్‌లో టాస్ నెగ్గిన ఆస్ట్రేలియా కెప్టెన్ బౌలింగ్ ఎంచుకున్నాడు. దాంతో భారత్ ఫస్ట్ బ్యాటింగ్‌కు దిగింది. ఓపెనర్లు శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ భారత ఇన్నింగ్స్‌ను ప్రారంభించారు. కచ్చితంగా సిరీస్ నెగ్గాలన్న కసితో విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మ, వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఆసీస్ బౌలర్లను ఎదుర్కొని బ్యాట్‌లు ఝుళిపించడం ప్రారంభించారు. తొలి రెండు ఓవర్లలో 19 పరుగులు చేసిన ఓపెనర్లు, నాలుగు ఓవర్లలోనే స్కోరు 47కి తీసుకెళ్లారు. ఐదవ ఓవర్ కొనసాగుతుండగా వర్షం మొదలైంది. ఆ ఓవర్లో చివరి బంతి వేయడానికి ముందు భారీ వర్షం కారణంగా ఆట తాత్కాలికంగా నిలిపివేశారు. దాదాపు రెండు గంటల 15 నిమిషాల పాటు మ్యాచ్ తిరిగి ప్రారంభం కాకపోవడంతో, నిర్వహించే అవకాశం లేదని సిరీస్ లో కీలకమైన చివరి టీ20 మ్యాచ్ రద్దు చేసినట్లు ప్రకటించారు. ఈ టీ20 సిరీస్‌లోని మొదటి మ్యాచ్ కూడా వర్షం కారణంగా రద్దు కావడం తెలిసిందే. 161.38 స్ట్రైక్ రేటుతో 163 పరుగులు చేసిన



భారత ఓపెనర్ అభిషేక్ శర్మ ప్లే ఆఫ్ ద సిరీస్‌గా నిలిచాడు. సిరీస్ లో అతడి అత్యధిక స్కోరు 68. శుభ్‌మన్ గిల్ సారథ్యంలో భారత్ ఇటీవల వన్డే సిరీస్ కోల్పోయింది. అయితే టీ20 సిరీస్ నెగ్గాలని ఆశించిన సూర్యకుమార్ యాదవ్ సేనకు ఊరట లభించింది. వన్డే సిరీస్ ఓటమికి టీ20 సిరీస్ గెలుపుతో టీమిండియా ప్రతీకారం తీర్చుకుంది. ఆస్ట్రేలియాతో గబ్బాలో ఐదవ టీ20 మ్యాచ్ జరగాల్సి ఉండగా.. కేవలం 4.5 ఓవర్లు మాత్రమే ఆట సాధ్యం కావడంతో మ్యాచ్ రద్దు చేశారు. భారీ వర్షం కారణంగా ఆస్ట్రేలియాకు కీలకమైన చివరి టీ20 రద్దు అయింది. దాంతో చివరి మ్యాచ్ రద్దయిన భారత్ 2-1 తేడాతో ఆస్ట్రేలియాపై టీ20 సిరీస్ సాధించింది. తొలి టీ20 వర్షార్పణం కాగా, రెండవ టీ20 మ్యాచ్ లో ఆస్ట్రేలియా 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది. 3వ %జ%20 మ్యాచ్ లో ఇండియా 5 వికెట్లతో విజయం సాధించింది. నాల్గవ %జ%20 మ్యాచ్ లోనూ భారత్ గెలుపొందింది. బ్రిస్బేన్ లోని గబ్బాలో 5వ టీ20 మ్యాచ్ సైతం వర్షార్పణం కావడంతో సిరీస్ భారత్ సొంతం చేసుకుంది. కాగా ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. పిచ్ కండిషన్స్ నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పాడు. 'మేం ముందుగా బౌలింగ్ చేస్తాం. చూడటానికి మంచి పిచ్‌లా కనిపిస్తోంది. ఈ గొప్ప స్టేడియంలో ఆడటం ఎప్పుడూ మంచి అనుభూతిని ఇస్తుంది. ఈ సిరీస్‌ను డ్రా చేసేందుకు ఈ మ్యాచ్ మాకు మంచి అవకాశం. ఈ సిరీస్‌లో ఇప్పటికే చాలా ఆడాం. ఇరు జట్లు గొప్ప ప్రదర్శన చేసాయి. గత మ్యాచ్‌లో పిచ్ కండిషన్స్ విభిన్నంగా ఉన్నాయి. భారత్ అద్భుతంగా బౌలింగ్ చేసింది. ఈ మ్యాచ్ పరిస్థితులు వేరు. తుది జట్టులో ఎలాంటి మార్పులు చేయలేదు.'అని మిచెల్ మార్ష్ చెప్పుకొచ్చాడు.'మ్యాచ్‌లు ఓడిపోనంత వరకు టాస్ ఓడినా పోయిదేం ఏం లేదు. టాస్‌తో సంబంధం లేకుండా మేం మా సత్తా చాటాలనుకుంటున్నాం. జట్టు లక్ష్యాన్ని అర్థం చేసుకోవడం ఎప్పుడైన కీలకం. గత మ్యాచ్‌లో ఆ వికెట్ 200 పరుగులు చేసేది కాదని బ్యాటర్లంతా గ్రహించారు. గత మ్యాచ్‌లో అన్ని విభాగాల్లో రాణించాం. అదే ప్రదర్శనను కొనసాగించాలనుకుంటున్నాం.ద్వైపాక్షిక సిరీస్‌లు గెలవడం ఎప్పుడైనా మంచిదే. అదే సమయంలో ఎలాంటి కాంబినేషన్‌తో బరిలోకి దిగాలనేది కూడా కీలకమే. పొట్టి ఫార్మాట్‌లో ఓపెనర్లు మినహా ప్రతీ ఆటగాడు ఏ స్థానంలోనైనా బ్యాటింగ్ చేసేందుకు సిద్దంగా ఉండాలి. తుది జట్టులో ఒక మార్పు చేశాం. తిలక్ వర్మకు రెస్ట్ ఇచ్చి రింకూ సింగ్‌ను తీసుకున్నాం. రింకూ సింగ్‌కు అవకాశం ఇవ్వాలనే ఈ నిర్ణయం తీసుకున్నాం.'అని సూర్యకుమార్ యాదవ్ చెప్పుకొచ్చాడు.

# టీ20 క్రికెట్‌లో అభిషేక్ శర్మ ప్రపంచ రికార్డు

టీమిండియా యువ ఓపెనర్ అభిషేక్ శర్మ అరుదైన ఘనత సాధించాడు. అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో అత్యంత వేగంగా (బంతుల పరంగా) 1000 పరుగులు చేసిన ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. ఆసీస్‌తో ఐదో టీ20 మ్యాచ్‌లో వ్యక్తిగత స్కోరు 11 పరుగుల వద్ద అభిషేక్ శర్మ ఈ ఘనత అందుకున్నాడు.భారత యువ ఓపెనర్ అభిషేక్ శర్మ ప్రపంచ క్రికెట్‌లో చరిత్ర సృష్టించాడు. ఆస్ట్రేలియాతో బ్రిస్బేన్‌లోని గబ్బా మైదానంలో జరిగిన ఐదవ టీ20 మ్యాచ్‌లో అతను టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో 1000 పరుగుల మైలురాయిని తక్కువ బంతుల్లో పూర్తి చేసి కొత్త ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. 24 ఏళ్ల ఈ ఎడమచేతి వాటం బ్యాటర్.. 528 బంతుల్లోనే 1000 పరుగులు పూర్తి చేశాడు. ఈ రికార్డు ఇంతకుముందు ఆస్ట్రేలియా బ్యాటర్ టిమ్ డేవిడ్ పేరిట ఉండేది. టిమ్ డేవిడ్ 569 బంతుల్లో 1000 పరుగులు సాధించాడు.అభిషేక్ శర్మ ఈ ఘనతను సాధించడం ద్వారా భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ రికార్డును కూడా అధిగమించాడు. సూర్యకుమార్ 573 బంతుల్లో ఈ మైలురాయిని చేరుకున్నాడు. అభిషేక్ శర్మ 29 మ్యాచ్‌లలో 28 ఇన్నింగ్స్‌ల్లో 1000 పరుగులు పూర్తి చేశాడు. విరాట్ కోహ్లీ 29 మ్యాచ్‌ల్లో 27 ఇన్నింగ్స్‌ల్లో 1000 పరుగులు పూర్తి చేసి వేగవంతమైన భారత ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. ఇప్పుడు అభిషేక్ రెండవ స్థానంలో నిలిచాడు.



# కువైట్, యుఎఇ, నేపాల్‌పై పరాజయాలు

దినేష్ కార్తీక్ కెప్టెన్సీలో భారత క్రికెట్ జట్టు హాంకాంగ్ సిక్సెస్ టోర్నమెంట్‌లో నిరాశపరిచే ప్రదర్శన కనబరిచింది. ఇది ఆరుగురు ఆటగాళ్ల జట్లు పాల్గొన్న ప్రత్యేకమైన ఆరు ఓవర్ల టోర్నమెంట్. భారతదేశం ఫేవరెట్‌లలో ఒకటిగా పరిగణించబడింది, కానీ మైదానంలో ఏమి జరిగిందో నిజంగా దిగ్భ్రాంతికరమైనది. దినేష్ కార్తీక్, రాబిన్ ఉతప్ప, ప్రియాంక్ పంచల్, అభిమన్యు మిథున్, స్టువర్ట్ బిన్నీ మరియు షాబాజ్ నదీమ్ వంటి ఆటగాళ్లు జట్టులో ఉన్నప్పటికీ, భారతదేశం మొదటి నాలుగు మ్యాచ్‌లలో పాకిస్తాన్‌ను మాత్రమే ఓడించగలిగింది. వర్షం 12 ఓవర్ల ఆటను పూర్తిగా ఆపివేసిన తర్వాత పాకిస్తాన్‌పై విజయం కేవలం 2 పరుగుల స్వల్ప తేడాతో వచ్చింది. ఆ తర్వాత కువైట్, యుఎఇ మరియు నేపాల్‌పై పరాజయాలు ఎదురయ్యాయి. కువైట్‌తో జరిగిన పూల్ సి మ్యాచ్‌లో 27 పరుగుల తేడాతో భారత్ జట్టు తొలి ఎదురుదెబ్బను చవిచూసింది. ముందుగా బౌలింగ్ ఎంచుకున్న భారత్, కువైట్ దూకుడు బ్యాటింగ్‌ను అదుపు చేయడంలో విఫలమైంది. యాసిన్ పటేల్ 14 బంతుల్లో అజేయంగా 58 పరుగులు చేశాడు, చివరి ఓవర్‌లో వరుసగా ఐదు సిక్సర్లు బాదాడు. ఈ విధ్వంసకర ఇన్నింగ్స్ కారణంగా, కువైట్ 6 ఓవర్లలో 5 వికెట్లకు 106 పరుగులు చేసింది. దీనికి సమాధానంగా, భారతదేశం త్వరగా కీలకమైన వికెట్లను కోల్పోయి 5.4 ఓవర్లలో కేవలం 79 పరుగులకే ఆలౌట్ అయింది. అభిమన్యు మిథున్ 9 బంతుల్లో 26 పరుగులతో టాప్ స్కోరర్. కువైట్‌పై ఓటమి పాలైన కొన్ని గంటల తర్వాత, భారతదేశం %ఖూజు%పై 4 వికెట్ల తేడాతో ఓటమి పాలైంది. ముందుగా బ్యాటింగ్ చేసిన భారతదేశం అభిమన్యు మిథున్ (50) మరియు దినేష్ కార్తీక్ (42) అద్భుతమైన ఇన్నింగ్స్‌లకు 3 వికెట్ల నష్టానికి 107 పరుగులు చేసింది. %ఖూజు% వారి విధ్వంసక బ్యాటింగ్‌తో ఈ మొత్తాన్ని అధిగమించింది. ఖలీద్ షా మరియు సాగిర్ ఖాన్ మొదటి రెండు ఓవర్లలో 42 పరుగులు చేశారు. యుఎఇ 5.5 ఓవర్లలో 111 పరుగులు చేసి, కేవలం రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి, భారత్‌కు వరుసగా రెండో ఓటమిని అందించింది.ఆ రోజు తమ చివరి మ్యాచ్‌లో నేపాల్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ కష్టాలు కొనసాగాయి. భారత బౌలర్లను అలసిపోయిన నేపాల్, వికెట్ కోల్పోకుండా ఆరు ఓవర్లలో 137 పరుగులు చేసింది. ఇది టోర్నమెంట్‌లో అత్యధిక జట్టు స్కోరు. ఒత్తిడిలో భారత బ్యాటింగ్ కుప్పకూలి, 45 పరుగులకే ఆలౌట్ అయి, 92 పరుగుల తేడాతో దారుణమైన ఓటమిని చవిచూసింది.

# కేకేఆర్ నుండి బడా ప్లేయర్లు అవుట్..

గత ఐపీఎల్ సీజన్ కోల్‌కతా నైట్ రైడర్స్‌కు నిరాశపరిచింది. అజింక్య రహానే నాయకత్వంలోని ఈ జట్టు పాయింట్ల పట్టికలో ఎనిమిదో స్థానంలో నిలిచింది. మూడుసార్లు ఐపీఎల్ ఛాంపియన్‌గా నిలిచిన ఈ జట్టు 2024లో తమ ప్రదర్శనకు దగ్గరగా కూడా రాలేదు, శ్రేయాస్ అయ్యర్ వారిని మూడో టైటిల్‌కు నడిపించాడు. అయితే, ఈ సీజన్‌లో ఫ్రాంచైజీకి కొన్ని ఆశాజనకమైన సంకేతాలు కనిపిస్తున్నాయి, ముఖ్యంగా యువ ఆటగాళ్ల నుండి. ఐపీఎల్ 2026 వేలానికి ముందు, జట్లు నవంబర్ 15 గడువులోగా తమ ఆటగాళ్ల రిటెన్షన్‌లను ఖరారు చేసుకోవాలి. వేలం డిసెంబర్‌లో జరుగుతుంది. కానీ వేదిక ఇంకా నిర్ణయించబడలేదు. ఐపీఎల్ వేలానికి ముందు, కెకెఆర్ నిలుపుకోగల ఐదుగురు యువ ఆటగాళ్లను పరిశీలిద్దాం. 23 ఏళ్ల ఫాస్ట్ బౌలర్ హర్షిత్ రాణా ఐపీఎల్ 2024లో తన అద్భుతమైన సీజన్ నుండి వేగంగా పుంజుకున్నాడు. అప్పటి నుండి ఢిల్లీ ఫాస్ట్ బౌలర్ భారతదేశానికి అన్ని ఫార్మాట్లలో ప్రాతినిధ్యం



వహించాడు మరియు తన మాజీ కెకెఆర్ కోచ్, ప్రస్తుత భారత జట్టు ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ నమ్మకాన్ని సంపాదించాడు. 2025 ఐపీఎల్‌లో 13 మ్యాచ్‌ల్లో 29.86 సగటుతో అతను 15 వికెట్లు పడగొట్టాడు, అయితే 2024లో అతని ప్రదర్శన చాలా మెరుగ్గా ఉంది. 2026 ఐపీఎల్‌కు ముందు కెకెఆర్ రాణాను నిలుపుకోవచ్చు.కుడిచేతి వాటం ఫాస్ట్ బౌలర్ వైభవ్ అరోరా ఐపీఎల్ 2025లో కెకెఆర్‌లో అగ్రగామి వికెట్ టేకర్‌గా తనను తాను స్థిరపరచుకున్నాడు. హర్షిత్ రాణా మాదిరిగానే, అతను 2024లో కూడా అద్భుతమైన సీజన్‌ను సాధించాడు మరియు మెగా వేలంలో ?1.80 కోట్లకు తిరిగి కొనుగోలు చేయబడ్డాడు. అరోరా 12 మ్యాచ్‌ల్లో 17 వికెట్లు పడగొట్టి కెకెఆర్ జట్టులో అంతర్భాగంగా స్థిరపడ్డాడు. ఇప్పటివరకు 40 %ఞూ% మ్యాచ్‌ల్లో అతను 36 వికెట్లు పడగొట్టాడు. రింకు సింగ్‌ను ?13 కోట్లకు అట్టిపెట్టుకుంది. గత సీజన్‌లో ఫినిషర్‌గా రింకు సింగ్ పేలవంగా ఆడాడు. 2023లో 474 పరుగుల సీజన్‌తో తనను తాను స్థిరపరచుకున్న తర్వాత, ఉత్తరప్రదేశ్ బ్యాట్స్‌మన్ నిలకడగా పేలవంగా ఆడాడు. 2025లో, అతను 13 మ్యాచ్‌ల్లో 29.42 సగటుతో 206 పరుగులు మాత్రమే చేయగలిగాడు. అయితే, రింకు సింగ్‌ను వదులుకునే మూడ్‌లో లేదు. వారు అతన్ని భవిష్యత్ ఫినిషర్‌గా చూస్తారు.
21 ఏళ్ల అంగ్‌క్రిష్ రఘువంశీ 2025 సీజన్‌లో అద్భుతమైన ప్రదర్శన ఇచ్చాడు, 12 మ్యాచ్‌ల్లో 33.33 సగటుతో 300 పరుగులు చేశాడు. అతను అత్యంత నమ్మకమైన బ్యాట్స్‌మెన్‌లలో ఒకడు మరియు తన విలువను పదే పదే నిరూపించుకున్నాడు. ఈ ముంబై బ్యాట్స్‌మన్ ఇప్పటివరకు లీగ్‌లో కేవలం రెండు హాఫ్ సెంచరీలు మాత్రమే చేశాడు. అతను జట్టు కీలక బ్యాట్స్‌మెన్‌లలో ఒకరిగా స్థిరపడ్డాడు మరియు అతను ఉండటం దాదాపు ఖాయం.

# ఈ ఒక్క మ్యాచ్‌లో రెండు సెంచరీలు

## ధ్రువ్ జురెల్ సంచలన ఇన్నింగ్స్


## సౌతాఫ్రికా ముందు భారీ టార్గెట్

భారత్ ఏ, సౌతాఫ్రికా ఏ జట్ల మధ్య బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో జరుగుతున్న రెండో అనధికారిక టెస్ట్ మ్యాచ్‌లో యువ వికెట్ కీపర్-బ్యాట్స్‌మెన్ ధ్రువ్ జురెల్ సంచలనం సృష్టించాడు. ఈ ఒక్క మ్యాచ్‌లోనే అతను ఏకంగా రెండు సెంచరీలు చేసి, టీమిండియా మేనేజ్‌మెంట్ దృష్టిని ఆకర్షించాడు. జట్టు కష్టాల్లో ఉన్న ప్రతిసారీ అద్భుత ప్రదర్శన చేసిన ధ్రువ్ జురెల్, రాబోయే సౌతాఫ్రికా టెస్ట్ సిరీస్‌కు సెలక్ట్ చేసే విషయంలో తన వాదనను బలంగా వినిపించడమే కాక టీమ్‌లోని కొన్ని స్థానాలకు పెద్ద ముప్పుగా మారాడు. భారత ఏ జట్టు వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ ధ్రువ్ జురెల్.. సౌతాఫ్రికా ఏ జట్టుతో జరుగుతున్న రెండో అనధికారిక టెస్ట్ మ్యాచ్‌లో అద్భుతంగా రాణించాడు. జట్టు 126 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉన్న సమయంలో ధ్రువ్ జురెల్ 175 బంతులు ఎదుర్కొని నాటౌట్‌గా 132 పరుగులు చేశాడు. ఈ ఇన్నింగ్స్ కారణంగానే భారత్ ఏ జట్టు 255 పరుగుల గౌరవప్రదమైన స్కోరును చేరుకోగలిగింది. తొలి ఇన్నింగ్స్‌లో ఫామ్‌ను కొనసాగిస్తూ రెండో ఇన్నింగ్స్‌లో కూడా జురెల్ సెంచరీ నమోదు చేశాడు. ఈసారి కూడా భారత్ 104 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి, రిషబ్ పంత్ గాయం కారణంగా రిటైర్డ్ హర్ట్ అయిన తర్వాత ధ్రువ్ జురెల్ క్రీజులోకి వచ్చాడు. ఈ ఇన్నింగ్స్‌లో అతను 159 బంతులను ఎదుర్కొని 12 ఫోర్ల సాయంతో సెంచరీని పూర్తి చేశాడు. ఈ క్రమంలో హర్ష్ దూబేతో కలిసి ఆరో వికెట్‌కు 184 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పి, భారత్ స్కోరును 300 మార్కు దాటించాడు. సౌతాఫ్రికా టెస్ట్ సిరీస్‌కు ఎంపిక కావడానికి ముందు ధ్రువ్ జురెల్ ఆడిన ఈ రెండు కీలకమైన ఇన్నింగ్స్‌లు, జట్టులో అతని స్థానం గురించి చర్చకు దారితీశాయి. టెస్ట్ సిరీస్‌కు వికెట్ కీపర్‌గా రిషబ్ పంత్ మొదటి ప్రాధాన్యతగా ఉండడం దాదాపు ఖాయం. కానీ, అతని తాజా గాయం సమస్యలను సృష్టించే అవకాశం ఉంది.

# కోచ్, కెప్టెన్ వల్లే నేను చెలరేగుతున్నాను

## ధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మ

టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌కు విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మ ధన్యవాదాలు తెలిపాడు. వారి సహకారంతోనే తాను దూకుడుగా ఆడగలుగుతున్నానని చెప్పాడు. ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా బ్రిస్బేన్‌లోని గబ్బా మైదానం వేదికగా శనివారం జరిగిన ఆఖరి మ్యాచ్ వర్షం కారణంగా రద్దయ్యింది. దాంతో ఈ సిరీస్‌ను టీమిండియా 2-1తో కైవసం చేసుకుంది. ఈ సిరీస్‌లో అద్భుతంగా రాణించిన అభిషేక్



శర్మ(163) ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచాడు.ఈ సందర్భంగా మాట్లాడిన అభిషేక్ శర్మ తన ప్రదర్శనపై సంతోషం వ్యక్తం చేశాడు. 'నేను ఈ సిరీస్ కోసం ఎదురు చూశాను. ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్తున్నామని తెలిసినప్పుడే నేను చాలా ఉత్సాహానికి గురయ్యాను. ఆస్ట్రేలియా పిచ్‌లు బ్యాటింగ్‌కు చాలా అనుకూలంగా ఉంటాయని తెలుసు. ఈ సిరీస్ మధ్యలో కూడా నాకు ఇదే అభిప్రాయం కలిగింది. మేం ఇంకా భారీ లక్ష్యాలను నమోదు చేయాగలమనిపించింది. హాజెల్ వుడ్ వంటి బౌలర్ ఉండటం ఏ జట్టుకైనా ప్రయోజనకరమే. అతను అద్భుతంగా బౌలింగ్ చేశాడు. అతనితో పోరును నేను ఆస్వాదించాను. గతంలోనే బ్యాటర్లు, బౌలర్ల మధ్య పోరును ఆస్వాదిస్తానని చెప్పాను.హాజెల్ వుడ్ వరల్డ్ క్లాస్ బౌలర్. మంచి క్రికెట్ ఆడాలన్నా.. భవిష్యత్తులో మెరుగ్గా రాణించాలన్నా వరల్డ్ క్లాస్ బౌలర్లను ఎదుర్కోవాలి. జట్టు కోసం బాగా ఆడాలంటే ఈ రకమైన బౌలర్లను ఎదుర్కోవాలి. మా కెప్టెన్, కోచ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు. నచ్చినట్లు ఆడమనే స్వేచ్ఛ వారు నాకు ఇచ్చారు. ఒక బ్యాటర్‌గా 20, 30 పరుగులే చేయడం సరికాదు. కానీ, జట్టుకు మూమెంటమ్ సెట్ చేయాలనే బాధ్యతను వారు నాకు ఇచ్చారు. అందుకోసం నేను నెట్స్‌లో, ఆఫ్ సీజన్‌లో బాగా ప్రాక్టీస్ చేశాను.వచ్చే ఏడాది టీ20 ప్రపంచకప్ జరగనుంది. అతిపెద్ద క్రికెట్ టోర్నీ. ప్రపంచకప్ ఆడటం నా కల. చిన్నప్పటి నుంచి ఈ టోర్నీ గురించే కలలు కన్నాను. నా దేశానికి ప్రపంచకప్ అందివ్వాలనుకున్నాను. ఆ టోర్నీకి నేను సిద్దంగా ఉండేలా చూసుకుంటాను.'అని అభిషేక్ శర్మ చెప్పుకొచ్చాడు. ఈ సిరీస్‌లో అభిషేక్ శర్మ 16, 68, 25, 28, 23 నాటౌట్ వరుసగా రాణించాడు.

# త్యాగాలు చేసిన వారికే గౌరవం..

## భారత మహిళల జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్

నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో భారత మహిళల జట్టు చరిత్ర సృష్టించింది. మహిళల వన్డే ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్‌లో సౌతాఫ్రికాను ఓడించి టీమిండియా తొలిసారిగా ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచింది. ఈ చారిత్రక విజయాన్ని సాధించిన తర్వాత, జట్టు సభ్యులు దిగ్గజ మాజీ క్రికెటర్లు మిథాలీ రాజ్, ఝులన్ గోస్వామిలకు ట్రోఫీని అందించి అద్భుతంగా వేడుక చేసుకున్నారు. ఈ భావోద్వేగ ఘట్టంపై భారత మహిళల జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ మొదటిసారిగా స్పందించారు. నవంబర్ 2 న డీవై పాటిల్ స్టేడియంలో ఫైనల్ మ్యాచ్ ముగియగానే, దీప్తి శర్మ బౌలింగ్‌లో నాడిన్ డి క్లెర్క్ క్యాచ్‌ను హర్మన్‌ప్రీత్ కౌర్ అందుకోగానే, భారత మహిళల జట్టు చారిత్రక విజయం నమోదు చేసింది. భారత్ తొలిసారిగా ప్రపంచకప్‌ను గెలుచుకోవడంతో స్టేడియం మొత్తం అభిమానుల జయధ్వానాలతో దద్దరిల్లిపోయింది. ట్రోఫీని అందుకున్న వెంటనే, హర్మన్‌ప్రీత్ నేతృత్వంలోని జట్టు తమ విజయాన్ని వారికి ముందు వచ్చిన, భారత మహిళా క్రికెట్ కోసం ఎంతో కృషి చేసిన మిథాలీ రాజ్, ఝులన్ గోస్వామి, అంజుమ్ చోప్రా వంటి మాజీ ఆటగాళ్లకు అంకితం చేసింది. ఈ గౌరవ సన్మానం గురించి హర్మన్‌ప్రీత్



కౌర్ మొదటిసారిగా ఐసీసీ రివ్యూ ప్లాట్‌ఫామ్‌పై స్పందించారు. ఈ చర్య వెనుక గల ఉద్దేశాన్ని ఆమె వివరించారు. "గతంలో కష్టపడి, పోరాడిన వారందరినీ మేము కేవలం గౌరవించాలని అనుకున్నాము. అనేక కష్టాలను ఎదుర్కొని, మహిళల క్రికెట్‌ను ఈ స్థాయికి తీసుకురావడంలో కృషి చేసిన వారిని మేము గుర్తించాలనుకున్నాము." అని హర్మన్‌ప్రీత్ తెలిపారు. అంతకుముందు ప్రపంచకప్‌లో ఓడిపోయినప్పుడు తాము చాలా బాధపడ్డామని, ముఖ్యంగా అది ఝులన్ దీ, మిథాలీ దీలకు చివరి ప్రపంచకప్ కావడంతో వారి కోసం గెలవలేకపోయామని తానూ, స్మృతి మంధాన కూర్చుని చర్చించుకున్నట్లు ఆమె గుర్తు చేసుకున్నారు. భవిష్యత్తులో ప్రపంచకప్ గెలిస్తే, ఆ క్షణాన్ని మాజీ ఆటగాళ్లతో పంచుకోవాలని అప్పుడే నిర్ణయించుకున్నట్లు హర్మన్‌ప్రీత్



కౌర్ వెల్లడించారు. "మేము భవిష్యత్తులో గెలిస్తే, వారు తప్పనిసరిగా స్టేడియంలో ఉండేలా చూసుకోవాలని నిర్ణయించుకున్నాము. వారి ముందు ఆ ట్రోఫీ క్షణాన్ని మేము బంధించాలని నిజంగా కోరుకున్నాము. అది మాకు చాలా చాలా ప్రత్యేకమైన క్షణం" అని హర్మన్‌ప్రీత్ చెప్పారు. ఆ సమయంలో అక్కడ మిథాలీ, ఝులన్ సహా అందరూ ఉండటం తమకు చాలా సంతోషాన్ని ఇచ్చిందని, వారి లేకుండా ఈ విజయ క్షణాన్ని తాము అస్సలు ఊహించుకోలేదని హర్మన్‌ప్రీత్ కౌర్ ఎమోషనల్‌గా వ్యాఖ్యానించారు.

# జిల్లాలో రైతులకు ఇబ్బంది లేకుండా వేగంగా ధాన్యం కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు.

**సూర్యాపేట అక్షర కలం**



సోమవారం జిల్లాలోని ఆర్డీవోలు, తహసిల్దార్లు, ఏపీఎంలు, సీసీలు, పీ ఏ సి ఎస్ సీఈవో లతో వెబ్ ఎక్స్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 4 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం దిగుబడి రావచ్చని అందుకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలు కూడ ప్రారంభించడం జరిగినదని రాబోవు రెండు, మూడు వారాలు కీలకం కావున ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం వేగంగా రోజుకు 5000 మెట్రిక్ టన్నులు కొనుగోలు జరిగే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని ప్రతిరోజు తాసిల్దార్ లు ఆయా మండలాల గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు తనిఖీ చేయాలని, సెంటర్ ఇన్చార్జిలు కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని తేమ శాతం పరిశీలించి వెంటనే కాంటాలు వేయాలని కాంటాలు వేసిన వెంటనే వివరాలు ట్యాబ్ లో నమోదు చేయాలని, మిల్లులలో దిగుమతి అయిన వెంటనే ట్రక్ షీట్ తెప్పించుకోవాలని ఈ విధంగా చేయుట వలన మాత్రమే రైతుల ఖాతాలో డబ్బులు జమ అవుతాయని కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని నిల్వ ఉంచకుండా ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని ఇంకా ఎక్కడైనా కొనుగోలు కేంద్రాలలో సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ అన్నారు. అదనపు కలెక్టర్ కె సీతా రామారావు, డిఆర్డిఓ వివి అప్పారావు , పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాము, డిఎస్ఓ మోహన్ బాబు,డి సి ఓ పి. ప్రవీణ్ కుమార్, జిల్లా ఇంచార్జ్ వ్యవసాయ అధికారి నివేదిత, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగేశ్వర్ శర్మ, ట్రాన్స్పోర్ట్ అధికారులు తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేయాలి

**అక్షర కలం, మందమర్రి నవంబర్ 10:**



పట్టణంలోని మార్కెట్ వ్యాపారస్తులు, ప్రజల సౌకర్యార్థం మార్కెట్ ప్రాంతంలో రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన చోట రోడ్డు, డ్రైనేజీలకు మరమ్మతులు నిర్వహించాలని జనసేన పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నాయకుడు మాయ రమేష్ కోరారు. ఈ మేరకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో సోమవారం పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు, డిఫై ఈఈ సుమతి లను కలిసి రోడ్లు, డ్రైనేజీల గురించి వివరించగా, సానుకూలంగా స్పందించిన మున్సిపల్ అధికారులు వెంటనే ఏఈ వినీత్ ని పంపించి, మార్కెట్ ప్రాంతంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా మాయ రమేష్ మాట్లాడుతూ, రోడ్డు, డ్రైనేజీలకు సంబంధించి త్వరలోనే టెండర్ ప్రక్రియ పూర్తి చేస్తామని మున్సిపల్ ఏఈ హామీ ఇచ్చారని, అదేవిధంగా పట్టణంలోని రాజా చికెన్ సెంటర్ ముందు వేసిన రోడ్డు ను తిరిగివేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు, డిఫైఈఈ సుమతి, ఏఈ వినీత్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# నెరవేరనున్న మంచిర్యాల ప్రజల చిరకాల ఆకాంక్ష

## ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి అనుమతి మంజూరు

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 10:**




జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో సికింద్రాబాద్ – బల్లార్షా రైలు మార్గంలో ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి అనుమతి మంజూరు కావడంతో మంచిర్యాల ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరానుంది. సికింద్రాబాద్ – బల్లార్షా రైలు మార్గంలో కాజీపేట వైపు ఎలక్ట్రిక్ ఫోల్ నెంబర్ 261/12 వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జి (ఎఫ్ఓబి) ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ రైల్వే అధికారిని అశ్విని వైష్ణవ్, దక్షిణ మధ్య రైల్వే జీఎం లను లేఖ ద్వారా కోరగా, స్పందించిన రైల్వే శాఖ అధికారులు ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించి, ఎఫ్ఓబి నిర్మాణానికి సోమవారం అనుమతి మంజూరు చేశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ, ఈ ఎఫ్ఓబి నిర్మాణం పూర్తయితే మంచిర్యాల పట్టణంలోని హమాలివాడ, సూర్య నగర్, తిలక్ నగర్, రాజీవ్ నగర్, గోపాలవాడ, సప్తగిరి కాలనీ, అశోక్ రోడ్, వేముల బస్తీ, దొరగారిపల్లె తదితర ప్రాంత ప్రజలకు రాకపోకలు ఎంతో సులభతరం కానున్నాయని తెలిపారు. ఈ వంతెన నిర్మాణం పనులు వచ్చే ఏడాది డిసెంబర్ లోపే పూర్తవుతాయన్నారు. ప్రజల భద్రత, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని తీసుకున్న ఈ నిర్ణయం మంచిర్యాల పట్టణ అభివృద్ధికి మరో ముందడుగు అవుతుందని తెలిపారు. ఈ ప్రాజెక్టు త్వరగా పూర్తై ప్రజలకు ఉపయోగపడాలని ఆకాంక్షించారు.

# పేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అడ్వకేట్ నారాయణ జన్మదిన వేడుకలు .





**నారాయణపేట, అక్టోబర్,10. ( అక్షర కలం)**

నారాయణపేట జిల్లా కేంద్రంలోని కోర్టు సముదాయంలో బార్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో అడ్వకేట్ నారాయణ జన్మదిన వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దామోదర్ గౌడ్ పాల్గొని శాలువా తో సన్మానం చేసి కేక్ కట్ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో నారాయణపేట బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బార్ అసోసియేషన్ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# అందెశ్రీ మృతితో రేబర్తిలో విషాదఛాయలు

## తమ అనుబంధాన్ని గుర్తు చేసుకున్న గ్రామస్థులు

**సిద్దిపేట,**

తెలంగాణ రాష్ట్ర గీత రచయిత, ప్రజా కవి, గాయకుడు డాక్టర్ అందెశ్రీ గుండెపోటుతో సోమవారం మృతి చెందాడు. అందెశ్రీ((64)) మృతితో ఆయన స్వగ్రామమైన సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం రేబర్తి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని రేబర్తి గ్రామానికి చెందిన అందే బొడ్డయ్య, ఎల్లమ్మ దంపతులకు ముగ్గురు సంతానం ఇద్దరు కుమారులు, ఒక కూతురు, వీరిలో ఒకరు అందె ఎల్లయ్య. చిన్ననాటి నుండి ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నాడు. తన తండ్రి బుడ్డయ్య గ్రామానికి చెందిన జక్కిరెడ్డి మల్లారెడ్డికి పశువుల కాపరిగా జీతం ఉంచాడు. అక్కడ నుండి అదే గ్రామానికి చెందిన ఎండీ మునీర్ వద్ద కూడా అందెశ్రీ పశువుల కాపరిగా జీతం ఉన్నాడు. జీతం చేస్తూనే మేస్త్రి పని నేర్చుకొని నిజామాబాద్ జిల్లాకు వలస కూలిగా వెళ్లి అక్కడ పనిచేశాడు. 1980 సంవత్సరంలో తిరిగి రేబర్తి గ్రామానికి వచ్చి అక్కడనుండి చేర్యాల ప్రాంతానికి మేస్త్రి పని చేశాడు. నాడు వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ చేర్యాలలో పాటలు, సాహిత్య పోటీలు నిర్వహించడంతో ఆ పోటీలలో మొట్టమొదటగా పాల్గొని మొదటి బహుమతి పొందాడు. 1987లో రేబర్తి సొసైటీ డైరెక్టర్‌గా గెలుపొందాడు. చేర్యాల మండలం బండపల్లి గ్రామానికి చెందిన మల్లవ్వ తో వివాహం జరిగింది. వీరికి నలుగురు సంతానం. ముగ్గురు కుమార్తెలు. ఒక కుమారుడు ఉన్నాడు.

# ఆర్టీసీ కార్మికుల పని భారం తగ్గించాలి

## కండక్టర్ రిక్రూట్మెంట్ చేయాలి

## దండెంపల్లి సత్తయ్య, కె ఎస్. రెడ్డి




**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**

ఆర్టీసీలో ఎలక్ట్రికల్ బస్సులు జేబీఎం వచ్చిన తర్వాత కార్మికులకు పని భారం పెరిగిందని ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ ఎఫ్ గౌరవాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య రాష్ట్ర కోశాధికారి కె ఎస్. రెడ్డి అన్నారు. సోమవారం దొడ్డి కొమరయ్య భవన్ లో ఎస్ డబ్ల్యూ ఎఫ్ డిపో కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలక్ట్రికల్ బస్సులు జేబీఎం వాహనాలు రావడం ద్వారా విపరీతమైన కిలోమీటర్లు పెంచి పనిగంటలు పెంచుతూ కార్మికులను మానసిక శారీరక ఒత్తిడికి గురి చేస్తున్నారని ఆరోపించారు. పని గంటలు పెరిగినవి డ్రైవర్లకు టికెట్ మిషన్లు ఇచ్చి పని చేయడం ద్వారా ఒత్తిడికి గురై ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని అన్నారు. కండక్టర్ల సంఖ్య తక్కువగా ఉన్నందువలన డబల్ డ్యూటీలు చేయాలని ఒత్తిడి చేస్తున్నారని ఆరోపించారు. ఈ పరిస్థితుల్లో ఆర్టీసీలో కొత్తగా కండక్టర్ పోస్టులు నియమించాలని డిమాండ్ చేశారు. అర్హత కలిగిన వారికి వెంటనే ఏడిసి గా పదోన్నతులు కల్పించాలని, గతంలో కండక్టర్లకు జూనియర్ అసిస్టెంట్ గా ప్రమోషన్ల కోసం ఎగ్జామ్ నిర్వహించి క్వాలిఫై చేసి పెండింగ్ లో పెట్టారు క్వాలిఫై అయిన వారందరికీ జూనియర్ అసిస్టెంట్ గా పోస్టింగ్ కల్పించాలని కోరారు. డిపో కార్యాలయాల్లో సరియైన సిబ్బంది లేకపోవడం వలన కార్మికులకు రావలసిన ఇతర సదుపాయాలు కల్పించడంలో ఆలస్యం జరుగుతుందని కావున డిపో కార్యాలయాల్లో పూర్తిస్థాయి సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎస్ డబ్ల్యూ ఎఫ్ రీజన్ అధ్యక్షులు కందుల నరసింహ, సహాయ కార్యదర్శి కే. శ్యాంసుందర్, డిపో కార్యదర్శి ఎస్.కె. గులాం రసూల్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు ఉల్లంఘించినందుకు “సస్పెన్షన్ వేటు”

**ఆళ్లగడప ఏఈఓ, వ్యవసాయ మార్కెట్ ఇంచార్జ్ సిఈఓ ల సస్పెండ్**

**ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ త్రిపాఠి**

**ముందస్తు అనుమతి లేకుండా కార్యస్థానం వదిలి వెళ్ళకూడదని ఆదేశం**

**మళ్లీ పునరావృత్తమైతే సర్వీస్ నుండి తొలగిస్తామని హెచ్చరిక**

**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**

ధాన్యం సేకరణ నియమాలను ఉల్లంఘించి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా కాకుండా రైతుల పొలం వద్దనే కొనుగోలు చేసి నేరుగా మిల్లులకు పంపించినందుకు గాను నల్గొండ జిల్లా, మిర్యాలగూడ, ఆలగడప క్లస్టర్ వ్యవసాయ విస్తరణాధికారి కుమారి అఫ్రీన్ ను, అలాగే అవంతిపురం ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్చార్జి, ఆలగడప వ్యవసాయ మార్కెట్ ఇంచార్జ్ సిఈఓ కే. సైదులు ను విధుల నుండి సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. సన్న రకం ధ్యానాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయకుండా నేరుగా మిల్లులకు పంపించినట్లు వివిధ దినపత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాలో వచ్చిన వార్తలపై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పందించి ఈ విషయంపై విచారణ నిర్వహించాలని జిల్లా సహకార అధికారిని ఆదేశించడం జరిగింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సహకార అధికారి పత్యా నాయక్ ఈనెల 9 న అవంతిపురం వ్యవసాయ మార్కెట్ యార్డు దాన్యం కొనుగోలు కేంద్రానికి వెళ్లి పూర్తి విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా డిసీఓ రికార్డులను పరిశీలించగా, అవంతిపురం 1 ధాన్యం కొనుగోలు కేంద్రానికి 14 మంది రైతులు దాన్యం తీసుకురాగా, బి. అన్నారం గ్రామానికి చెందిన ఇద్దరు రైతులు సైదిరెడ్డి, సుశీల్ నాయక్ లు వర్షాన్ని దృష్టిలో ఉంచుకొని తమ పొలం నుండే నేరుగా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్చార్జి కే. సైదులును కోరారని, ఇందుకు ఆలగడప క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి కుమారి ఆఫ్రిన్ తో నిర్ధారణ చేసుకున్న అనంతరం అవంతిపురం కొనుగోలు కేంద్రం నుండి ఆ ఇద్దరు రైతులకు సంబంధించిన (750) బస్తాల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు ట్రక్ సీట్ ఇవ్వడం జరిగిందని, రైతుల పొలాల నుండే నేరుగా ధాన్యం కొనుగోలు చేసి మిర్యాలగూడలోని శ్రీ శివ సాయి రైస్ ఇండస్ట్రీస్ కు పంపించినట్లు తన నివేదికలో పేర్కొన్నట్లు కలెక్టర్ వెల్లడించారు. తన మిల్లుకు వచ్చిన ధాన్యాన్ని మిల్లర్ దింపుకోవడమే కాకుండా, దింపుకున్నట్లు అనుమతి సీట్ జారీ చేయడంతో ట్యాబ్ ఎంట్రీ కూడా పూర్తయిందని పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం రైతులు పండించిన ధాన్యం ముందుగా కొనుగోలు కేంద్రాలకు వచ్చిన తర్వాత అక్కడ అన్ని అంశాలు పరిశీలించిన మీదట ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు పంపించాల్సి ఉండగా, ఈ ప్రక్రియ నిబంధనలను ఉల్లంఘించి క్షేత్రస్థాయి నుండే ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు ట్రక్ సీటు జారీ చేసినందుకుగాను విచారణ నివేదిక, రికార్డుల ఆధారంగా ఆళ్లగడప వ్యవసాయ విస్తరణ అధికారి అఫ్రీన్ ను, అలాగే అవంతిపురం ధాన్యం కొనుగోలు కేంద్రం సెంటర్ ఇన్చార్జి కే. సైదులు ఇద్దరిని తక్షణమే విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆ ఉత్తర్వులలో పేర్కొన్నారు.

# కాంట్రాక్టర్ వీరభద్రరావు మనవడు వికాస్ రిసెప్షన్ వేడుకలు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కోల్ బెల్ట్ ప్రముఖులు



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 10:**

సింగరేణి కాంట్రాక్టర్ దివంగత కోనేరు వీరభద్రరావు మనవడు కోనేరు వికాస్, నవ్యసాయి రిసెప్షన్ వేడుకలు ఆదివారం విజయవాడ నగరంలోని ఏ కన్వెన్షన్‌లో అట్టహాసంగా జరిగాయి. కోనేరు (వీరభద్రరావు ట్రాన్స్‌పోర్ట్) పేరుతో సింగరేణి ప్రాంతంలో ప్రసిద్ధుడైన కాంట్రాక్టర్ వీరభద్రరావు, వెంకటరమణమ్మ ల మనవడు, కోనేరు దుర్గప్రసాద్ రావు, శ్రీదేవి దంపతుల ద్వితీయ కుమారుడు కోనేరు వికాస్ వివాహం గన్నవరం నివాసి జాస్తి శరత్ బాబు, కవితల పెద్ద కుమార్తె నవ్యసాయి తో శుక్రవారం వివాహం జరిగిన నేపథ్యంలో ఆదివారం విజయవాడలో రిసెప్షన్ వేడుకలను కుటుంబ సభ్యులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మాజీ రాష్ట్ర మంత్రి బోడ జనార్దన్, సింగరేణి వ్యాప్తంగా గల పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు, సింగరేణి అధికారులు, ప్రభుత్వ అధికారులు, కాంట్రాక్టర్ల సంఘం నాయకులు, పలువురు వ్యాపారవేత్తలు, మందమర్రి పట్టణ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు. వివాహ రిసెప్షన్ వేడుకల్లో సందర్భంగా వీరభద్ర రావు కుటుంబీకులు ఆయన సతీమణి వెంకటరమణమ్మ, కుమారుడు, కోడలు కోనేరు ప్రసాద్ బాబు, శ్రీదేవి, మనవళ్లు డాక్టర్ ఫణికుమార్, కృష్ణకాంత్ లు కుటుంబ సభ్యులతో కలిసి అతిథులను ఆత్మీయంగా ఆహ్వానించి, అతిథి సత్కారాలను అందించారు. పూలతో, దీప కాంతు వెలుగుల్లో నయనానందకరంగా రిసెప్షన్ ప్రాంగణం అతిధులను విశేషంగా ఆకర్షించింది.

**వీరభద్రరావు పై అభిమానాన్ని చాటిన కోల్ బెల్ట్ ప్రాంత ప్రజలు**

కోనేరు వీరభద్రరావు వీరభద్రరావు ట్రాన్స్ పోర్ట్ పేరుతో సింగరేణి ప్రాంతంలో సుప్రసిద్ధ కాంట్రాక్టర్. ఆయన గత సంవత్సర క్రితం మృతి చెందగా, నేడు విజయవాడలో నిర్వహించిన ఆయన మనవడు వికాస్ వివాహ వేడుకల్లో సింగరేణి ప్రాంతం నుండి అధిక సంఖ్యలో అతిథులు హాజరై, వీరభద్రరావు పై వారికున్న అభిమానాన్ని చాటారు. కోల్ బెల్ట్ ప్రాంతంలో కోల్ ట్రాన్స్ పోర్ట్ లో వీరభద్రరావు ప్రత్యేక స్థానాన్ని పొందగా, ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ఎంతోమంది ట్రాన్స్ పోర్ట్ రంగంలో అడుగుపెట్టి, ఆయన సలహాలు, సూచనలతో ఆ రంగంలో రాణించారు. ఆ సమయంలో వీరభద్రరావు కు సింగరేణి ప్రాంతంలోని ప్రభుత్వ, సింగరేణి అధికారులు, ప్రజాప్రతినిధులతో సన్నిహిత సంబంధాలు కలవు. విజయవాడ వాస్తవ్యుడైన వీరభద్రరావును మందమర్రి పట్టణం తోపాటు సింగరేణి ప్రాంత ప్రజలు తమ సొంత మనిషిలా భావిస్తారు. తన ట్రాన్స్ పోర్ట్ తోపాటు వివిధ వ్యాపారాల్లో ఈ ప్రాంతంలోని అనేక మంది యువకులకు ఆయన ఉద్యోగ అవకాశాలు కల్పించి, చేరదీశారు. అదేవిధంగా ఎంతోమందికి సహాయార్థులకు సహాయం అందించారు. గత సంవత్సరం ఆయన మరణ వార్త సింగరేణి వ్యాప్తంగా ప్రజలను శోక సముద్రంలో ముంచగా, అనే దశదిన కర్మ, వర్ధంతి కార్యక్రమాలకు మందమర్రి, సింగరేణి ప్రాంతంల నుండి పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారు. అనంతరం నిర్వహించిన ఆయన మనవడు వికాస్ వివాహానికి సైతం సింగరేణి ప్రాంత ప్రజలు వీరభద్రరావు పై గల అభిమానాన్ని చాటుతూ, ఆ వివాహ వేడుకలు హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించి, వీరభద్రరావుతో వారికున్న పరిచయాన్ని మరోమారు గుర్తుచేసుకున్నారు.

# నేటి నుంచి జిల్లా స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం...

**అక్షర కలం నాగార్జునసాగర్.....**

నాగార్జునసాగర్ ఎంజేపీ గురుకుల పాఠశాల మైదానంలో జిల్లా స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం కానున్నట్లు ప్రిన్సిపల్ రవికుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబాపూలే బిసి గురుకుల విద్యాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అండర్ 14 అండర్ 19 క్రీడా పోటీలను ఈనెల 11వ తేదీ నుంచి 13వ తేదీ వరకు సాగర్లోని బీసీ గురుకుల పాఠశాల మైదానంలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు క్రీడా పోటీల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా విద్యాధికారి బిక్షపతి, ఆర్ సి ఓ స్వప్న మరియు డిసిఓ సంధ్య తదితరులు పాల్గొంటారని ఈ క్రీడా పోటీలలో 14 కళాశాలలో 16 పాఠశాలలకు చెందిన 600 మంది విద్యార్థులు పాల్గొంటారని, క్రీడా పోటీలకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు వివరించారు...



అక్షర కలం
తెలుగు దినపత్రిక



# జూలూరుపాడు కేజీబీవీ పాఠశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**అక్షర కలం/ భద్రాద్రి కొత్తగూడెం :**

సోమవారం జూలూరుపాడు లోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సందర్శించారు. ఈ సందర్శనలో ఆయన విద్యార్థినులతో ఆత్మీయంగా మాట్లాడి, వారి విద్యా స్థాయి, వసతి, భోజనం రోజువారీ జీవన విధానం గురించి వివరాలు తెలుసుకున్నారు.కలెక్టర్ పాఠశాలలోని తరగతి గదులు, వంటశాల, భోజనశాల, తాగునీటి సదుపాయాలు, మరుగుదొడ్లు తదితర సదుపాయాలను పరిశీలించారు. ప్రత్యేకంగా క వంటగదిలో వంట కోసం ఉపయోగించే సామాగ్రిని, వంట పాత్రలను, పదార్థాల నిల్వ పద్ధతులను, ఆహార తయారీ సమయంలో పాటిస్తున్న పరిశుభ్రతా ప్రమాణాలను వివరంగా పరిశీలించారు. విద్యార్థినులకు అందిస్తున్న భోజన నాణ్యతను స్వయంగా తనిఖీ చేసి, వారితో కలిసి భోజనం చేసి ఆహార నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా భాగంగా కలెక్టర్ తరగతి గదిలో విద్యార్థులను ప్రశ్నలు అడిగి వారి విద్యా ప్రమాణాలను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన అన్ని విద్యా సదుపాయాలు కల్పించే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రశాంతమైన, భద్రమైన వాతావరణంలో చదువుకునేలా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.విద్యార్థులు క్రమశిక్షణ, శ్రద్ధ, పట్టుదలతో చదువుకుని జీవితంలో ఉన్నత స్థానాలను సాధించాలని ప్రోత్సహించారు. విద్యార్థుల అభ్యాసంలో ఆధునిక పద్ధతులను ప్రవేశపెట్టి, వారిని పోటీ ప్రపంచానికి సిద్ధం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.అలాగే, పాఠశాల ప్రాంగణం పరిశుభ్రంగా ఉంచాలని, మౌలిక సదుపాయాల పరంగా ఏవైనా లోపాలు ఉంటే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని పాఠశాల సిబ్బందికి సూచించారు. విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచే దిశగా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట బోధన బోధ నేతల సిబ్బంది విద్యార్థులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి హాట్ స్పాట్స్ ను తరచుగా తనిఖీ చేయాలి

సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి

పాల్వంచ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్



**అక్షర కలం/ భద్రాద్రి కొత్తగూడెం:**



జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ పాల్వంచ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గంజాయి హాట్ స్పాట్లను నిరంతరం తనిఖీ చేయాలని సూచించారు.ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. పోలీస్ అధికారులు,సిబ్బంది ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు వహించాలని, వృత్తిపరమైన వ్యక్తిగత సమస్యలను ఎలాంటివి తలెత్తినా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్ ,సీఐ సతీష్ ,ఎస్సైలు సుమన్, జీవన్ కుమార్, కళ్యాణి సిబ్బంది పాల్గొన్నారు.

# ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన టౌన్ ఏసీపీ

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ను ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి సందర్శించారు. సోమవారం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న ఏసీపీ స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, సెక్టార్ అధికారుల విచారణ నివేదికలు,. సి సి టిఎన్ఎస్ అప్లోడ్, జనరల్ డైరీ రికార్డులను పరిసరాలను పరిశీలించారు. పిటిషన్ విచారణలకు సంబంధించి సిబ్బందితో మాట్లాడారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసులు, డయల్ 100 కాల్స్ ప్రతిస్పందన సమయం, సస్పెక్ట్ షీట్లు, పెండింగ్ కేసులు పరిశీలించారు. స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ.. వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు. స్టేషన్ హౌస్ మేనేజ్మెంట్, పోలీస్ స్టేషన్ నిర్వహణ, సెక్టార్ ఆఫీసర్ల భాధ్యతలు విధిగా అమలు చేయాలని సూచించారు. పెట్రో కార్, బీట్ డ్యూటీ సిబ్బంది ఏవిధమైన విధులు నిర్వహిస్తున్నారు? పాత నేరస్థుల నివాసాలను కదలికలను ఏవిధంగా గుర్తిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.




# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు వెంటనే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**యాదాద్రి కలెక్టరేట్ నవంబర్ 10 అక్షరకలం:(**



పజావాణిలో వచ్చిన దరఖాస్తులకు సత్వరమే పరిష్కారం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి,స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్



భాస్కరరావు,లతో కలిసి జిల్లా కలెక్టర్ వివిధ ప్రాంతాల ప్రజల నుండి 50 అర్జీలను స్వీకరించారు.ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించా లన్నారు. అందులో రెవిన్యూ శాఖ 33,జిల్లా పంచాయతీ 4,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ 2, ల్యాండ్స్ %డ% సర్వే 2,ఇరిగేషన్ 2, మున్సిపాల్టీ 2,వైద్య శాఖ,మార్కెటింగ్,జిల్లా సంక్షేమ శాఖ,సివిల్ సప్లై,హౌసింగ్ శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలిపారు.వివిధ శాఖలకు వచ్చిన దరఖా స్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని, సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ జయమ్మ,జడ్పీ సీఈవో శోభారాణి,డిఆర్డిఏ పి.డి నాగిరెడ్డి,హౌసింగ్ పీడీ విజయ సింగ్,వివిధ శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

# సీఎం సోదరుడు తిరుపతిరెడ్డి కూతురు వివాహానికి హాజరైన సంజయ్ దాస్



**చిట్యాల : అక్షర కలం,**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు ఏనుముల తిరుపతి రెడ్డి కూతురు రచన – అన్షుమాన్ ల వివాహా రీసెప్షన్ హైదరాబాద్ లోని సవాయా కన్వెన్షన్ లో ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి చిట్యాల పట్టణానికి చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమ కారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సంజయ్ దాస్ గౌడ్ నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# నార్కట్ పల్లి కామినేని హాస్పిటల్ యాజమాన్యానికి కోటి రూపాయల జరిమానా.

**నకిరేకల్ నియోజకవర్గం అక్షర కలం :**



ఓ మహిళకు నిర్లక్ష్యంగా వైద్యం చేసి ఆమె ప్రాణాన్ని బలిగొన్న కేసులో నల్గొండ జిల్లా వినియోగదారుల ఫోరమ్ సోమవారం సంచలన తీర్పు వెల్లడించింది. నార్కట్ పల్లి కామినేని హాస్పిటల్ యాజమాన్యం బాధిత కుటుంబానికి కోటి రూపాయల పరిహారం ఇవ్వాలంటూ ఆదేశించారు. నెలరోజుల్లోగా ఆ డబ్బులు చెల్లించకపోతే 9% వడ్డీ తో ఇవ్వాల్సి ఉంటుందన్న ఫోరమ్ తీర్పు వెల్లడించింది. నల్గొండ జిల్లా చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామానికి చెందిన అస్నాల స్వాతిని 2018 జూలై 9 న డెలివరీ కోసం కామినేని ఆస్పత్రిలో కుటుంబ సభ్యులు జాయిన్ చేశారు. జూలై 13 రాత్రి ఆమెకు సర్జరీ చేసిన కామినేని వైద్యులు రెండు సార్లు మత్తు మందు ఇవ్వడంతో వైద్యం వికటించి 14 వ తేదీన వైద్యుల నిర్లక్ష్యంతో స్వాతి మృతి చెందింది. బాధితుల తరపున ప్రముఖ న్యాయవాది మేరెడ్డి నర్సింహా రెడ్డి కేసును వాదించారు.

# రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేయాలి

**అక్షర కలం, మందమర్రి నవంబర్ 10:**

పట్టణంలోని మార్కెట్ వ్యాపారస్తులు, ప్రజల సౌకర్యార్థం మార్కెట్ ప్రాంతంలో రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన చోట రోడ్డు, డ్రైనేజీలకు మరమ్మతులు నిర్వహించాలని జనసేన పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నాయకుడు మాయ రమేష్ కోరారు. ఈ మేరకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో సోమవారం పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు, డివై ఈఈ సుమతి లను కలిసి రోడ్లు, డ్రైనేజీల గురించి వివరించగా, సానుకూలంగా స్పందించిన మున్సిపల్ అధికారులు వెంటనే ఏఈ వినీత్ ని పంపించి, మార్కెట్ ప్రాంతంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా మాయ రమేష్ మాట్లాడుతూ, రోడ్డు, డ్రైనేజీలకు సంబంధించి త్వరలోనే టెండర్ ప్రక్రియ పూర్తి చేస్తామని మున్సిపల్ ఏఈ హామీ ఇచ్చారని, అదేవిధంగా పట్టణంలోని రాజా చికెన్ సెంటర్ ముందు వేసిన రోడ్డు ను తిరిగివేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు, డివైఈఈ సుమతి, ఏఈ వినీత్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# బీసీ బిల్లును తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలి

## కామారెడ్డి డిక్లరేషన్ ను అమలు చేయాలి



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 10:**

కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం రాబోయే శీతాకాల పార్లమెంట్ సమావేశంలో బీసీ బిల్లును 9వ షెడ్యూల్లో చేర్చేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని, 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలు చేయాలని సాధన సమితి నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బిసి బిల్లును 9వ షెడ్యూల్లో చేర్చాలని, కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత కార్యాలయాల భవన సముదాయంలో సోమవారం సంఘం ఆధ్వర్యంలో ఏవో రాజేశ్వర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, బీసీలకు 42 శాతం విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు అమలు చేసేందుకు బిల్లును రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని, అదేవిధంగా 42 శాతం రిజర్వేషన్లను ఏబిసిడి ఉప వర్గీకరణ చేసి, అత్యంత వెనుకబడిన వర్గాలకు సామాజిక న్యాయం జరిగేలా చూడాలన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో హామీ ఇచ్చిన విధంగా బీసీల విద్య, ఉపాధి, ఆర్థిక అభివృద్ధి కోసం తక్షణమే బీసీ సబ్ ప్లాన్ నిధులను 40 వేల కోట్లు కేటాయించి, ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ల సాధన సమితి నాయకులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ నాయకులు ఏదునూరి రమేష్, మంచర్ల సదానందం, లింగంపల్లి ప్రేమ్ రావు, నందిపాటి రాజు, గొడిసెల సురేందర్, గొడిశాల అజయ్, అశోక్, రాజవీరు లు పాల్గొన్నారు.

# జిల్లాలో సాఫీగా కొనసాగుతున్న ఖరీఫ్ ధాన్యం సేకరణ

రైతులకు ఇప్పటివరకు 160 కోట్ల చెల్లింపులు

4600 మెట్రిక్ టన్నుల తడిసిన ధాన్యం కొనుగోలు

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

విసిలో మంత్రులకు వివరణ

83 తేమ కొలిచే యంత్రాలు అందించాలని విజ్ఞప్తి

**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**

నల్గొండ జిల్లాలో ఖరీఫ్ ధాన్యం సేకరణ సాఫీగా కొనసాగుతున్నదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లకు తెలిపారు. సోమవారం హైదరాబాద్ నుండి మంత్రులు ధాన్యం పత్తి, మొక్క జొన్న, సోయా తదితర పంటల సేకరణ పై జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నల్గొండ జిల్లాలోని ధాన్యం సేకరణ పై జిల్లా కలెక్టర్ వివరిస్తూ జిల్లాలో ధాన్యం అమ్మిన రైతులకు ఇప్పటివరకు 160 కోట్ల రూపాయలు చెల్లించడం జరిగిందని, మరో 70 కోట్లు చెల్లించాల్సి ఉందని, ధాన్యం సేకరణ సవ్యంగా జరుగుతున్నదని, ఇటీవల వర్షాలకు దాన్యం సేకరణకు కొద్దిగా ఇబ్బంది కలిగినప్పటికీ ప్రస్తుతం ఎలాంటి ఇబ్బంది లేదని తెలిపారు. 4600 మెట్రిక్ టన్నుల తడిసిన ధాన్యాన్ని కూడా మిల్లర్లు కొనుగోలు చేశారని ఆమె వివరించారు.పత్తి కొనుగోలుకు సంబంధించి పత్తి తేమను పరిశీలించేందుకు 83 తేమ కొలిచే యంత్రాలు కావాలని, ఉమ్మడి నల్గొండ జిల్లాకు సంబంధించిన ఎల్1 కేంద్రాలు నల్గొండ లోనే ఉన్నందున వీటిని కొనుగోలు చేసేందుకు అనుమతి కావాలని కోరగా, ఇందుకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు స్పందిస్తూ తక్షణమే అవసరమైన యంత్రాలను కొనుగోలు చేసేందుకు ఆదేశాలు ఇచ్చారు. జిల్లాలో పత్తి సేకరణలో భాగంగా 23 కొనుగోలు కేంద్రాలకు గాను, 15 మిల్లులను ఇది వరకే ప్రారంభించడం జరిగిందని, అయితే ఎల్ 1 కేంద్రాలలో 50 శాతం కొనుగోళ్లు జరిగితేనే ఎల్–2 కేంద్రాలు ఓపెన్ చేసేందుకు అవకాశం ఉంటుందని, ఎల్ 1, ఎల్ 2 నిబంధనల విషయంపై ఆలోచించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ నవంబర్ నెలలో ఎక్కువ మొత్తంలో ధాన్యం కొనుగోలు చేయవలసి ఉంటుందని, అందువల్ల అధికారులందరూ ధాన్యం సేకరణ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ముఖ్యంగా సెంటర్లలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఎక్కువ లారీలు ఏర్పాటు చేయాలని చెప్పారు. నాణ్యత ప్రమాణాలతో వచ్చిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేసి పంపించాలని అన్నారు.

**48 గంటల్లో చెల్లింపులు చేయాలి....**

అంతకుముందు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రారంభం చేయని ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని, రైతులకు 48 గంటల్లో చెల్లింపులు చేయాల్సి ఉన్నందున ఆ ప్రక్రియను వేగవంతం చేయాలని, మిల్లులు, కొనుగోలు కేంద్రాలలో స్థలం, ట్రాన్స్పోర్ట్, హమాలి, సామగ్రి తదితర సమస్యలు రాకుండా చూసుకోవాలని, ధాన్యం సేకరణ సవ్యంగా జరిగేలా చర్యలు చేపట్టాలని, పత్రికలలో వచ్చే వార్తలకు తక్షణమే స్పందించి వివరణలు ఇవ్వాలని, నిర్లక్ష్యం వహించిన వారిపై అవసరమైతే చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

**సిసిఐ చైర్మన్ తో మాట్లాడటం జరిగింది....**




వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇటీవల వర్షాలకు తడిసి రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేసే విషయం, పత్తికి సంబంధించి తేమశాతం తగ్గించాలని, స్లాట్ బుకింగ్, ఎల్ వన్, ఎల్ టు నిబంధన వంటి విషయాలపై సిసిఐ చైర్మన్ తో మాట్లాడటం జరిగిందని తెలిపారు. అయితే పత్తి అమ్మే విషయంలో రైతులకు కష్టం, నష్టం లేనివిధంగా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని, రైతులకు సౌకర్యంగా ఉండేలా జిన్నింగ్ మిల్లులను ట్యాగ్ చేసేలా ప్రణాళిక రూపొందించాలని, ధాన్యం పత్తి అమ్మిన రైతులకు వెంటనే చెల్లింపులు చేయాలని, నవంబర్, డిసెంబర్ మొదటి మాసం వరకు ముమ్మరంగా ధాన్యం, పత్తి వచ్చే అవకాశం ఉన్నందున కలెక్టర్లు, అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మార్కెటింగ్ ఏడి చాయ దేవి, జిల్లా సహకార అధికారి పత్యానాయక్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ, డిఎస్ఓ వెంకటేష్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# తెలంగాణ సాహితీ పోటీలలో చిట్యాల విద్యార్థుల ప్రతిభ.





**చిట్యాల : అక్షర కలం,**

తెలంగాణ రాష్ట్ర సాహితీ పోటీలలో పాల్గొన్న చిట్యాల విద్యార్థులు మంచి ప్రతిభను కనబరిచి సోమవారం బహుమతులను పొంది ప్రశంసలు అందుకున్నారు . తెలంగాణ రాష్ట్ర సాహితీ పోటీలలో చిట్యాల పట్టణ కేంద్రంలోని లయోలా టెక్నో పాఠశాల లో 8వ తరగతి చదివే విద్యార్థిని ఎం మోక్ష జిల్లాస్థాయి ద్వితీయ బహుమతి కి ఎంపికయింది. ఈ పాఠశాలకు చెందిన టీ.భావన, కే. నేహా విద్యార్థులు కన్సోలేషన్ బహుమతికి ఎంపికయ్యారు. అలాగే 8వ తరగతి చదివే ఎం తరుణి కవిత పోటీలలో ఉత్తమ ప్రతిభ చూపి ప్రశంసాపత్రాన్ని పొందింది. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం విద్యార్థులను ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు.

**గుండ్రంపల్లి జడ్.పి.హెచ్.ఎస్ విద్యార్థి ప్రతిభ**

మండలంలోని గుండ్రంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆరో తరగతి విద్యార్థిని ఆర్. వాసవి ద్వితీయ బహుమతిని, ఏడో తరగతి చదువుతున్న ఎస్. అక్షిత కన్సోలేషన్ బహుమతి పొందినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గోగికారి రమాదేవి తెలిపారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులకు మెమెంటో తో పాటు ఒక గ్రంథం, సర్టిఫికెట్లను, ఆరో తరగతి విద్యార్థిని తేజశ్రీ,, ఎనిమిదవ తరగతి విద్యార్థిని రాచకొండ హనీ లకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సాహిత్య రంగంలో విద్యార్థులను ప్రోత్సహించిన పాఠశాల తెలుగు ఉపాధ్యాయురాలు డాక్టర్ ఉప్పల పద్మను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎం శ్రీనివాస్, అండాలు, వెంకట్రావు, షరీఫ్, రాంరెడ్డి, వెంకటరమణా, వెంకటేశ్వర్లు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ పద్మావతి



**వలిగొండ నవంబర్ 10 అక్షరకలం:**

మండల పరిధిలోని నాగారం గ్రామ పరిధిలో గల పత్తి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ పద్మావతి పరిశీలించారు.ఈ సందర్భంగా పత్తి కొనుగోలు కేంద్రంలోని పత్తిని పరిశీలించి ఆన్లైన్ స్లాట్ బుకింగ్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి రైతులకు ఎకరాకు ఏడు క్వింటాళ్ల కంటే ఎక్కువ దిగుబడి వచ్చినట్లయితే,ఏఈఓ వద్ద ఆన్లైన్లో నమోదు చేయించుకోవాలన్నారు.అదే విధంగా కౌలు రైతులకు సంబంధించిన వివరాలను కూడా ఏఈఓ దగ్గర నమోదు చేయించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి సరిత,సిపిఓ సంతోష్ కుమార్, ఇన్చార్జి సెక్రెటరీ రమేష్,భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ బస్సును ఢీ కొట్టిన లారీ.

## తృటిలో తప్పిన పెను ప్రమాదం

**నకిరేకల్ నియోజకవర్గం : అక్షర కలం,**



రోడ్డు ప్రమాదంలో స్కూల్ బస్సును లారీ ఢీకొనగా, పెను ప్రమాదం నుండి విద్యార్థులు సురక్షితంగా బయటపడిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలం ఏపీ లింగోటం వద్ద రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. నార్కట్ పల్లి కి చెందిన శ్రీ విద్యా పీట్ కు సంబందించిన స్కూల్ బస్సు నార్కట్ పల్లి నుండి ఏపీ లింగోటం గ్రామానికి వెళ్లి విద్యార్థులను తీసుకు వస్తుండగా ఘటన చోటు చేసుకుంది. స్కూల్ బస్సును వెనుక నుండి లారీ ఢీ కొట్టగా పెను ప్రమాదం తప్పి ఇద్దరు ముగ్గురు విద్యార్థులకు స్వల్ప గాయాలు అయ్యాయి. స్కూల్ బస్సు యూ టర్న్ తీసుకుంటుండగా లారీ ఢీ కొనడంతో అదుపుతప్పి లారీ బోల్తా కొట్టింది. ఇది ఇలా ఉండగా లారీ ఉల్లిగడ్డ లోడుతో రోడ్డు పక్కన పడిపోగా అటువైపుగా వెళ్తున్న ప్రయాణికులు ఉల్లిగడ్డ బస్తాలు ఎత్తుకొని వెళ్లిన ఘటన చోటుచేసుకుంది. స్థానిక ప్రజలు, వాహనదారులు ఉల్లిగడ్డ బస్తాలు ఎత్తుకెళ్తుండగా పోలీసులు వచ్చి నిలువరించారు.




# త్రివేణి లో ప్రముఖ రచయిత అందెశ్రీకి నివాళులు

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**



తెల్లవారుజామున మరణించిన ప్రముఖ రచయిత అందెశ్రీకి త్రివేణి యాజమాన్యం మరియు విద్యార్థులు ఆయన మృతి పట్ల దిగ్భ్రాంతి తెలియజేశారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా త్రివేణి విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ అందెశ్రీ అసలు పేరు అందె ఎల్లయ్య. ఆయన 1961 జులై 18న సిద్దిపేట జిల్లా రేబర్తిలో జన్మించారు. గొర్రెల కాపరిగా జీవన ప్రస్థానం ప్రారంభించారు. భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేశారు. పాఠశాల చదువు లేకుండానే కవిగా రాణించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. 'మాయమైపోతున్నడమ్మా' గీతంతో మంచి పేరు తెచ్చుకున్నారు. కాకతీయ యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. అందెశ్రీ రాసిన 'జయ జయహే తెలంగాణ'ను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రగీతంగా గుర్తించిన విషయం తెలిసిందే. ఆయనకు ఇటీవల తెలంగాణ ప్రభుత్వం రూ.కోటి పురస్కారం అందించింది అని తెలియజేశారు. ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఆశు కవిత్వం చెప్పడంలో అందెశ్రీ దిట్ట. 2006లో గంగ సినిమాకు ఆయనకు నంది పురస్కారం లభించింది. 2014లో అకాడమి ఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ పీస్ డాక్టరేట్ వరించింది. 2015లో దాశరథి సాహితీ పురస్కారం, రావూరి భరద్వాజ సాహితీ పురస్కారం అందుకున్నారు. 2022లో జానకమ్మ జాతీయ పురస్కారం, 2024లో దాశరథీ కృష్ణమాచార్య సాహితీ పురస్కారం లభించింది. అందెశ్రీ లోకానాయక్ పురస్కారాన్ని అందుకున్నారు అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి సంస్థల అధిపతి వై వెంకటేశ్వర రావు సి ఆర్ ఓ మురళీకృష్ణ వైస్ ప్రిన్సిపల్ ముస్తఫా స్వప్న మరియు క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# స్ట్రక్చరల్ సమావేశంలో పలు అంశాలపై ఏకాభిప్రాయం



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 10:**

సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజర్ డైరెక్టర్ ఎన్ బలరాం సమక్షంలో సోమవారం సింగరేణి గుర్తింపు కార్మిక సంఘమైనా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) తో నిర్వహించిన స్ట్రక్చరల్ సమావేశాల్లో పలు అంశాలపై ఏకాభిప్రాయం కుదిరిందని ఏఐటియుసి నాయకులు సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో 150/200 మస్టర్ల గైర్హాజరు ఉత్తర్వులపై ఎలాంటి ఒత్తిడి కార్మికులకు లేకుండా, పాత విధానాన్ని కొనసాగించడానికి యాజమాన్యం అంగీకరించిందని తెలిపారు. కార్మికుల చిరకాల స్వప్నమైన సొంతింటి పథకాన్ని అమలు పరచుటకు ఏర్పడిన అధికారిక కమిటీలో యూనియన్ సభ్యులను సైతం తీసుకొని, విధానాలను నిర్ణయించి, త్వరగా సమస్యను పరిష్కరించుటకు యాజమాన్యం అంగీకరించిందన్నారు. హైదరాబాద్ లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటుకు ఇప్పటికే టెండర్ ప్రక్రియ పూర్తయినందున త్వరలోనే సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ప్రారంభిస్తామని, అదేవిధంగా గోదావరిఖనిలో గుండె జబ్బుల కొరకు క్యాత్ ల్యాబ్ ఆసుపత్రిని వచ్చే నెల లోపు ప్రారంభిస్తామని యాజమాన్యం తెలిపిందని తెలిపారు. బదిలీ వర్కర్లుగా అపాయింట్మెంట్ అవుతున్న ఉద్యోగులందరూ ఇకనుంచి జనరల్ అసిస్టెంట్ ట్రేనీ గా నియమించబడతారని తెలిపారు. పెర్క్స్ పై పడే ఐటిని యాజమాన్యమే భరించాలనే విషయాన్ని ప్రభుత్వ అనుమతి తీసుకొని, పరిష్కరించేందుకు యాజమాన్యం అంగీకరించిందన్నారు. సింగరేణి మెడికల్ బోర్డును యధాతథంగా కొనసాగించేందుకు సమావేశంలో యాజమాన్యం అంగీకరించిందన్నారు. జేఎంఓ 62, ఫోర్ మెన్ (మెకానికల్) 12, ఫోర్ మెన్ (ఎలక్ట్రికల్) 41, సివిల్ సూపర్వైజర్ 1, ఆఫీస్ సూపరింటెండెంట్ 4, స్టాఫ్ నర్స్ 86, జూనియర్ అకౌంటెంట్ 1 లకు ఏ 1 క్యాట్ గ్రేడ్ వరకే కాకుండా, ఏ గ్రేడ్ లో ఐదు సంవత్సరాల సర్వీస్ కలిగిన పైన పేర్కొన్న వారందరికీ రిక్రూట్మెంట్ తో ఎగ్జిక్యూటివ్ క్యాడర్ ఈ 1 గ్రేడ్ ఇచ్చుటకు యాజమాన్యం అంగీకరించిందని తెలిపారు. సింగరేణిలో డెసిగ్నేషన్ల మార్పు విషయమై మార్చి లోపల కోలిండియా కమిటీ రిపోర్ట్ ప్రకారం మార్చుటకు నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. మారు పేర్ల విషయమై ఒక్కొక్క కేసును విడివిడిగా పరిశీలించి, నిర్ణయం తీసుకుంటామని యాజమాన్యం తెలిపిందన్నారు. పర్సనల్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న 9 ఉద్యోగులను రిక్రూట్మెంట్ తో ఎగ్జిక్యూటివ్ క్యాడర్ ఈ 1 గ్రేడ్ ఇచ్చుటకు యాజమాన్యం అంగీకరించిందన్నారు. అన్ని గనులలో కార్మికులకు కప్బోర్డులు, లాకరులు ఏర్పాటు చేయుటకు ఉత్తర్వులు జారీ చేస్తామని యాజమాన్యం తెలిపిందన్నారు. 1000 లోపు పెన్షన్ పొందుతున్న సింగరేణి ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వ పెన్షన్ అయినా 2016 ఇప్పించుటకు నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి గౌరవ అధ్యక్షుడు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సింగరేణి డైరెక్టర్(పా) గౌతమ్ పొట్రు, ఇతర డైరెక్టర్లు వెంకటేశ్వర్లు, సూర్యనారాయణ, తిరుమల్ రావు, సంబంధిత జనరల్ మేనేజర్లు, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, అడిషనల్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు కే సారయ్య, కే వీరభద్రయ్య పాల్గొన్నారు.

# తుర్కపల్లిలో మినీ అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలి

## తెలంగాణ విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్

**అక్షర కలం, మందమర్రి నవంబర్ 10:**



మండలంలోని సారంగపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని తుర్కపల్లి ప్రభుత్వ పాఠశాలలో మినీ అంగన్వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని గ్రామానికి చెందిన తెలంగాణ విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ కుమార్ కోరారు. ఈ మేరకు సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత కార్యాలయాల భవన సముదాయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, మండలంలోని తుర్కపల్లి గ్రామంలో చిన్నపిల్లలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలకు పౌష్టికాహారం, ప్రాథమిక సేవల కోసం మినీ అంగన్వాడీ కేంద్రం అత్యవసరమని తెలిపారు. గ్రామస్థులు అంగన్వాడీ సేవల కోసం కిలో మీటర్ దూరంలో ఉన్న సారంగపల్లి గ్రామానికి వెళ్లవలసి వస్తోందని, దీంతో గర్భిణీ స్త్రీలు, చిన్న పిల్లల తల్లులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా గ్రామస్థులకు సమయానుకూలంగా అంగన్వాడీ సేవలు అందడం లేదన్నారు. తుర్కపల్లి ప్రభుత్వ పాఠశాలలో విశాలమైన స్థలం, మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయని, మినీ అంగన్వాడి కేంద్రం ఏర్పాటు చేస్తే గ్రామస్థులకు పౌష్టికాహారంతో చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్య అందుబాటులో ఉంటుందన్నారు.

# పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ అందజేత

## పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్

**అక్షర కలం, మందమర్రి నవంబర్ 10:**

పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను సిఈఐఆర్ పోర్టల్ తో గుర్తించి, సోమవారం పట్టణ పోలీస్ స్టేషన్ లో పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ బాధితుడు లక్ష్మణ్ కు అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ మాట్లాడుతూ, పట్టణంలోని అంగడి బజార్ ప్రాంతానికి చెందిన లక్ష్మణ్ సుమారు నెల క్రితం పాత బస్టాండ్ ప్రాంతంలో 30వేల రూపాయలు విలువ చేసే తన మొబైల్ ఫోన్ పోగొట్టుకోగా, బాధితుడు లక్ష్మణ్ సీఈఐఆర్ పోర్టల్ ఫిర్యాదు నమోదు చేయగా, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను వెతికి, పట్టుకొని, లక్ష్మణ్ కు అందజేయడం జరిగిందన్నారు. ఎవరైనా వారి మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న, దొంగతనానికి గురైనా 24 గంటల లోపు ఫోన్ వివరాలు సిఈఐఆర్ పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేసుకోగలరని, దీంతో మొబైల్ ఫోన్ తిరిగి పొందే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటివరకు పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న అనేకమంది మొబైల్ ఫోన్లను బాధితులకు అప్పగించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా పోయిన మొబైల్ ఫోన్లను వెతికి పట్టడంలో ముఖ్య పాత్ర పోషించిన పట్టణ పోలీస్ స్టేషన్ టెక్ టీం కానిస్టేబుల్ ను ఎస్ఐ అభినందించారు. ఈ సందర్భంగా బాధితుడు లక్ష్మణ్ పట్టణ ఎస్ఐ కి, పోలీస్ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# లోక్ అదాలత్ తో సత్వర న్యాయం

## రాజీ మార్గమే రాజమార్గం

## 15న ప్రత్యేక లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి

## మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి

**అక్షర కలం, మందమర్రి నవంబర్ 10:**



రాజీ మార్గం రాజా మార్గమని, కక్షలు, కార్పణ్యాలతో ఏమీ సాధించలేమని, రాజీపడితే ఇద్దరూ గెలిచినట్లేనని మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి సోమవారం ప్రకటనలో తెలిపారు. నవంబర్ 15న జరుగనున్న ప్రత్యేక లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాలాన్ని, ధనాన్ని వృధా చేసుకోవడం కంటే సామరస్యం నిండిన రాజీమార్గమే అత్యుత్తమం అని తెలిపారు. లోక్ అదాలత్ తో సత్వర న్యాయం జరుగుతుందన్నారు. రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. రాజీ మార్గం రాజా మార్గమని, చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని, కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దన్నారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. లోక్ అదాలత్ తో బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని తెలిపారు. క్షణికావేశంలో నమోదు చేసుకున్న చిన్న చిన్న కేసులు, కుటుంబ కలహాలు, ఆస్తి వివాదాలు, చెక్ బౌన్స్, చిన్నపాటి సివిల్ తగాదాలు వంటి రాజీ పోవుటకు అవకాశం ఉన్న కేసులను న్యాయస్థానం పరిధిలో స్వచ్ఛందంగా రాజీ కుదుర్చుకోవడంతో త్వరితగతిన పరిష్కరించుకోవచ్చునని, ఈ ప్రక్రియలో న్యాయం తక్కువ సమయంలో లభించడమే కాకుండా ఇరుపక్షాల మధ్య సయోధ్య కుదిరి, సంబంధాలు శాశ్వతంగా మెరుగుపడతాయని, న్యాయం కోసం కోర్టుల చుట్టూ తిరిగే శ్రమ, ఖర్చు పూర్తిగా ఆదా అవుతాయని తెలిపారు. ఈ అవకాశాన్ని మందమర్రి సర్కిల్ పరిధిలోని మందమర్రి, రామకృష్ణాపూర్, కాసీపేట, దేవాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలందరూ వినియోగించుకొని, లోక్ అదాలత్ లో పాల్గొని తమ కేసులను రాజీ ద్వారా పరిష్కరించుకొని, న్యాయం పొందాలని కోరారు.

# నూతన రెగ్యులర్ డిఎంహెచ్ఓ తుకారం రాథోడ్

**మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్రప్రజా ప్రతిభ**

**అక్షర కలం/ భద్రాద్రి కొత్తగూడెం:**

కొత్తగూడెం జిల్లా నూతన రెగ్యులర్ డిఎంహెచ్ఓ గా పదవి బాధ్యతలు చేపట్టిన డాక్టర్ . రాథోడ్ తుకారం ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీ పి హెచ్ డి ఏ డాక్టర్స్ అసోసియేషన్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీ పి హెచ్ డి ఏ డాక్టర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ డాక్టర్. శివకుమార్, ట్రెజరర్ డాక్టర్. మురళి, డాక్టర్. ప్రసాద్, డాక్టర్. చైతన్య, డాక్టర్. పుల్లారెడ్డి, డాక్టర్. తేజశ్రీ, డాక్టర్. రాకేష్, డాక్టర్. ప్రియాంక, డాక్టర్ వెంకటేష్, డాక్టర్. హరీష్ పాల్గొన్నారు.



# రైతుల సౌకర్యార్థం కంట్రోల్ రూమ్ ఏర్పాటు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 10:





2025– 26 సంవత్సరానికి గాను వరి ధాన్యం కొనుగోలు కొరకు జిల్లాలో పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఇందులో భాగంగా రైతుల సౌకర్యార్థం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో రైతు సంక్షేమం కోసం చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో భాగంగా రైతుల సౌకర్యం కొరకు కంట్రోల్ రూమ్ నం. 6303928682 ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రస్థాయిలో 1967, 1800 4250 0333 నెంబర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులకు అవసరమైన కొనుగోలు కేంద్రాల సమాచారం అందించడంతో పాటు, కొనుగోలు కేంద్రాల నిర్వహణపై రైతులు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. గ్రేడ్ ఏ రకానికి క్వింటాలుకు 2 వేల 389 రూపాయలు, సాధారణ రకానికి క్వింటాలుకు 2 వేల 369 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని, సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించి గోనె సంచులు, టార్పాలిన్ కవర్లు, తూకం యంత్రాలు, తేమ యంత్రాలు ఇతర అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు ప్రక్రియ చేపట్టాలి

## రాష్ట్ర పౌర సరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 10:





రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పత్తి, వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని రాష్ట్ర పౌర సరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాలు, వ్యవసాయ, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తుందని, ఇందులో భాగంగా రైతులు సాగుచేసిన పంటను కొనుగోలు చేసేందుకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. పత్తి, వరి కొనుగోలు ప్రక్రియ రాష్ట్రంలో సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేపట్టాలని, సరిహద్దుల వద్ద అక్రమ రవాణాను అరికట్టాలని తెలిపారు. 2025%–%26 ఖరీఫ్ సీజన్ పంటలైన వరి, మక్కజొన్న, పత్తి కొనుగోలు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు పంటను తీసుకువచ్చే సమయంలో పాటించవలసిన నిబంధనలపై రైతులకు అవగాహన కల్పించాలని, రైతుల వివరాలు స్పష్టంగా ట్యాబ్ లలో నమోదు చేసి చెల్లింపు ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. రాష్ట్రంలో 8 వేల 450 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో 6 వేల 838 కేంద్రాలు ఇప్పటికే ప్రారంభించామని, ఇంకా 1 వేయి 614 కేంద్రాలు త్వరలో ప్రారంభం కానున్నాయని తెలిపారు. అధికారుల సూచనల ప్రకారం నవంబర్ 3 , 4 వారాలు కీలక సమయంగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు ముందుగా పంటల కొనుగోలుకు సంబంధించి నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అధికారులు వాతావరణ పరిస్థితులను పరిశీలిస్తూ, కొనుగోలు ప్రక్రియ వేగంగా చేయాలని, రైతులకు చెల్లింపులు త్వరగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కూలీల లభ్యత, రవాణా సమస్యలు, చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు, తేమ శాతం నియంత్రణ చర్యలు సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ప్రభుత్వం రైతుల ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని, పంటలను సమయానికి కొనుగోలు చేయడానికి ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటుందని, సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ అందిస్తుందని, కౌలుదారు రైతుల సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కారం చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి నాణ్యమైన పంట ఉత్పత్తులను కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలులో రైతుల సౌకర్యార్థం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 150, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో 97, డిసిఎంఎస్ ఆధ్వర్యంలో 63, మెప్మా ఆధ్వర్యంలో 7 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సన్న రకం వడ్లకు బోనస్ ఇస్తున్నందున అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ అధికారులతో బృందాలను ఏర్పాటు చేసి 24 గంటలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట జిల్లాలో ఖరీఫ్ ధాన్యం సేకరణ

## జిల్లా అదనపు కలెక్టర్ కే సీతారామారావు రాష్ట్ర పౌరసరఫరాలు ,నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

సూర్యాపేట అక్షర కలం






సోమవారం హైదరాబాద్ నుండి మంత్రులు ధాన్యం పత్తి , మొక్క జొన్న ,సోయా తదితర పంటల సేకరణ పై జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తంమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రారంభం చేయని ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని, రైతులకు 48 గంటల్లో చెల్లింపులు చేయాల్సి ఉన్నందున ఆ ప్రక్రియను వేగవంతం చేయాలని, మిల్లులు, కొనుగోలు కేంద్రాలలో స్థలం, ట్రాన్స్పోర్ట్,హమాలి,సామగ్రి తదితర సమస్యలు రాకుండా చూసుకోవాలని ,ధాన్యం సేకరణ సవ్యంగా జరిగేలా చర్యలు చేపట్టాలని, పత్రికలలో వచ్చే వార్తలకు తక్షణమే స్పందించి వివరణలు ఇవ్వాలని, నిర్లక్ష్యం వహించిన వారిపై అవసరమైతే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇటీవల వర్షాలకు తడిసి రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేసే విషయం , పత్తికి సంబంధించి తేమశాతం తగ్గించాలని, స్లాట్ బుకింగ్ ,ఎల్ వన్, ఎల్ టు నిబంధన వంటి విషయాలపై సిసిఐ చైర్మన్ తో మాట్లాడటం జరిగిందని తెలిపారు అయితే పత్తి అమ్మే విషయంలో రైతులకు కష్టం, నష్టం లేనివిధంగా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని, రైతులకు సౌకర్యంగా ఉండేలా జిన్నింగ్ మిల్లులను ట్యాగ్ చేసేలా ప్రణాళిక రూపొందించాలని, ధాన్యం పత్తి అమ్మిన రైతులకు వెంటనే చెల్లింపులు చేయాలని, నవంబర్ ,డిసెంబర్ మొదటి మాసం వరకు ముమ్మరంగా ధాన్యం,పత్తి వచ్చే అవకాశం ఉన్నందున కలెక్టర్లు,అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు .రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడారు.డిఆర్డిఓ వివి అప్పారావు , పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాము, డిఎస్ఓ మోహన్ బాబు,డి సి ఓ పి. ప్రవీణ్ కుమార్, జిల్లా ఇంచార్జ్ వ్యవసాయ అధికారి నివేదిత, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగేశ్వర్ శర్మ, ట్రాన్స్పోర్ట్ అధికారులు తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

## మరికల్ రైతులకు మూడు నెలల్లో పట్టా పాసుపుస్తకాలు.

– డిసిసి మాజీ జిల్లా అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి.



(అక్షర కలం, నారాయణపేట)



మరికల్: మరికల్ మండల కేంద్రంలో సర్వేనెంబర్ 449లో పట్టాగలిగి సాగు చేసుకుంటున్నా రైతులకు 3 నెలల్లో పట్టా పాసుపుస్తకాలు ఇవ్వనున్నట్లు డిసిసి మాజీ జిల్లా అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి తెలిపినట్లు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్యమోహన్ రెడ్డి తెలిపారు. మరికల్ పట్టణ కేంద్రంలో సూర్యచంద్ర ఫంక్షన్ హాల్ లో జరిగిన సదస్సులో వారు మాట్లాడుతూ 1968లో అనాటి ఇందిరాగాంధీ హయాంలో మరికల్ లోని 90 కుటుంబాలకు చెందిన పేదలకు పట్టాలు ఇచ్చిందన్నారు. అభుమిని నమ్ముకుని బతుకుతున్న రైతుకుటుంబాలను గత ప్రభుత్వం దౌర్జన్యంగా భూములు లాక్కోవాలని చూసిందన్నారు .ఎర్రజెండా రైతులకు అండగా నిలబడి పోరాడి భూములు సాధించుకోవడం జరిగిందన్నారు.గత ఎన్నికల్లో రైతులు టిఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పారన్నారు .ప్రభుత్వం మూడు నెలల్లో పట్టా పాసుపుస్తకాలు ఇవ్వడానికి ఒప్పుకున్నందున ప్రభుత్వానికి మరియు శివకుమార్ రెడ్డి కి ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి బలరాం, భీమరాజ్ , వెంకట్రాములు,మల్లయ్య, గోవర్ధన్,సుదర్శన్, రాజామల్లేస్,టైసన్ రఘు,గోరేఖాజా మరియు భూ బాధితులు పాల్గొన్నారు.

## మంచిర్యాలను అక్షరాస్యత జిల్లాగా తీర్చిదిద్దాలి

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య






అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 10:

మంచిర్యాలను అక్షరాస్యత జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య తెలిపారు. సోమవారం జిల్లాలోని భీమారం మండలంలోని ఓబిలు, విఓఎ. లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి పురుషోత్తం నాయక్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, అమ్మకు అక్షరామాల కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా నిరక్షరాస్యులను గుర్తించి వారికి చదువు నేర్పించుట కొరకు వాలంటీర్ టీచర్స్ ను గుర్తించి ఉల్లాస్ ఆప్ లో నమోదు చేయడం జరిగిందని, నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేసే ఈ కార్యక్రమంను విజయవంతం చేయడానికి ప్రతి గ్రామ సంఘం నుండి ఇద్దరు ఓబిలు, విఓఎ లకు రాష్ట్ర స్థాయిలో శిక్షణ పొందిన సిఆర్పిలచే శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామ స్థాయిలో ఉల్లాస్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా చేపట్టాలని, అంకితభావంతో అందరూ కలిసి విజయవంతం చేసి జిల్లాను అక్షరాస్యతలో ప్రథమ స్థానంలో నిలబెట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం, జాబ్ డిస్ట్రిక్ట్ మేనేజర్, ఏపీ ఎం శ్రీనివాస్ గౌడ్, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సుజాత, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మరికల్ చౌరస్తాలో మైకుల ఏర్పాటు.

– మైకులకు 1,50,000 వితరణ....

(అక్షర కలం, నారాయణపేట)



మరికల్: నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోని ఇందిరాగాంధీ చౌరస్తా ఐమాక్స్ లైట్ స్తంభానికి, శ్రీ శ్రీ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో మైక్ లను ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా దసరాకట్ట దగ్గర ధ్వజ స్తంభానికి నూతనంగా మైకులను ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి మైకులను మరికల్ శ్రీ శ్రీ శ్రీ ఆంజనేయస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. మైకులకు నిధులను మరికల్ గ్రామానికి చెందిన కేశవులు అందజేయడం జరిగిందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# జయప్రదం చేద్దాం.. రావులపల్లి రవికుమార్




అక్షర కలం/ భద్రాచలం

ఖమ్మం కేంద్రంగా జరిగే బహిరంగ సభకు భారీగా తరలిరావాలినలభై దేశాల నుండి రానున్న ప్రతినిధులు ఐదులక్షలమందితోభారీబహిరంగసభ పీడిత తాడిత ప్రజల జీవితాలకు భరోసాకల్పించేందుకుదేశస్వతంత్రానికంటే ముందే ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శత వసంత ముగింపు సభ ఖమ్మం కేంద్రంగా జరగనుందని ఈ బహిరంగ సభను జయప్రదం చేసేందుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు రావులపల్లి రవికుమార్ అన్నారు. శత వసంత ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక డివిజన్ పార్టీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత గడ్డపై కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి ఈ డిసెంబర్ ఇరవై వ తేదీనాటికివందేళ్లుపూర్తిఅవుతుందని, భారత స్వతంత్ర సంగ్రామంలో బానిస సంకెళ్ళ నుండి భరత మాత విముక్తి కోసం కమ్యూనిస్టు కార్యకర్తలు అలుపెరగని పోరాటాలు చేశారని అన్నారు. భగత్ సింగ్ లాంటి యువ కిషోరాలు నమ్మిన సిద్ధాంతం కోసం ఉరి కొయ్యలను ముద్దాడారని గుర్తు చేశారు. ఆనాటి నుండి నేటి వరకు పీడిత ప్రజల పక్షాన నిలబడింది ఎర్రజెండా నేనని, ఎర్రజెండాల పని అయిపోయిందని అవహేళన చేసిన వారికి ఈ శతవసంత ఉత్సవాల బహిరంగ సభ ఒక గుణపాఠం కావాలని చెప్పారు. నలభై దేశాల నుండి కమ్యూనిస్టు పార్టీల ప్రతినిధులు, మేధావులు కవులు కళాకారులు ఉత్సవ ముగింపు సభకు తరలివస్తున్నారని, ఈ బహిరంగ సభను మరింత ఎరుపెక్కించేందుకు తమ తమ ప్రాంతాల నుండి లక్షలాదిగా జనాలను తరలించాలని పిలుపునిచ్చారు. ఐదు లక్షల మందితో ఖమ్మం కేంద్రంగా జరిగే ఉత్సవాల ముగింపు సభ దేశానికే గర్వకారణం కానుందని, ఎర్ర జెండా నీడలో అమరులైన ప్రతి ఒక్కరికి ఈ శతవసంత ఉత్సవం అంకితం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వాతాడి దుర్గారావు, పట్టణ కన్వీనర్ మా రెడ్డి శివాజీ, ఏఐటీయుసి పట్టణ కార్యదర్శి కంభం మెట్టు శ్రీనివాస్, నాయకులు ఏపూరి వెంకటేశ్వరరావు, ఎస్ వి ఎస్ నాయుడు, సత్యానంద్, గుంజ రామారావు, శోభన్, సీతారామ రాజు, సాయిరాం, సూరిబాబు, సతీష్,రాము, శంకర్, ఉమాదేవి, కుమారి, తదితరులు పాల్గొన్నారు.

# అక్షయపాత్ర పద్ధతిని తొలగించండి, పాత పద్ధతిలోనే మధ్యాహ్న భోజనం అమలు చేయండి.

ఏ ఐ టి యూసి నారాయణపేట రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. వెంకటేష్.....



(అక్షర కలం, నారాయణపేట)

ప్రభుత్వ పాఠశాలలో కొనసాగుతున్న అక్షయపాత్ర ను వెంటనే రద్దు చేయాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. వెంకటేష్ అన్నారు. సోమవారం నాడు నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మికుల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా నారాయణపేట జిల్లాలోని ఊట్కూరు , నర్వ, నారాయణపేట, దామరగిద్ద, మద్దూర్, మరికల్, తదితర మండల లలో మధ్యాహ్న భోజన కార్మికుల ఆధ్వర్యంలో నల్లబ్యార్జీలతో నిరసన కార్యక్రమాలు నిర్వహించి అనంతరం మండల విద్యాశాఖ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పేద బడుగు బలహీనవర్గాల పేద విద్యార్థులకు పౌష్టిక ఆహారంతో పాటు మంచి భోజనాన్ని అందిస్తున్న కార్మికుల పట్ల ప్రభుత్వం నుండి ఇచ్చిన హామీల మేరకు కార్మికుల వేతనాలు పెంచాలని అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో కొనసాగుతున్న అక్షయపాత్ర పథకాన్ని తొలగించాలన్నారు. ఈనెల 11న నారాయణపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మధ్యాహ్న భోజన కార్మికుల ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా ఈనెల 24న రాష్ట్ర కమిషనర్ ఆఫీసర్ ముందు మధ్యాహ్న భోజన కార్మికులతో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అనంతరం వాళ్ళు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆయా మండల కేంద్రాల్లో ఉన్న విద్యాశాఖ అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు రేఖమ్మ సునీతమ్మ ఎల్లమ్మ , అనురాధ అంజమ్మ, సాహిదా బేగం, నూర్జాన్ బేగం తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రత, ఆన్లైన్ మోసాలపై అవగాహన సదస్సు

మందమర్రి/ చెన్నూర్ నవంబర్ 10 అక్షరకలం ప్రతినిధి:-

రామగుండం సి.పి ఆదేశాల మేరకు, షీ టీమ్ వారు మందమర్రి సింగరేణి మహిళ జూనియర్ అండ్ డిగ్రీ కాలేజ్ లో విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు సోమవారం నిర్వహించారు. అందులో భాగంగా షీ టీం సభ్యులు మాట్లాడుతూ.. మహిళల భద్రత, ఆన్లైన్ మోసాలపై, యాంటీ డ్రగ్స్, ఎవరైనా చెడుగా మాట్లాడిన, చెడుగా ప్రవర్తించిన తల్లిదండ్రులకు చెప్పాలని, వాటి నుంచి ఎలా బయటపడటం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని, ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు, విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని, స్పష్టం చేశారు. అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు, లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు శ్రవణ్, జ్యోతి, దివ్య, ప్రిన్సిపాల్, లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ర్యాగింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు

**జిల్లా యస్పి శరత్ చంద్ర పవార్**

**మెడికల్ కళాశాల విద్యార్థులకు అవగాహన సదస్సు**

**యాంటీ ర్యాగింగ్ కమిటీ తరచూ సమావేశాలు నిర్వహించాలి**

**విద్యార్థుల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని సూచన**

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ





ర్యాగింగ్ అనే విష సంస్కృతికి దూరంగా ఉండాలి. తమ తోటి విద్యార్థులతో సోదరభావంతో మెలగాలని, సీనియర్లు, జూనియర్లు అని బేదం విడనాడుతూ, నేటి సీనియర్లు ఒకప్పుడు జూనియర్లు అనే విషయం మరచిపోవద్దు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మెడికల్ కళాశాల విద్యార్థులకు సూచించారు. తోటి విద్యార్థులపై ర్యాగింగ్‌కు పాల్పడి తమ విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. ప్రొహిబిషన్ ర్యాగింగ్ యాక్ట్ ప్రకారం, ర్యాగింగ్‌కు పాల్పడితే ఒకసారి కేసు నమోదైతే, 6 నెలల నుండి 3 సంవత్సరాల వరకు జైలు శిక్ష ఉంటుందని చెప్పారు. ర్యాగింగ్ అనగా వ్యక్తులను, మానసికంగా లేదా శారీరకంగా అవమానపరచడం, భయపెట్టడం, భయం కలిగేటట్లు చేయడం, వారి పట్ల అమర్యాదగా ప్రవర్తించడం, కొట్టడం తదితర అంశాలు ర్యాగింగ్ చట్టంలోకి వస్తాయని పీపీటీ ద్వారా అవగాహన కల్పించారు. సరదా కోసం చేసే ర్యాగింగ్ వల్ల అనర్ధాలు జరుగుతాయని, చట్టాలు కూడా చాలా పటిష్టంగా ఉన్నాయని, ర్యాగింగ్ చేస్తే కేసులు నమోదు చేయబడతాయని చెప్తూ, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తూ ర్యాగింగ్ అనే భూతాన్ని కళాశాల నుండి తరిమేయాలని సూచించారు. ఎంతో కష్టపడి చదివి మెడికల్ కాలేజీలో సీటు సంపాదించుకొని ర్యాగింగ్ అనే క్షణిక పాశవిక ఆనందానికి చేస్తే, కేసులు నమోదై, జైలు కి వెళ్తే వారి తల్లిదండ్రులు ఎంత బాధపడతారో కూడా గుర్తు పెట్టుకోవాలని హెచ్చరించారు. ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడితే సంబంధిత పోలీస్ స్టేషన్ లేదా డయల్ 100 ద్వారా సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి నల్గొండ కె శివరాం రెడ్డి, ఎస్బి సిఐ రాము, వన్ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్సై సైదులు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ రాధాకృష్ణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత "ప్రతి ఒక్కరి బాధ్యత"

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**ప్రమాదాల వల్ల ప్రాణాలు పోయి కుటుంబాలు వీధిన పడుతున్నాయని ఆవేదన**

**ప్రతి స్కూలు బస్సు కు సైడ్ మిర్రర్లు ఏర్పాటు చేసి సహాయకున్ని ఉంచాలి**

**ఆర్టీసీ బస్సుల ద్వారా యాక్సిడెంట్లు కాకుండా చర్యలు చేపట్టాలి**

**ప్రమాదాల నివారనకు అన్ని వాహనాలకు రేడియం స్టిక్కర్లు వేయాలని ఆదేశం**

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ






రోడ్డు భద్రతను ప్రతి ఒక్కరు వ్యక్తిగత బాధ్యత గా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన రోడ్డు భద్రత జిల్లాస్థాయి సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల కాలంలో వివిధ కారణాల వల్ల రోడ్డు ప్రమాదాలు పెరిగిపోతున్నాయి, దీనివల్ల మనుషుల ప్రాణాలు పోయి కుటుంబాలు వీధిన పడుతున్నాయి. రోడ్డు ప్రమాదాలను నివారించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. మానవ తప్పిదాల వల్ల రొడ్డు ప్రామాదాలు జరగకుండా చూడాలి, ఇందుకు వివిధ శాఖలు సమన్వయంతో వ్యక్తిగత శ్రద్ధ వహించి పని చేయాలి. రోడ్డు ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న ప్రదేశాలను గుర్తించి ఇకపై అక్కడ ప్రమాదాలు సంభవించకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి. ప్రత్యేకించి పోలీస్ శాఖ గుర్తించిన బ్లాక్ స్పాట్లు, సూచించిన ప్రదేశాలలో ప్రమాదాల నివారణకు ఆర్ అండ్ బి, నేషనల్ హైవే, అలాగే ఇతర శాఖలు పూర్తి సహకారం అందించి ప్రమాదాలను నివారించేందుకు సహకరించాలని సూచించారు. స్కూల్ బస్సుల వల్ల ప్రమాదాలు జరగకుండా ప్రతి స్కూలు వాహనానికి సైడ్ మిర్రర్లు ఏర్పాటు చేయడమే కాకుండా, బస్సులో సహాయకున్ని తప్పని సరిగా ఉంచేలా చర్యలు తీసుకోవాలి, వారి నుండి ఇండెమినెట్ బాండును తప్పనిసరిగా తీసుకోవాలి, ఆర్టీసీ బస్సుల ద్వారా యాక్సిడెంట్లు జరగకుండా ఆర్టీసీ అధికారులు చర్యలు చేపట్టాలి, ప్రమాదాలను నివారించేందుకు అన్ని వాహనాలకు రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఇటీవల వర్షాల వల్ల చిట్యాల అండర్ పాస్ వద్ద నీరు నిలిచిపోయి ట్రాఫిక్ జామ్ కావటం జరిగింది. ఈ విషయంపై ఇరిగేషన్, నేషనల్ హై వే, ఆర్ అండ్ బి తదితర శాఖలు తక్షణమే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇదే సమస్య ఇనుపాముల వద్ద కూడా గుర్తించడం జరిగిందని పోలీసు అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా దానిపై కూడా తక్షణం స్పందించాలని ఆదేశించారు. మర్రిగూడా బైపాస్ వద్ద రోడ్డుపై గుంతలు పడినందున మొరం వేయించారని అన్నారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్ మాట్లాడుతూ జిల్లాకు సంబంధించిన వివిధ రహదారులపై ప్రమాదాలు జరిగే ప్రదేశాలను పోలీసు శాఖ ఎప్పటికప్పుడు గుర్తించి సంబంధిత శాఖ అధికారులకు అధికారికంగా తెలియజేయడం జరుగుతున్నదని, వీటన్నిటినిపై తక్షణమే స్పందించి ప్రమాదాలు నివారించాలని, చిట్యాల అండర్ పాస్ వద్ద వర్షపు నీరు నిలిచిపోవడం వల్ల నాలుగైదు రోజులు తీవ్ర ఇబ్బందులకు గురి కావడం జరిగిందని, దీనికి శాశ్వత పరిష్కారం కనుక్కోవాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. సర్వీస్ రోడ్లు లేకుండా పెట్రోల్ బంకులు నిర్వహిస్తున్న వారికి నోటీసులు జారీ చేసి సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రత్యేకించి ఆర్ అండ్ బి, జాతీయ రహదారుల భద్రతపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, నల్గొండ పట్టణంలో క్లాక్ టవర్, వైఎస్ఆర్ చౌరస్తా తదితర చౌరస్తాలలో లైటింగ్, ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేసేందుకు జిల్లా కలెక్టర్ ను కోరారు. జిల్లా రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ వాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, ఆర్ అండ్ బి ఈఈ శ్రీధర్ రెడ్డి, ఆర్టిసి ఆర్ఎం. కె. జానీ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్, డీఎస్పీ శివరాం రెడ్డి, పోలీస్ అధికారులు, తదితరులు హాజరయ్యారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 10:





ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మందమర్రి మండలం సారంగపల్లి గ్రామానికి చెందిన బచ్చలి ప్రవీణ్ కుమార్ మండలంలోని తుర్కపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో మినీ అంగన్వాడి కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి పట్టణంలోని రడగంబాల బస్తీకి చెందిన ఇల్లందుల రాజమణి తనకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు మహేష్ వర్మ తన దరఖాస్తులో అడ్డా కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. చెన్నూరు మండలం ఆస్నాద్ గ్రామానికి చెందిన రామిళ్ళ ప్రమీల తనకు 2013లో ప్రభుత్వం భూమికి పట్టా ఇచ్చిందని, ఇట్టి పట్టాను డిజిటలైజ్ చేసి నూతన పట్టా పాస్ పుస్తకం మంజూరు చేసి తనకు భూమిని చూపించి ఆదుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. లక్షెట్టిపేట మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన గవ్వల శంకరయ్య మండలంలోని రెబ్బెనపల్లి గ్రామ శివారులో తన తల్లి నుండి వారసత్వంగా వస్తున్న భూమికి పట్టా మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణంలోని అశోక్ రోడ్ ప్రాంతానికి చెందిన బెజ్జంకి రమ తన భర్త కంచరీ పని చేస్తూ కుటుంబాన్ని పోషించే వారిని, తనకు పక్షవాతం రావడంతో కుటుంబ పోషణ భారంగా మారిందని, భర్తకు పింఛన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. హాజీపూర్ మండలం గుడిపేట గ్రామానికి చెందిన ఆసరి రాజలక్ష్మి నిరుపేద అయిన తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తలసేమియా వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు కాసర్ల శ్రీనివాస్, మంచు శంకర్ లు తమ దరఖాస్తులో తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులకు దివ్యాంగ పింఛన్ ఇప్పించాలని, ప్రతి నెల సదరం శిబిరాలు నిర్వహించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషిచేసి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మాయిలను వేధిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు: - షి టీమ్ పోలీసులు.

### జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఆదేశాల మేరకు.

(అక్షర కలం, నారాయణపేట జిల్లా.)

నారాయణపేట జిల్లా పరిధిలో మహిళలు, అమ్మాయిలను ఎవరైనా వేధిస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని షీ టీం పోలీసులు హెచ్చరించారు. సోమవారం రోజు ధన్వాడ మండలంలోని కొండాపూర్ గ్రామం జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గుడ్ టచ్ బాడ్ టచ్, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, డ్రగ్స్, గంజాయి, ట్రాఫిక్ చట్టాలు, సెల్ ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలు, పోటీ పరీక్షల గురించి, లీడర్షిప్




లక్షణాలు, డయల్100 తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షి టీమ్ పోలీసులు బాలరాజు, కవిత, చెన్నయ్య లు మాట్లాడుతూ... విద్యార్థులు పాఠశాలకు వచ్చి పోయే సమయంలో ఎవరైనా అమ్మాయిలను, మహిళలను వేధిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గుడ్ టచ్ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రేమగా అలింగణం చేసుకోవడం, గురువులు విద్యార్థుల తల మీద లాలనగా చేతులు పెట్టడం, స్నేహితులు హై–ఫై ఇవ్వడం. బ్యాడ్ టచ్... ఇది బాలుడికి/ బాలికకు అసహజంగా, భయంగా, అపరాధ భారంగా అనిపించవచ్చు ఇది ప్రమాదకరమైనదిగా భావించాలి. ఎవరైనా ప్రైవేట్ భాగాలను అనవసరంగా తాకడం, ఒత్తిడి చేస్తూ అతుక్కోవడం లేదా ముద్దు పెట్టడం, ఒంటరిగా ఉండమని బలవంత పెట్టడం, హామీలతో లేదా బహుమతులతో ఆకర్షించడం స్పర్శకు ఒప్పించేందుకు ప్రయత్నించడం. సెల్ ఫోన్ లో అశ్లీలంగా, ఫోటోలు వీడియోలు చూపించడం పిల్లలు ఇలాంటి వాటికి దూరంగా ఉండాలని తెలిపారు.

**విద్యార్థులు గుర్తించుకోవాల్సిన విషయాలు:**

నా శరీరం నా సొంతం ఎవరు అనవసరంగా తాకకూడదని గుర్తుంచుకోవాలి. ప్రైవేట్ భాగాలు నచ్చని స్పర్శపై ఐ యాం నాట్ కంఫర్టబుల్ అని ధైర్యంగా చెప్పాలి. వెంటనే నమ్మదగిన పెద్దలకు తల్లిదండ్రులకు టీచర్కు పోలీస్ వారికి తెలియజేయాలి. ఒంటరిగా ఉండవద్దు ఎవరైనా గుప్తంగా మాట్లాడమంటే నిరాకరించాలి ఈ విషయాలను విద్యార్థినిలు తప్పకుండా గుర్తించుకోవాలని షి టీమ్ పోలీసులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. జిల్లా పరిధిలో ఎవరైనా ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ కు పాల్పడితే, వేధిస్తే నారాయణపేటపేట షీ టీం సెల్ నంబర్ 8712670398 కి లేదా డయల్ 100, 112 కి సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలంటే ప్రతిరోజు ఆటలు ఆడాలని, ఆటలు ఆడడం వల్ల లీడర్షిప్ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరు లీడర్షిప్ లక్షణాలు పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షి టీమ్ పోలీసులు బాలరాజు, చెన్నయ్య, జ్యోతి, కవిత, ఉపాధ్యాయులు, విద్యార్థుల పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి...

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### వ్యతిరేక వార్తల పై చర్యలను వెంటనే చేపట్టాలి

### ధాన్యం, పత్తి, మొక్కజొన్న సేకరణ సజావుగా జరగాలి

### వ్యతిరేక వార్తలు, గ్రీవెన్స్ పరిష్కారం, ధాన్య సేకరణ, వసతి గృహాల సందర్శన, ఎవ్రీ చైల్డ్ రీడ్స్, రెండు పడక గదుల ఇళ్ల కేటాయింపులపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, దినపత్రికలలో ప్రచురితమవుతున్న వ్యతిరేక వార్తలకు సంబంధిత అధికారులు తీసుకున్న చర్యలపై నివేదికలు సమర్పించాలన్నారు. 83 వ్యతిరేక వార్తలకు వివిధ శాఖల నుండి తీసుకున్న చర్యల నివేదికలు రావాల్సి ఉందని, వారాంతంలోగా నివేదిక సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కి సంబంధించి వివిధ శాఖలకు సంబంధించి, ప్రజల నుండి 201 దరఖాస్తులకు పరిష్కారం పెండింగ్ లో ఉన్నాయని, యుద్ధప్రాతిపదికన వచ్చే శనివారం లోగా దరఖాస్తుల పరిష్కారం చేయాలని కలెక్టర్ అన్నారు. మంత్రుల నుండి ప్రజా సమస్యల పరిష్కారానికి సంబంధించి వివిధ శాఖల నుండి 152 దరఖాస్తులకు గాను, 21 దరఖాస్తులకు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ అన్నారు. నిబంధనల మేరకు దరఖాస్తుల పరిష్కారం చేయాలని, ప్రభుత్వానికి పరిష్కారం కోసం నివేదించాల్సి ఉంటే నివేదించాలని, పరిష్కారం కాని





వాటిని కారణం తెలుపుతూ తిరస్కరించాలని అన్నారు. సీఎం ప్రజావాణి కి సంబంధించి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలన్నారు. పరిష్కారం సహేతుకంగా, న్యాయబద్ధంగా చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.అధికారులు, సిబ్బంది హాజరు వారం వారం సమీక్ష చేయాలని జిల్లా రెవెన్యూ అధికారిణి ని కలెక్టర్ ఆదేశించారు. రోజువారీ హాజరును గ్రూప్ లో పోస్ట్ చేస్తూ, హాజరు శాతంను సమీక్షించాలన్నారు. ధాన్యం, పత్తి, మొక్కజొన్న కొనుగోలు ను మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ అన్నారు. ప్రత్యేక అధికారులు ప్రతి శుక్రవారం ధాన్య కొనుగోలు కేంద్రాలను సందర్శించి, నిబంధనల మేరకు, కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతున్నది పర్యవేక్షించాలన్నారు. సమస్యలు ఉంటే, అక్కడికక్కడే పరిష్కరించాలని, పరిష్కారం కానిచో వెంటనే దృష్టికి తేవాలని కలెక్టర్ తెలిపారు. ప్రత్యేక అధికారులు తమ సందర్శనలో ఎంత మేర ధాన్యం కొనుగోలు చేసింది, ఎంత మేర రవాణా చేసింది, ఎంత మేర మిల్లర్లు దిగుబడి చేసుకుంది, ఎంతమేర ట్యాబ్ ఎంట్రీ ఎంత మేర జరిగింది పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రత్యేక అధికారుల తనిఖీకి సంబంధించి చెక్ లిస్ట్ రూపొందించాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు ప్రభుత్వ గురుకులాల, పాఠశాలల సందర్శన చేయాలన్నారు. అధికారులు మధ్యాహ్న భోజనం అక్కడే చేయాలని భోజన నాణ్యత ను పరిశీలించాలని అన్నారు. పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, అధికారులు ఈ దిశగా పర్యవేక్షణ చేయాలని, సమస్యలు ఉంటే దృష్టికి తేవాలని అన్నారు. భూ భారతి దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలన్నారు. పెండింగ్ ఎక్కువగా వున్న మండలాలకు సిబ్బందిని డిప్యుటేషన్ పంపి, వేగంగా పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. 1 నుండి 5వ తరగతి పిల్లల్లో పఠనా శక్తిని పెంపొందించడానికి ఎవ్రీ చైల్డ్ రీడ్ కార్యక్రమాన్ని జిల్లాలో అమలు చేస్తున్నామన్నారు. పిల్లల పురోగతిని యాప్ ద్వారా ప్రతి బుధవారం సమీక్షిస్తున్నట్లు తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు పాఠశాలల్లో ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమ అమలు, యాప్ లో ప్రతి బుధవారం నమోదుకు పర్యవేక్షించాలని, పిల్లల పురోగతిని పరిశీలించాలని అన్నారు. ఎంత మంది పిల్లలు వర్డ్, లెటర్, వాక్యం స్థాయిలో ఉన్నది పరిశీలించి, ప్రతి పిల్లవాడు వాక్యం చదివే స్థాయికి చేరుకునేలా కార్యాచరణ చేయాలన్నారు. జిల్లాలో మిగులు రెండు పడకల ఇండ్లను లబ్ధిదారులకు కేటాయించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇటీవల భారీ వర్షాలకు సంబంధించి జరిగిన నష్టం నివేదికలను సంబంధిత అధికారులు వెంటనే సమర్పించాలన్నారు.ఈ సమీక్ష లో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో ఎన్. సన్యాసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన అథ్లెటిక్స్

నారాయణపేట జిల్లా స్థాయి (ఎస్ జి ఫ్ ) పాఠశాలల (క్రీడా సమాఖ్య)



(అక్షర కలం, నారాయణపేట)



జిల్లాస్థాయి అథ్లెటిక్ 14 మరియు,17 సంవత్సరాల బాల, బాలికల ఎంపికలు సోమవారం నారాయణపేట జిల్లా మక్తల్ మినీ స్టేడియంలో జిల్లా యూవజన క్రీడా అధికారి శెట్టి వెంకటేష్ ప్రారంభించడం జరిగింది. అయన క్రీడాకారులను ఉందేశించి మాట్లాడుతూ క్రీడలుమానసిక ఉల్లాసానికి శారీరక ధృడత్వానిక్కీ ఉపయోగం అని తెలిపారు. ఉన్నత చదువులు ఉద్యోగాలలో క్రీడల ద్వారా కూడా రిజర్వేషన్ ఉంటుందని తెలిపారు. ప్రతి విద్యార్థి గర్వపడేలా క్రీడలలో రాణించాలని తెలిపారు. ఈపోటీలకు జిల్లా నలుమూలల నుంచి 200 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనడం జరిగింది. విజేతలుగా నిలిచిన వారిని ఈ నెల 12వ తారీకు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా లో పాల్గొనడం జరుగుతుందని నిర్వాకులు రాకేష్ శర్మ ఫిజికల్ డైరెక్టర్ తెలపడం జరిగింది. గెలుపొందిన విద్యార్థులకు ఎస్జీఎఫ్ సెక్రటరీ శ్రీనివాసరెడ్డి బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి జిల్లా ఎస్జీఎఫ్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి డివైస్ ఓ వెంకటేష్ శెట్టి, బిజెపి రాష్ట్ర నాయకులు కొండయ్య, గణేష్, లక్ష్మీనారాయణ, కోళ్ల వెంకటేష్, కట్ట సురేష్, రమణ, నరసింహ, శాలం, శేఖర్ పీడీలు విష్ణువర్ధన్ రెడ్డి, రాజేశ్వరి, పరంజ్యోతి, విద్యాసాగర్, ఈశ్వర్, అనంత సేన, భీమ్ రెడ్డి, విజేత అథ్లెటిక్ కోచ్ లు తదితరులుపాల్గొనడం జరిగింది.

# ప్రజావాణికి 27 ఫిర్యాదులు.

(అక్షర కలం, నారాయణపేట)

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వర్ అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 27 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను



అదనపు కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర గీతం రచయిత శ్రీ అందేశ్రీ మృతికి నివాళులు.

**– నోబుల్ టాలెంట్ హై స్కూల్ కరస్పాండెంట్ అనిల్ కుమార్.**

(అక్షర కలం, నారాయణపేట)



మరికల్: నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రం లొ గల నోబుల్ టాలెంట్ హై స్కూల్ లో తెలంగాణ రాష్ట్ర గీతం రచయిత శ్రీ అందేశ్రీ మృతికి నివాళ్లు అర్పిస్తూ 2 నిముషాలు మౌనం పాటించి ఆయన మృతికి శాంతి కలగాలని నివాళ్లు అర్పించడం జరిగింది. అందేశ్రీ పాడిన పాటలను విద్యార్థులకు వినిపించడం జరిగింది. ఈ కార్యక్రమం కరెస్పాండెంట్ అనిల్ కుమార్ , ప్రిన్సిపల్ నవనీత , ఉపాధ్యాయులు జ్యోతి , సాధిక్ అనిల్ కుమార్ రెడ్డి ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# మరికల్ పట్టణం లో ట్రాఫిక్ పోలీస్ ఏర్పాటు.

(అక్షర కలం, నారాయణపేట)



మరికల్: నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసును సోమవారం నాడు ఏర్పాటు చేశారు. రోజు రోజుకు మండల కేంద్రంలో ట్రాఫిక్ సమస్యా ఏర్పడడంతో పోలీసు శాఖ వారు పరిశీలించి ట్రాఫిక్ పోలీసును నియమించడం పట్ల పలు ప్రజా సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మరికల్ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న వెంకటయ్యను ట్రాఫిక్ కానిస్టేబుల్ గా నియమించడం జరిగింది.

# కుక్క నోట్లో మృత శిశువు కలకలం

**మిర్యాలగూడ నవంబర్ 10 అక్షర కలం**

మిర్యాలగూడలో ఘోరమైన ఘటన చోటుచేసుకుంది.నెలలు నిండని శిశువు మృతదేహం కుక్కనోట్లో కనపడి కలకలం రేపింది మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ వెళ్లే సబ్ జైల్ రోడ్ లో కుక్క శిశువు మృతదేహాన్ని నోట కరుచుకొని వెళ్తుండడంతో స్థానికులు గుర్తించి వెంటనే వన్ టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.శిశువు మృతదేహాన్ని మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికితరలించారు.ఆడ శిశువు కావడంతోనే అబార్షన్ చేసి ఉంటారని స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.



# చదువుకుందాం రండి..బొగ్గ నారాయణ



అక్షర కలం /భద్రాచలం

నవభారత్ సాక్షరతా కార్యక్రమం ఉల్లాస్ చదువుకుందాం రండి! ఉల్లాస్ కార్యక్రమాన్ని చదువు నేర్పుదాం రండి!. ఉల్లాస్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి–బొగ్గ నారాయణ, ఎం పి డి ఓ, భద్రాచలం. ఈరోజు భద్రాచలం మండలంలోని అమ్మకు అక్షరమాల కార్యక్రమమును మెడికల్ కాలనీ నందు మండల అభివృద్ధి అధికారి బి. నారాయణ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ప్రారంభ ప్రారంభకార్యక్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ పదిహేను సంవత్సరాలు నిండిన ప్రతి మహిళ ఈ ఉల్లాస్ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని, మహిళలు విద్యాభివృద్ధి సాధించినప్పుడే హా మహిళలు విద్యాభివృద్ధి సాధించినప్పుడే ఆర్థిక ప్రగతి సాధించగలమని తెలియజేశారు. వాలంటీర్లు స్వచ్ఛందంగా పనిచేస్తూ నిరక్షరాస్యులైన మహిళ వయోజనులను అక్షరాస్యులుగా చేయాలని కోరారు. భద్రాచలం మండలంలో నూట అరవై రెండు మంది వాలంటీర్లు పదహారు వందల ఇరవైమందినిరక్షరాస్యులనుఅక్షరాస్యులుగా మార్చే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి తోటమల్ల తోటమళ్ళ రమ మాట్లాడుతూ ఇంటిలోఇల్లాలుచదువుకున్నట్లయితే కుటుంబమంతా అభివృద్ధి చెందుతుందని ఈ పదిఏడువారాలు పాటు జరిగేఈకార్యక్రమాన్నిఅర్హులైన మహిళలందరూవినియోగి ంచుకోవాలని కోరినారు. ఈ కార్యక్రమంలో ఏ పి ఎం ఎం. త్రిగుణ మాట్లాడుతూ మండల విద్యాశాఖ అధికారి మరియు అభివృద్ధి అధికారి సహాయంతో ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగదీష్ కాలనీ ప్రధానోపాధ్యాయులు రాజా శ్రీనివాస్, సీసీ ఫైవ్ పి. సీతారామ్, రమేష్ ,వాలంటీర్లు, ఎక్కువ సంఖ్యలో అభ్యాసక మహిళలు పాల్గొనడం జరిగింది.

# సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

అక్షర కలం/భద్రాచలం

భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



నియోజకవర్గ ప్రజలు అనారోగ్యంతో ప్రైవేటు హాస్పిటల్ నందు చికిత్స పొంది సీఎం రిలీఫ్ ఫండ్ కు అప్లై చేసిన వారికి చెక్కులు రావడం జరిగింది.

అట్టి చెక్కుల వివరాలు

1. భూక్య బాలు, దుమ్ముగూడెం మండలం, యాభై ఆరువేల రూపాయలు
2. సంక మౌనిక, ద్వారకా నగర్, అరవై వేల రూపాయల చెక్కులను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదగా సంబంధితులకు అందజేయడం జరిగింది.

నిత్యం ప్రజలకు సేవ చేస్తున్న భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కి చెక్కులు అందజేసిన సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి ఉల్లిగడ్డల లారీ బోల్తా..



నకిరేకల్ నియోజకవర్గం : అక్షర కలం,

నల్గొండ జిల్లా నార్కట్ పల్లి మండలం ఏపీ లింగోటం హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి 65 పై ఉల్లిగడ్డల లారీ హైదరాబాద్ నుండి విజయవాడ వైపు వెళ్తుండగా అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్, క్లీనర్ సురక్షితంగా బయటపడ్డారు. అయితే అటుగా వెళుతున్న ప్రయాణికులు మాత్రం వారి వాహనాలను పక్కన నిలిపి ఉల్లిగడ్డ బస్తాలను ఎత్తుకెళ్లారు. లారీ బోల్తా పడి డ్రైవర్, క్లీనర్ ఇబ్బందుల్లో ఉండగా, మానవత్వం మరిచి దొరికిందే అవకాశం గా భావించి ఇలా ఉల్లిగడ్డ బస్తాల ఎత్తుకెళ్లడం పలువురిని విస్మయానికి గురిచేసింది.

# ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

## అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశం

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

ప్రజావాణి ఫిర్యాదులపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా అధికారులతో ఆమె ప్రజావాణి ఫిర్యాదులపై సమీక్ష నిర్వహించారు. జిల్లా అధికారులు ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ముఖ్యంగా ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరించాలని, పెండింగ్ లో ఉంచవద్దని, ఒకవేళ ఫిర్యాదు పరిష్కారం కానట్లయితే



ఫిర్యాదుదారుకు స్పష్టంగా తెలియజేయాలని చెప్పారు. ఫిర్యాదుపై చర్యలు తీసుకున్నట్లైతే సమాచారాన్ని కలెక్టర్ కార్యాలయ్యానికి తెలియజేయాలని ఆమె కోరారు. ఫిర్యాదుల పరిష్కారంలో జిల్లా కేంద్రం నుండి కింది స్థాయివరకు జాప్యం లేకుండా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. కాగా ఈ సోమవారం మొత్తం 94 ఫిర్యాదులు రాగా, అందులో జిల్లా అధికారులకు 31 ఫిర్యాదులు,రెవిన్యూ శాఖకు 63 ఫిర్యాదులు వచ్చాయి. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, గృహనిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్, ఇన్చార్జ్ డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి, ఆర్డీవోలు రమణారెడ్డి, శ్రీదేవి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

## డా.అందెశ్రీ మరణం పట్ల జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ సంతాపం...



మెదక్, నవంబర్ 10 (అక్షర కలం):-

అందెశ్రీ అకాల మరణం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మెదక్ జిల్లా చేగుంట మండలం చందాయిపేట తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రముఖ కవి, జయ జయ హే తెలంగాణ...' ఉద్యమ గీత రచయిత డా. అందెశ్రీ మరణం పట్ల తాజా మాజీ సర్పంచ్ బుడ్డ భాగ్యరాజ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.వారి మరణం పట్ల విచారం వ్యక్తం చేస్తూ తన సంతాపాన్ని ప్రకటించారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన సాంస్కృతిక ఉద్యమంలో కవిగా తన పాటలతో, సాహిత్యంతో కీలక పాత్ర పోషించిన అందెశ్రీ మరణం తెలంగాణకు తీరని లోటని బుడ్డ భాగ్యరాజ్ అన్నారు. అందెశ్రీతో తనకున్న అనుబంధాన్ని బుడ్డ భాగ్యరాజ్ గారు ఈ సందర్భంగా స్మరించుకున్నారు.అందెశ్రీ మరణంతో శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులకు బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్. తాజామాజీ సర్పంచ్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## పత్తికి మద్దతు ధర కల్పించాలి

### టిఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు పత్య నాయక్



అక్షర కలం, ఆమనగలు :

ఆమనగల్లు మండలంలోని ఆకుతోటపల్లి సమీపంలో ఉన్న సీసీ ఐ పత్తి కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు మద్దతుగా బిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ మండల అధ్యక్షుడు పత్య నాయక్ ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పత్య నాయక్ మాట్లాడుతూ.. నిబంధనల మేరకు ప్రతి ఒక్క రైతు నుండి పత్తిని కొనుగోలు చేసి పత్తికి మద్దతు ధర కల్పించాలన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పత్తి తేమ 12శాతం ఉంటే పత్తికి మద్దతు ధర కల్పించామన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమంటూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. పత్తికి మద్దతు ధర కల్పించాలని సీసీఐ ఇన్చార్జి రాజీవ్ మరియు సూపరిండెంట్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్కా నిరంజన్ గౌడ్, పంతు నాయక్, రమేష్ నాయక్, యూత్ వింగ్ ప్రెసిడెంట్ దేరంగుల వెంకటేష్,ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ లండం యాదయ్య, ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ రమేష్ నాయక్, వరికుప్పల గణేష్, మహేష్,గన్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పత్తి రైతులను కాపాడాలి

### పిఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు నూనె వెంకట్ స్వామి




అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

మెంథా లాంటి అత్యంత ప్రమాదకరమైన తుఫాన్లతో పాటు దీర్ఘకాలంగా కురిసిన వర్షాల వల్ల పత్తి పంట విపరీతంగా దెబ్బతిని రైతులను ఆదుకోవాలి. రైతులు వలవల ఏడుస్తున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న సిసిఐ అనాలోచిత నిర్ణయాలు రైతులను గోడుగోడున విలపింప చేస్తున్నాయి. వీటిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అడ్డుకుని రాష్ట్ర పత్తి రైతాంగాన్ని కాపాడాలని ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు నూనె వెంకట్ స్వామి డిమాండ్ చేశారు. వర్షాలకు, తుఫానులకు దెబ్బతిన్న పత్తి పంట చెట్లతో సోమవారం కలెక్టరేట్ ఎదుట పి ఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో పత్తి రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు, కౌలు రైతులకు కిసాన్ యోజన యాప్ కింద పెట్టిన స్లాట్ సిస్టం నిరుపయోగకరంగా ఉన్నందున దానిని వెంటనే రద్దు చేయాలి. ఎకరానికి 7 క్వింటాళ్లు కాకుండా 12 క్వింటాళ్లు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. తేమశాతాన్ని 8 శాతం నుండి 12 శాతం వరకు పెంచి 10 వేల రూపాయల వరకు మద్దతు ధర ఇవ్వాలని, రంగు మారిన, నాణ్యత లోపించిన ధాన్యాన్ని ఏ విధంగా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నారో పత్తి పంటను కూడా కేంద్ర ప్రభుత్వానికి చెందిన సిసిఐ అదే విధంగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ముందు జరిగిన ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కి మెమోరాండం అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు అన్ని పత్తి మిల్లులో సిసిఐ తేమ సరిగ్గా నే ఉన్న కూడా నాణ్యత లేదని రిజెక్ట్ చేస్తున్నారని, ఆ విధంగా రిజెక్ట్ చేయకుండా కొనుగోలు చేయాలని మిల్లులకు ఆదేశాలను జారీ చేయాలని కోరారు. ఈ ధర్నాలో ప్రజా పోరాట సమితి జిల్లా నాయకులు నాగిల్ల యాదయ్య, ఉయ్యాల లింగస్వామి గౌడ్, సోమ రామిరెడ్డి, తోకల రవీందర్ రెడ్డి, సోమ చంద్రారెడ్డి, వరకాంతం ప్రతాపరెడ్డి, కోమటిరెడ్డి కృష్ణారెడ్డి, కడారి బిక్షం యాదవ్, సోమ లింగారెడ్డి, గాదే శ్రీహరి, ఉంద్రాతి కృష్ణ, బోయ సృజన్ భరద్వాజ, ఎన్నమల్ల శివ లతోపాటు అనేకమంది పత్తి రైతులు పాల్గొన్నారు.

## విగ్నేశ్వర హెూండా విజేతలకు బహుమతులు అందజేత



అక్షర కలం నల్లగొండ

విగ్నేశ్వర హెూండా షోరూం ఆధ్వర్యంలో దసరా దీపావళి సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రాండ్ లక్కీ డ్రా లో గెలుపొందిన విజేతలకు సోమవారం నల్గొండ హైదరాబాద్ రోడ్ లోని విగ్నేశ్వర షోరూంలో మేనేజింగ్ డైరెక్టర్ ఏచూరి ధృవకుమార్, శ్రీ హర్ష, హెూండా కంపెనీ సేల్స్ ఏరియా ఇన్చార్జ్ మనీష్ లు మొదటి బహుమతి జాన్ పాడు కు చెందిన రూపావత్ శంకర్ కు, రెండో బహుమతి మాడుగుల పల్లి మండలానికి చెందిన వేముల సతీష్, మూడవ బహుమతి చిట్యాల మండలానికి చెందిన బొల్లంపల్లి కృష్ణయ్య, నాలుగవ బహుమతి చందూరుకు చెందిన కల్లెట్ల మాధవి లకు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్లు ఆంజనేయులు, విజయ, సేల్స్ మేనేజర్ సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## కౌలు రైతులు సిసిఐ కేంద్రాల్లో పత్తి విక్రయానికి రైతు కేంద్రాల్లో నమోదు చేసుకోవాలి..

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:



కౌలు రైతులు మద్దతు ధరకు సిసిఐ కేంద్రాల్లో పత్తిని విక్రయించుకోవడానికి అవకాశం కల్పించినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దళారుల బెడద లేకుండా సాగుచేసిన పత్తిని కౌలు రైతులు మద్దతు ధరకు విక్రయానికి చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ అన్నారు. సిసిఐ కేంద్రాల్లో పత్తి విక్రయానికి కౌలు రైతులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద వివరాలు నమోదు చేసుకొని, అనంతరం సిసిఐ కేంద్రాల్లో విక్రయించుకోవచ్చని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## "విద్యార్థులు పోటీ తత్వాన్ని పెంపొందించుకోవాలి "

(అక్షర కలం, నారాయణపేట)

బాల్య దశ నుండి విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చుకొని అనుకున్న లక్ష్యాన్ని సాధించేటట్టుగా కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎం. గోవిందరాజులు విద్యార్థులకు సూచించారు.ప్రభుత్వ ఉన్నత పాఠశాల గ్రౌండ్ నారాయణపేటలో పాఠశాలలో టీ శాట్, టీఎస్ జిహెచ్ఎంఏ సంయుక్త ఆధ్వర్యంలో మండల స్థాయిలో విజేతలైన విద్యార్థులందరికీ వ్యాసరచన , ఉపన్యాసం క్విజ్ పోటీలలో జిల్లాస్థాయిలో ప్రతిభా పాటవా పోటీ పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిఈఓ విచ్చేసి విద్యార్థులలో అణగిమణిగి ఉన్న అంతర్గత ప్రతిభను వెలికితీయుటకు చక్కని అవకాశమని విద్యార్థులు అన్ని రంగాలలో ప్రతిభ సాధించాలని అన్నారు .మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యాపరమైన అంశాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ విద్యార్థులు బాల్య దశ నుండి గొప్పగా రాణించాలని సూచించారు . ఉపన్యాసం పోటీ ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడం జరుగుతుంది మరియు విషయాన్ని చక్కగా వ్యక్తీకరించడానికి అవకాశం కలుగుతుందని అలాగే వ్యాసరచన మంచి దస్తూరిని విశ్లేషణాత్మకంగా రాసే అవకాశాన్ని కలిగిస్తుందని క్విజ్ కార్యక్రమం ఆలోచన కలిగించే విధంగా ఉంటుంది. ప్రతి విషయాన్ని తార్కికంగా ఆలోచించుకుంటూ అనుకున్న లక్ష్యాన్ని చేరటానికి కృషి చేయాలని విద్యార్థులు అందరికీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం ఓ విద్యాసాగర్ , సీఎంఓ రాజేందర్ జిల్లా మధ్యాహ్న భోజన పథకం ఇన్చార్జి యాదయ్య శెట్టి సెక్టోరల్ అధికారి నాగార్జున రెడ్డి డిస్టిక్ సైన్స్ ఆఫీసర్ భాను ప్రకాష్ ,, టీఎస్ జిహెచ్ఎంసి జిల్లా అధ్యక్షులు నిజాముద్దీన్ , ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, మండల విద్యాధికారులు బాలాజీ , కృష్ణారెడ్డి , అమీరుద్దీన్ , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య గౌడ్ ,దత్తురావు , రిటైర్డ్ జిహెచ్ఎం జెట్టి రమేష్ , ఉపాధ్యాయ సంఘాల నాయకులు జనార్దన్ రెడ్డి , వెంకట్ స్వామి, నరసింహ , హైమావతి , సూర్యచంద్ర , వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు క్విజ్ పోటీలో రిజ్వాన్ జెడ్పిహెచ్ఎస్ కోటకొండ, వ్యాసరచనలో కీర్తన జడ్పిహెచ్ఎస్ చిన్నపొర్ల, ఉపన్యాసంలో మహేష్ జెడ్పిహెచ్ఎస్ మొగల్ మడక విద్యార్థులు ఎన్నికైనారు . రాష్ట్రస్థాయికి ఎన్నికైన విద్యార్థులు ఈ నెల 13, 14వ తేదీల్లో టీశాట్ కార్యాలయం హైదరాబాదులో పాల్గొంటారు.



## ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యతనిస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ కే. సీతారామారావు అధికారులను ఆదేశించారు.

సూర్యాపేట అక్షర కలం

కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజలనుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని, తేమ శాతం 17 రాగానే కాంటా వేసి లారీల ద్వారా మిల్లులకు ఎగుమతి చేయాలని అలాగే ట్యాబ్ లో నమోదు చేయాలని సూచించారు. ప్రతి కార్యాలయంలో ప్రజావాణిలో వచ్చే దరఖాస్తుల కొరకు ఒక రిజిస్టర్ ఏర్పాటు చేసుకొని ప్రతి దరఖాస్తును నమోదు చేయాలని అలాగే దరఖాస్తు యొక్క స్టేటస్ ని లబ్ధిదారులకు తెలియజేయాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబంధించి 26 దరఖాస్తులు,ఇరిగేషన్ శాఖ కు సంబంధించి 4,సంక్షేమ అధికారికి 3,ఎంపిడిఓ లకి 2 మిగిలిన 9 దరఖాస్తులు ఇతర శాఖలకి సంబంధించి వచ్చాయని మొత్తం 44 ధరఖాస్తులు వచ్చాయని వాటిని పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకి పంపించటం జరిగిందని వాటిని వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ ఆదేశించారు. డిఆర్ డిఎ పిడి వివి అప్పారావు,డి ఎఫ్ ఓ సతీష్ కుమార్,డి పి ఒ యాదగిరి, డి ఇ ఓ అశోక్, సి పీ ఓ కిషన్,డి డబ్ల్యూ ఓ నరసింహారావు, సంక్షేమ అధికారులు శంకర్, శ్రీనివాస్, నరసింహారావు, దయానందరాణి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శ్రీనివాస్, హౌజింగ్ పీడీ సిద్ధార్థ, జిల్లా స్పోర్ట్స్ అధికారి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కారేపల్లి బజార్ హమాలి జగ్గాని రాజు మృతి

అక్షర కలం/ కారేపల్లి:

కారేపల్లి బజార్ హమాలీగా గత 32 సంవత్సరాలుగా పనిచేస్తున్న కారేపల్లి మండలహమాలీ యూనియన్ సిఐటియు సభ్యుడిగా ఉంటూ హఠాన్ మరణం చెందడం బాధాకరమని హమాలి జగ్గాని రాజు అని హమాలి యూనియన్ గౌరవాధ్యక్షులు ముక్కా సీతారాములు, మేస్త్రి ఆరెల్లి శ్రీరాములు, సిఐటియు మండల కన్వీనర్ కే నరేంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. హమాలీలకు సమగ్ర చట్టం లేకపోవడం వలన జీవితాలకు భరోసా కల్పించలేని దుస్థితి ఉందని చనిపోయిన కుటుంబ సభ్యులకు ఎలాంటి ఆధారం లేని పరిస్థితి ఉండటం దురదృష్టకరమని ఆ బాధలకు బాధ్యులు ఎవరని ప్రశ్నించారు. అనారోగ్యంతో జగ్గాన్ని రాజు మరణించడంతో కారేపల్లి వ్యాపార వర్గాలు,తోటి హమాలీలు శోకతప్తహృదయులై కుటుంబ సభ్యులకు సంతాపం ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. జగ్గాని రాజుకు నివాళులర్పించిన వారిలో తోటి హమాలీలు కేతమర్ల సారయ్య,ఆ రెల్లి రమేష్, తిరుపతయ్య,సంపత్, కేత మల్ల సైదులు, లాలయ్య, సీతారాములు తదితరులు ఉన్నారు. జగ్గాని రాజు పార్థివ దేహం పై ఎర్ర జెండా,ఎర్రని బట్ట కప్పి నివాళులు అర్పించారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955